సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 25 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 4
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం చవితి రా.12.01 వరకు, జ్యేష్ఠ పూర్తి, వర్జ్యం మ.12.02 నుంచి 1.48 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.55 నుంచి 7.28 వరకు

### అన్ని ఎన్నికల రికార్డులను

# తుడిచేస్తాం

## బీహార్‌లో ఎన్‌డిఏ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధాని

- నితీశ్ కుమార్ సారథ్యంలో మరోమారు ఎన్‌డీఏ సర్కారు ఏర్పాటు ఖాయం
- ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్‌చేసి మద్దతు తెలపమన్న ప్రధాని
- ఆధునిక గాడ్జెట్లు వచ్చాయ్, ఇక లాంతర్లు అక్కర్లేదంటూ ఆర్‌జేడీపై వ్యాఖ్యలు
- బెయిల్‌పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్న కూటమి మనకెందుకు
- మావోల పీచమణిచేందుకు చేస్తున్న కృషి ఫలిస్తోంది
- సమస్తిపూర్‌లో కర్పూరీ ఠాకూర్‌కు ప్రధాని నివాళి



6 లో

## ఆర్జేడీతో చేతులు కలపడం నా పొరపాటే

- ప్రధాని ర్యాలీలో నితీశ్ కీలక వ్యాఖ్యలు
- సమస్తిపూర్ జిల్లాలో విపక్ష పార్టీపై ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ విమర్శలు



6 లో



# కాళ రాత్రి
# మృత్యుపయనం

## 20 మంది అగ్నికి ఆహుతి... 19 మంది క్షతగాత్రులు

- బైక్ ఢీకొనటమే ఘటనకు కారణమంటున్న సాక్షులు
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ఏపీ మంత్రులు
- దుర్ఘటనపై ఏపీ సీఎం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- కర్ణాటక, తెలంగాణ మంత్రులతో సమన్వయం చేసుకుంటున్నామన్న హోమ్‌మంత్రి అనిత
- బాధితులకు నష్టపరిహారం ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



వివరాలు లోపలి పేజీల్లో

### అంగన్‌వాడీ కేంద్రాల్లో

# లోపాలు సహించం

- సరుకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు
- చిన్నారుల హాజరు 90% లక్ష్యం
- డిసెంబర్ లోపు సౌకర్యాలన్నీ పూర్తి చేయాలి
- శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క



2 లో

అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలను సహించమని, సరకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క హెచ్చరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిపై మంత్రి సీతక్క జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

### కర్నూలు బస్సు ప్రమాదంపై

## రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి



3 లో

### బాధితులకు పరిహారం ప్రకటన

ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా సరిహద్దులో ఊహించని ఈ ఘోర దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. అయితే తాజాగా ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాధితులకు పరిహారాన్ని కూడా ప్రకటించారు. కర్నూలు జిల్లాలో సంభవించిన ఈ రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

### కర్నూలు బస్ యాక్సిడెంట్‌పై

# సిఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి

- బాధితులకు పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటన
- ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశాలు

కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్ బస్సు.. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ క్రమంలో బస్సులో మంటలు చెలరేగి 20 మంది వరకు మరణించారు. ప్రమాదాన్ని గమనించిన వెంటనే కొందరు ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకోవడం కోసం బస్సు అద్దాలు పగులకొట్టి బయటకు దూకారు.



3 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


### అమెరికన్ల వేతనాలు

## తగ్గుతున్నాయ్



6 లో

- హెచ్-1బీ వీసా వల్లే
- వైట్‌హౌస్ ప్రకటన

హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.. కోర్టుల్లో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందించారు. ఈ హెచ్-1బీ వీసా వ్యవస్థల్లో మోసాలు జరుగుతున్నాయన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు

## ఏకాభిప్రాయంకు రావాలి

- జనాభా ప్రకారం రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ జరగాలి
- బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



3 లో

జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన బీసీ విద్యార్థుల రాష్ట్రస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి.

### రండి కలిసి అద్భుతాలు

## ఆవిష్కరిద్దాం

- ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం
- ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ



2 లో

అడ్వాన్స్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

### కర్నూల్ ఘటనపై

# మంత్రి దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు.. క్షతగాత్రులకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా
- భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటాం
- మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసింది అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సంఘటన దురదృష్టకరం.. చాలా బాధ కలుగుతుంది. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున 5 లక్షల ఎక్స్ గ్రేషియా ,గాయపడిన క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలు ప్రకటించినట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.



"మీ ప్రేరణను మరియు మీ ఊహను అణచివేయకండిబీ మీ నమూనాకు బానిసగా మారకండి."
- విన్సెంట్ వాన్ గోహ్



"మీ ఊహ దృష్టి మసకబారినప్పుడు మీరు మీ కళ్ళపై ఆధారపడలేరు."
- మార్క్ ట్వైన్



"ఒక ఊహ అంటే సృజనాత్మకత మీకు ఏదైనా చెప్పడానికి ప్రయత్నిస్తుంది."
- ఫ్రాంక్ కాప్రా

# జీహెచ్ఎంసీ పార్కు పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నెం.45 లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కు పనులను ఆకస్మికంగా పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . పలు వివాహ శుభకార్యాలకు హాజరై తిరిగివస్తున్న సందర్భంలో పార్కు వద్ద ఆగి పనులను పరిశీలించిన సీఎం చెత్తా చెదారంతో నిండి ఉన్న ఈ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా.. పార్కు నిర్మాణం చేయాలని గతంలో జీహెచ్ఎంసీని ఆదేశించిన సీఎం . నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పార్కులో జరుగుతున్న పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం . పార్క్ లో పనిచేస్తున్న కూలీలకు ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి . పనులకు సంబంధించిన వివరాలతో పాటు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి పలు అంశాలు తెలుసుకున్నారు.



## సీఎంను కలిసిన పంజాబ్ మంత్రులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్. లు శుక్రవారం నాడు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ "గురుపురబ్" ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందించింది.

## పలు వివాహ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ లో పలు వివాహ శుభకార్యాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను సీఎం రేవంత్ ఆశీర్వదించారు. హిమాయత్ సాగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి కుమారుడు విపుల్ రెడ్డి వివాహ వేడుకకు హాజరైన సీఎం అనంతరం హైటెక్స్ లో ఎమ్మెల్సీ సీహెచ్.అంజిరెడ్డి కుమారుడు అనిష్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అక్కడి నుండి రాజేంద్రనగర్‌లో శాంతా బయోటెక్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి మనుమరాలు శృతి వివాహ వేడుకకు సీఎం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ



హైదరబాద్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెలంగాణ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమావేశం అయ్యారు. మంగళగిరిలోని జనసేన క్యాంపు ఆఫీసులో వీరు ఇరువురు భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటలపాటు వీరిద్దరి మధ్య సుదీర్ఘ సమావేశం జరిగింది. కాగా.. విజయవాడలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన రంగనాథ్.. మర్యాదపూర్వకంగా పవన్ కళ్యాణ్ ను కలిసినట్టు సమాచారం.

## తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్ల ని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

# బస్సు ప్రమాద ఘటనపై గవర్నర్, పలువురు మంత్రులు దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్న మంత్రులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు ఉదయం జరిగిన చిన్నిటేకూరు బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తన ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గవర్నర్ మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేసారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ దారుణ ఘటన మన రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, ఇటువంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియచేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబ్నగర్ జిల్లాలోనూ 2013లో పాలెం వద్ద జరిగిన ఘటనలో 48 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మంత్రితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య. ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్, తదితరులున్నారు. కాగా "హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళుతున్న ప్రైవేటు బస్సు కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదానికి గురి కావడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రండి... కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం

- ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం
- ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అడ్వాన్స్డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు.
అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్-ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలు సహించం

- సరుకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు
- చిన్నారుల హాజరు 90% లక్ష్యం
- డిసెంబర్‌లోపు సౌకర్యాలన్నీ పూర్తి చేయాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలను సహించమని, సరకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క హెచ్చరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిపై మంత్రి సీతక్క జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలమృతం, మురుకులు, బియ్యం వంటి వస్తువుల సరఫరాపై జిల్లాలవారీగా సమీక్ష నిర్వహించిన ఆమె, కొన్ని జిల్లాల్లో సరఫరా 50 శాతానికి కూడా చేరకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా సరఫరాదారులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి సీతక్క, అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఆమె స్పష్టం చేశారు. చిన్నారుల సంరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని ఆదేశిస్తూ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ఎఫ్ఆర్‌సి విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 90 శాతం లబ్ధిదారులు ఎఫ్ఆర్‌సి విధానంలో సరుకులు అందుకుంటుండగా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల లోపు అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. కేంద్రాలు ఆలస్యంగా తెరుచుకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల కనీసం ఒక కొత్త చిన్నారి చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్లే స్కూళ్ల స్థాయిలోనే విద్యా నాణ్యత ఉండేలా తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు గర్భిణుల హాజరు 80%, బాలింతల హాజరు 85% ఉండటం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల హాజరు ప్రస్తుతం 68% ఉండగా, దాన్ని 90%కు పెంచే లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా పురోగతి నివేదికలను సమర్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని పిలుపునిచ్చిన సీతక్క ప్రతి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే శక్తి సదనాలు, స్టే హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి పర్యవేక్షించాలని సూచించారు. మంత్రి సీతక్కతో పాటు సమీక్షలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, ఇతర అధికారులు పాల్గొన్నారు

# కర్నూల్ ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు..క్షతగాత్రులకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా
- భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటాం
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసింది అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సంఘటన దురదృష్టకరం.. చాలా బాధ కలుగుతుంది. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 5 లక్షల ఎక్స్ గ్రేషియా ,గాయపడిన క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలు ప్రకటించినట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం నుండి తక్షణం తీసుకోవాల్సిన చర్యలు ఉంటే రవాణా శాఖ నుండి ఆదేశించాం. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి, కర్నూలు జిల్లా కలెక్టర్ ఎస్పీలతో టెలిఫోన్లో మాట్లాడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ,తెలంగాణ మధ్య ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణం చేస్తుంటారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. త్వరలో ఆంధ్ర ప్రదేశ్ ,కర్ణాటక, తెలంగాణ రవాణా శాఖ మంత్రులం రవాణా శాఖ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేస్తాం. స్పీడ్ లిమిట్ ప్రమాదాలను నివారిస్తుంది ఇలాంటి నిబంధనలు కచ్చితత్వం చేస్తాం. బస్సులపై రోజువారి రవాణా శాఖ చెక్ చేస్తే వేధింపులు అంటున్నారు..ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రమాదం జరిగిన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయింది హైదరాబాదు నుండి బెంగళూరు తిరుగుతుంది. మృతుల కుటుంబాలకు మా సానుభూతి వ్యక్తం చేస్తున్నక్షతగాత్రులకు మంచి చికిత్స అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరాం అని మంత్రి తెలిపారు.

**విద్యార్థిని ఆత్మహత్యపై మంత్రి విచారం... ఘటన పై విచారణకు మంత్రి ఆదేశం**

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని శ్రీ వర్షిణి ఆత్మహత్య ఘటన పై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిణి ఆత్మహత్య పై హనుమకొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శ్రీ వర్షిణి ఆత్మహత్య ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు

- మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు
- 81 మంది అర్హత పొందిన అభ్యర్థులు
- 23 మంది నామినేషన్ల ఉపసంహరణ
- నవంబర్ 11న పోలింగ్..14న కౌంటింగ్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు

## జూబ్లీహిల్స్ ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఆసక్తి కొనసాగుతోంది. నామినేషన్ల పర్వం ముగియటంతో పార్టీల ప్రచారాలు హోరెత్తుతున్నాయి. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్, జూబ్లీహిల్స్‌లో గెలవాలని అధికార పార్టీ, సత్తా చాటాలని బీజేపీ తమ వ్యూహాలు రచిస్తున్నాయి. డివిజన్లలో క్షేత్రస్థాయిలో క్యాంపెయినింగ్ చేస్తూ.. అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. అయితే జూబ్లీహిల్స్ సీటు ఎలాగైనా దక్కించుకోవాలని ప్రచారంపై అధికార పార్టీ కాంగ్రెస్ స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నేటి నుంచి జూబ్లీహిల్స్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయాలని నాయకులకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున 13 మంది మంత్రులకు ప్రచార బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోంది. ప్రతి మంత్రికి సహాయకులుగా నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఆరుగురు కార్పొరేషన్ ఛైర్మన్లు ఉండనున్నారు. ప్రతి బూత్ బాధ్యతను జిల్లాస్థాయి నేతకు అప్పగించినట్లు టీపీసీసీ చీఫ్ పేర్కొన్నారు. ప్రతిరోజూ చేసిన ప్రచార కార్యక్రమాలను గాంధీ భవన్ వార్ రూమ్‌కు పంపాలని టీపీసీసీ చీఫ్ మహేష్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నారు. ప్రత్యర్థుల మధ్య పోటాపోటీ ఉండటంతో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ రోజురోజుకి పెరుగుతోంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పోలింగ్.. 14న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే.

# తాండూరు తలరాత మారబోతోంది

- అభివృద్ధిలోనూ దూసుకు పోతుంది
- క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రంగారెడ్డి జిల్లాలోని తాండూరు తలరాత మారబోతోందని, అభివృద్ధిలోనూ దూసుకు పోతుందని క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం తాండూరు, నియోజకవర్గం లో ఆయన పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 5 కోట్లతో తాండూరు నియోజకవర్గానికి క్రీడాప్రాంగణం మంజూరు చేసిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి . భూమి కేటాయిస్తే 2 కోట్ల రూపాయల సెట్విన్ సర్వీస్ సెంటర్ కేటాయిస్తాను. స్థానిక యువత 40 క్రికెట్ కిట్లను పంపిన చేసిన మంత్రి. తాండూరు నియోజకవర్గంలో 50 లక్షల వ్యయంతో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి గారు,ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జనాభా ఎక్కువ అని అనుకునే వారు కానీ ఎంత జనాభా ఉంది అనేది స్పష్టత లేదు రాహుల్ గాంధీ గారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్న సమయంలో వెనుక బడిన వారు ఉన్నారు వారికి వారి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిథ్యం కావాలి అని నినాదం ఇవ్వడం జరిగింది. బీసీలకు న్యాయం చేయాలని బీసీ బిడ్డ కాకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేపట్టడం జరిగింది. అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది ఉభయ రాష్ట్రాల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మత్స్య శాఖ కేటాయించడం మొదటిసారి నేను మంత్రి గా బాధ్యతలు తీసుకున్న తరువాత మత్స్య శాఖకు 123 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని కోరగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిధులు కేటాయించడం జరిగింది మన దగ్గర గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి,తెలంగాణ రాష్ట్రానికి ఇరు వైపులా గోదావరి కృష్ణమ్మ పారుతుంది
ఇక్కడ సహజ వనరులు ఉన్నాయి.నిధులు కేటాయించడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ప్రభుత్వానికి నివేదించాను ఈ రాష్ట్రం నుండి వేరే రాష్ట్రాలకు చేపలను ఎక్సపోర్ట్ చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు తెలంగాణ అప్పు 60 వేల కోట్లు ఐతే 10 ఏళ్లలో 7.5 లక్షల అప్పు చేశారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశం రాష్ట్రంలో ఏదైనా ప్రాజెక్ట్ కట్టి పూర్తి చేసినవి ఉన్నాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ కట్టినవే కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షకోట్లు దోచుకున్నారు తెలంగాణ రాష్ట్రంలో పండించిన పంటను పక్క రాష్ట్రాలకు అమ్ముకోకుండా గిట్టుబాటు ధర ఇచ్చి, బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది దేశంలో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంటే అది తెలంగాణ రాష్ట్రం తడితా పీడిత ప్రజల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలు అందరు సన్న బియ్యాలతో భోజనం చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం ఇస్తున్నాం యువత మత్తు వదలాలి,గ్రౌండ్ కి వెళ్ళాలని తాండూరు కు గ్రౌండ్ మంజూరు చేస్తున్నాను 5 కోట్లతో గ్రౌండ్ మంజూరు చేస్తున్నాను యువతకు ఉద్యోగావకాశాలు కోసం 2ఎకరాలు కేటాయిస్తే 2 కోట్లతో సెట్విన్ సెంటర్ మంజూరు చేస్తాను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజలకు సేవ చేయాలని ఉన్న వ్యక్తి 90 కోట్లతో కోఠిపల్లి రిజర్వాయర్ లైనింగ్ చేయనున్నారు చివరి ఆయకట్టు వరకు నీళ్ళు ఇవ్వాలని ఆయన లక్ష్యం అని వాకిటి శ్రీహరి అన్నారు.



"జీవితంలో మీరు చేయగలిగే అతి పెద్ద తప్పు ఏమిటంటే, మీరు ఒకదాన్ని చేస్తారని నిరంతరం భయపడటం."
- ఎల్బర్ట్ హబ్బర్డ్



"సృజనాత్మకత ఒక అలవాటు, మరియు ఉత్తమ సృజనాత్మకత మంచి పని అలవాట్ల ఫలితం."
- ట్వైలా థార్ప్



"ఒక ఆలోచన అనేది ఊహ ద్వారా మోక్షం."
- ఫ్రాంక్ లాయిడ్ రైట్

# కర్నూలు బస్ యాక్సిడెంట్‌పై సిఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి

● బాధితులకు పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ● చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
● మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ● గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటన ● ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశాలు



హైదరాబాద్‌: కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్ బస్సు.. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ క్రమంలో బస్సులో మంటలు చెలరేగి 20 మంది వరకు మరణించారు. ప్రమాదాన్ని గమనించిన వెంటనే కొందరు ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకోవడం కోసం బస్సు అద్దాలు పగులకొట్టి బయటకు దూకారు. ఈక్రమంలో గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను వెలికి తీస్తున్నారు. యుద్ధ ప్రతిపాదికన సహాయక చర్యలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు అవసరమైన సాయం అందించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో ఇప్పటి వరకు 20 మంది చనిపోయారని.. 23 మంది సురక్షితంగా బయటపడ్డారని తెలుస్తోంది. ఈక్రమంలో తెలంగాణ సర్కార్ బాధితులకు పరిహారం ప్రకటించింది. బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం.. అలానే గాయపడ్డ వారికి రూ.2 లక్షల పరిహారం అందించనున్నట్లుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ వెల్లడించారు. అయితే ఈ పరిహారం కేవలం తెలంగాణ వాసులకు మాత్రమే వర్తిస్తుంది. ఇక ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇక ఈ ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలానే ప్రమాదంలో మరణించిన వారికి కేంద్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల రూపాయలు ఇస్తామని తెలిపింది. అలానే ఈ ప్రమాదంలో గాయపడ్డ వారు ఒక్కొక్కరికి రూ.50 వేలు ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వంలోని అఖిలపక్షాల తరఫున బీసీ సంఘాల ప్రజాసంఘాల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిసేలా చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేసి, బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 27న జారీ చేసిన జీవో నెం.9 ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. దీంతో మొత్తం రిజర్వేషన్లు 67%కు చేరుకుంటాయి. ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఒకటి కాగా అయితే, ఈ జీవోపై తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 9న తాత్కాలిక స్టే విధించింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, 50% రిజర్వేషన్ పరిమితిని మించి ఈ నిర్ణయం తీసుకున్నామని, కుల గణన ఆధారంగా ఇది జరిగిందని వాదించింది. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ గుజ్జ సత్యం, "తెలంగాణలో బీసీ సముదాయాలు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వారికి న్యాయం జరగాలి. కానీ, న్యాయపరమైన అడ్డంకులు వస్తున్నాయి. దీనికి పరిష్కారం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, ఈ చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడమే. ఇది న్యాయపరమైన సవాళ్ల నుంచి రక్షణ కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా చట్టాలు న్యాయసమీక్షకు లోనవకుండా ఉంటాయని, 2007లో సుప్రీంకోర్టు ఐఆర్ కోయెల్హో కేసులో ఇచ్చిన తీర్పు దీన్ని స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, జిల్లా నరేందర్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మరుపురు వెంకన్న కర్నాటి లోకేష్, దేగల రమ ముషీరాబాద్ బీసీ సంగం జనరల్ సెక్రటరీ,తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

బాధితులకు పరిహారం ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా సరిహద్దులో ఊహించని ఈ ఘోర దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. అయితే తాజాగా ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాధితులకు పరిహారాన్ని కూడా ప్రకటించారు. కర్నూలు జిల్లాలో సంభవించిన ఈ రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విపత్కర సమయంలో తన ఆలోచనలన్నీ ఆప్తులను కోల్పోయి బాధ పడుతున్న కుటుంబాల గురించేనని చెప్పుకొచ్చారు. ఇదే విషయాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అధికారిక ప్రకటించింది. అలాగే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి పరిహారాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం అందించనున్నారు. అలాగే తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున సహాయం అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా స్పందించారు. జరిగిన ఈ ఘోర ప్రమాదం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం ప్రకటించడంతో పాటు క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇక గర్భిణీలకు రూ.5వేలు సాయం

● మరో పథకం అమలుకు రెడీ అవుతున్న ప్రభుత్వం.. ● ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలుకు నిర్ణయం
● రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే అదనంగా రూ.6 వేలు ● ఈ పథకం అమలు బాధ్యతలను పర్యవేక్షించనున్న శిశు సంక్షేమ శాఖ

హైదరాబాద్‌: తెలంగాణలో గర్భిణులు, బాలింతలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయాలని భావిస్తోంది. దీని ద్వారా తొలి కాన్పునకు రూ.5 వేలు, రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే అదనంగా రూ.6 వేలు అందజేయనున్నారు. ఈ పథకం అమలు బాధ్యతలను శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షించనుంది. దీని అమలు కోసం అధికారులు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం గర్భవతులు, బాలితంతలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) పథకాన్ని అమలు చేస్తుంది. అయితే దీన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు రూ.5 వేలు సాయం చేస్తుంది. తొలి కాన్పుకు ఈ మొత్తం అందజేస్తారు. అలానే రెండో సారి ఆడపిల్ల పుడితే మరో 6 వేల రూపాయలు అందజేయనున్నారు. ఈ పథకం అమలు బాధ్యతలను తెలంగాణ రాష్ట్రంలోని శిశుసంక్షేమ శాఖ పర్యవేక్షించనున్నది. ఈ పథకం అమలుకు సంబంధించి ఇటీవలే స్టేట్ విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపింది. ఈ స్కీమ్ ద్వారా తొలిసారి గర్భం దాల్చిన మహిళలకు 3 విడుతల్లో రూ. 5 వేల ఆర్థిక సహాయం అందిస్తారు. దీనికోసం గర్భం దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ముందుగా రూ.1000 ఇస్తారు. ఆ తర్వాత గర్భం దాల్చిన 6 నెలల తర్వాత రెండో విడత కింద రూ. 2వేలు.. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి దశ టీకాలు వేయించగానే మూడో విడత కింద రూ. 2 వేలు నేరుగా లబ్ధిదారు బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే... ఆ తల్లికి ఒకేసారి రూ.6 వేలు అందజేస్తారు. దేశంలో ఆడపిల్లల సంఖ్యను పెంచడం, భ్రూణ హత్యలను నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది.. విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో.. అంగన్‌వాడీ కార్యకర్తలు అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తారు. వారి పేర్లు నమోదు చేయడం.. విడతల వారీగా వారికి నగదు అందించడం వంటి బాధ్యతలను వీరే నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వం 2017 లో ఈ పీఎంఎంవీవైను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా చాలా వరకు రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతోంది. కానీ తెలంగాణలో మాత్రం అమలు కావడం లేదు. ఈక్రమంలో ఈ పథకం కింద ప్రతి ఏటా కేంద్రానికి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. దీంతో రేవంత్ సర్కార్ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల నిరుపేద గర్భిణులు, బాలింతలకు లబ్ధి చేకూరుతుందనే భావిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు సౌకర్యాలు, సహాయ కేంద్రాలు

ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు ప్రాథమిక సౌకర్యాలు మరియు సహాయ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, సుగమమైన ఓటింగ్ అనుభవాన్ని నిర్ధారించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుధర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మొదటిసారిగా, పోలింగ్ స్టేషన్ల బయట మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఓటర్లు తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి ఈ కౌంటర్లలో ఉంచి, ఓటు వేసిన తర్వాత తిరిగి స్వీకరించవచ్చు. వృద్ధులు మరియు వికలాంగులతో సహా అందరికీ ఓటింగ్ సులభంగా, అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. "పోలింగ్ రోజుకు ముందే ప్రతి బూత్ సిద్ధంగా ఉంటుంది, తద్వారా ఓటర్లు సౌకర్యవంతంగా, ఆలస్యం లేకుండా ఓటు వేయవచ్చు," అని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్లు, వేచి ఉండే స్థలాలు, లైటింగ్, ర్యాంపులు, స్పష్టమైన సైన్‌బోర్డులు ఉంటాయి. ఓటు రహస్యాన్ని కాపాడేందుకు ప్రామాణిక ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు ఉపయోగించబడతాయి. ఓటరు సమాచార పోస్టర్లలో పోలింగ్ వివరాలు, అభ్యర్థుల జాబితా, గుర్తింపు కార్డు అవసరాలు, ఓటింగ్ సూచనలు ప్రదర్శించబడతాయి. ప్రతి పోలింగ్ స్థలంలో ఓటరు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. ఇవి బూత్ లెవల్ అధికారులచే నిర్వహించబడతాయి, ఓటర్లు తమ పేరు మరియు బూత్ నంబర్‌ను ఓటరు జాబితాలో కనుగొనేందుకు సహాయపడతాయి. తెలంగాణలోని పోలింగ్ స్టేషన్లను ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఎన్నికల సంఘం చేస్తున్న ప్రయత్నాల్లో ఇవి భాగమని సీఈవో మరింత తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో అందరికీ సమన్యాయం

● పేదలకు పక్కా ఇండ్లు.. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
● బీఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాల్లో రేషన్ కార్డు ఇవ్వలేదు ● ఒక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే మేము 15 వేల కుటుంబాలకు ఇచ్చిన రేషన్ కార్డులు ● బోరబండలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి ప్రచారం నిర్వహించారు. కార్పొరేషన్ చైర్మన్లు మువ్వ విజయ్ కుమార్, బంద్రు శోభారాణి తో కలసి ప్రచారం నిర్వహించిన మంత్రి సీతక్క అనంతరం మీడియాతో మాట్లాడారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అవుతుంది. మూడు పర్యాయాలు బీఆర్ఎస్ ను గెలిపించారు.. కనీసం మంచినీళ్లు లేవు, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు, కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిస్తే జూబ్లీహిల్స్ లో సమస్యలు పరిష్కారం అవుతాయి. ఒక అవకాశం నవీన్ యాదవ్‌కి ఇవ్వండి. సైడ్ శ్రీ రవి నాయుడు విజ్ఞాన్ బేకరీకి విచ్చేసిన మంత్రి సీతక్క జూబ్లీహిల్స్ మీరు నవీన్ యాదవ్‌ను ఆశీర్వదిస్తే అభివృద్ధి సంక్షేమం మీ ఇంటికి వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఇండ్లు లేని నాలుగున్నర లక్షల మంది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసాము. పేదలకు పక్కా ఇండ్లు కట్టి ఇస్తున్నాము. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం. టిఆర్ఎస్ హయాంలో కనీసం 10 సంవత్సరాల్లో రేషన్ కార్డు ఇవ్వలేదు. ఒక జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోనే మేము 15 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాము. 200 యూనిట్ల విద్యుత్ తీస్తున్నాము.
500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాము. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ను డెవలప్ చేసుకోండి. ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోనే 150 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాము. పేదలకు సంక్షేమము ఉండాలంటే కాంగ్రెస్ అనే సాధ్యం. కన్నీళ్లు కావాలంటే టిఆర్ఎస్కు ఓటెయ్యండి.. ఇల్లు కావాలంటే కాంగ్రెస్కు ఓటెయ్యండి ఇందిరమ్మ కాలం నుంచి ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్సే. భవిష్యత్తులో కూడా అభివృద్ధి చేసేది కాంగ్రెస్సే. చేయి గుర్తుకు ఓటేసి నవీన్ యాదవ్ని గెలిపించాలి.
నవీన్ యాదవ్ మీద టిఆర్ఎస్,కేసీఆర్, కేటీఆర్ తప్పుడు కూతలు కూస్తున్నారు. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ ప్రచార రథం ఇస్తేనే కెసిఆర్ పార్టీ పెట్టారు. తొలి నాళ్లలో టిఆర్ఎస్ ప్రచారానికి నవీన్ యాదవ్ కుటుంబ డబ్బులు వాడుకున్నారు. ఇప్పుడు నవీన్ యాదవ్ పై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం కేసీఆర్ కుటుంబ నైజం. నాడు చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబాన్ని వాడుకొని ఇప్పుడు విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరు. టిఆర్ఎస్ పార్టీలో రౌడీ షీటర్లు చేరారు. బాలికలను వేధించిన, చిన్న పిల్లలను ఇబ్బంది పెట్టిన వ్యక్తులను టిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. రౌడీ షీటర్లకు స్వయంగా కేటీఆర్ దండేసి దండం పెట్టి కాళ్ళు మొక్కుతున్నారు. కానీ ఒకప్పుడు కెసిఆర్ కు అండగా నిలిచి ఆర్థిక సహాయం ఆదరించిన చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారు. నవీన్ యాదవ్ గెలవడం ఖాయం అయింది.. మెజారిటీ తేలాల్సి ఉంది అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, మెట్రో జోన్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-63
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. CE-MZ-16/2025-26, తేది: 23-10-2025
టెండర్ స్పెసిఫికేషన్ నెం.లు. OT-28/25-26, (సెల్ఫ్ సపోర్టింగ్ అల్. ఎక్స్‌టెన్షన్ లాడర్ 20/35 అడుగులు (టెలిస్కోపిక్ నిచ్చెన) సేకరణ కోసం ఓపెన్ టెండర్ల కోసం అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడ్డాయి మరియు వివరాలను చీఫ్ ఇంజనీర్/ఆపరేషన్/మెట్రో జోన్ నుండి పొందవచ్చు. దీనికి సంబంధించి ఏవైనా ఇతర సమాచారాన్ని www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org వెబ్‌సైట్‌లలో చూడవచ్చు.
సం/- చీఫ్ ఇంజనీర్/ఆపరేషన్, మెట్రో జోన్, గ్రేటర్ హైదరాబాద్
DIPR.RO.No.9669-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-10-2025

# బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు ఏకాభిప్రాయంకు రావాలి

● జనాభా ప్రకారం రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ జరగాలి
● బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన బీసీ విద్యార్థుల రాష్ట్రస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేక తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ అంగీకరించడం దైర్య %-% సహసాలలో కూడుకున్న అంశం. కులగణన వివరాలు వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వడానికి సిద్ధపడే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు ఏమైనా జరగాలంటే మోడీ ద్వారానే సాధ్యమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందని కృష్ణయ్య పేర్కొన్నారు.

సమావేశంలో ఈ తీర్మానాల ఆమోదం

పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సి యాక్టు"ను పార్లమెంట్ లో తీసుకరావాలి.రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపు.స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల 26న అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు, కుల సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశం జరిపి కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. అన్ని పట్టణాల, జిల్లాలల, మండలాల కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

KESHAV MEMORIAL COLLEGE OF ENGINEERING
(Approved by AICTE & Affiliated to JNTUH)
Koheda Road, Chintapalliduga(V), Ibrahimpatnam(M), RR Dist - 501510 (T.S)
Ph. no.: 8499981497 | www.kmce.in
Spot admissions for M.Tech CSE (Convenor Quota) - 2025
Applications are invited from the eligible students for admissions into I-Year M.Tech CSE for the academic year 2025-2026 under Spot Admission Vacancies given by TGPGECET. The applications for admissions can be had from college Adm. Office, on 27/10/2025 from 10.00 A.M till 12.30 P.M. The filled in application and Processing fee for SC/ST= Rs. 700/- Others= Rs. 1300/- shall be submitted at the College Office. The seats will be allotted based on merit and the admissions will be made as per norms of Govt. of Telangana. Report at college on 27/10/2025 by 3 P.M.
M. Tech Tuition Fee: Rs. 57,000/- + JNTUH affiliation fee.
For updates regularly visit the college website www.kmce.in.
Date: 25/10/2025 Secretary

GEETHANJALI
COLLEGE OF PHARMACY
(Non-Minority Institution)
Estt : 2007
Approved, PCI and Affiliated by JNTUH
Cheeryal (V), Keesara (M), Medchal Dist – 501301
Phones : 9182561778
B - Pharmacy & Pharm-D SPOT ADMISSION 2025-26
Spot admission in I year **B. Pharm & Pharm-D** after final phase of TGEAPCET counselling. Eligible candidates can apply with all original certificates on or before 28/10/2025. The eligibility and admission process will be as per the Convenor TGEAPCET-2025.
- SECRETARY

# కర్నూలు బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం

## ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యువతి



మెదక్ జిల్లాకు చెందిన మంగ చందన(23) ప్రాణాలు కోల్పోయారు. ఆమె తల్లితో కలిసి బెంగళూరు వెళ్తోంది. శివ్వాయిపల్లికి చెందిన మంగ ఆనంద్ కుమార్‌గౌడ్ 2007 నుంచి ఓమన్ దేశంలోని మస్కట్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ భార్య సంధ్యారాణితో కలిసి అక్కడే నివాసం ఉంటున్నారు. మస్కట్కు వెళ్లే సమయంలో సంధ్యారాణికి జ్వరం రావడంతో వెళ్లకుండా స్వదేశంలోనే ఆగిపోయారు. ఈ క్రమంలోనే కూతురు చందనను బెంగళూరులో వదిలి పెట్టి అక్కడి నుంచి తిరిగి మస్కట్ వెళ్లేందుకు వేమూరి కావేరి ట్రావెల్ బస్లో బెంగళూరు వెళ్తుండగా ఊహించని రీతిలో ప్రమాదం జరిగింది.

## తెలంగాణకు చెందిన యువ ఇంజినీర్ మృతి



యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి ఇటీవల దీపావళి పండుగకు స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఈ క్రమంలోనే ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన మంగ చందన(23) ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27) చనిపోయారు. తెలంగాణకు చెందిన చందన, అనూష రెడ్డి, ఏపీకి చెందిన ధాత్రి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు.

## ఏపీకి చెందిన ఇంజినీర్ మృతి



ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని మేనమామ ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు.

ఆ తల్లీకుమారుడు ఏమయ్యారో? :
బస్సు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరు నగరానికి చెందిన తల్లీకుమారులు పిలోమి నాన్ బేబీ (64), కిశోర్ కుమార్ (41) ఇటీవల దీపావళి పండగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేడ్కర్ జంక్షన్ వద్ద బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈలోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవ్వడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనే విషయం తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

CMR COLLEGE OF PHARMACY (CMRP)
(Approved by PCI & Affiliated to JNTUH),
B. Pharmacy – NBA Accredited
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. No: 7032466693
TGEAPCET(B) SPOT ADMISSIONS - B.Pharmacy & Pharm.D NOTIFICATION–2025
B.Pharmacy 16 seats and Pharm.D 2 seats are available after Cancellation. Interested candidates can attend for Spot Admissions in the above address with all original certificates on 27-10-2025 at 10:00 A.M. by paying registration fee (Non-Refundable) of Rs.1300/- for TGEAPCET(B) – 2025 Qualified Candidates and Rs.2100/- for Not Qualified Candidates. The seats will be filled as per guidelines prescribed by Convener, TGEAPCET(B) – 2025.
Date: 24.10.2025 Sd/- Secretary

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## విష వాయువుల కోరల్లో ఢిల్లీ!

దేశ రాజధాని ఢిల్లీ గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ప్రతి సంవత్సరం శీతాకాలంలో ఒక విషాదకరమైన ఆనవాయితీగా మారుతోంది. ఈ విషపూరితమైన గాలి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని అధిగమించడానికి, వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి తొలిసారిగా మేఘ బీజాలు చల్లడం అనే పద్ధతి ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ అసాధారణ చర్య, ఢిల్లీలో కాలుష్యం ఎంతటి అసాధారణ స్థితికి చేరుకుందో స్పష్టం చేస్తోంది. ఈ ఏడాది గాలి నాణ్యత సూచీ చాలాసార్లు 400 మార్కును దాటి, అత్యంత తీవ్రమైన లేదా ప్రమాదకరమైన కేటగిరీకి చేరుకుంటుంది. ఈ కలుషితమైన గాలిని పీల్చడం రోజుకు పదికి పైగా సిగరెట్లు తాగడంతో సమానం అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న ధూళి కణాలు ఊపిరితిత్తులు, రక్తంలోకి సులువుగా చేరి ఆస్తమా, శ్వాసకోశ సమస్యలను, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతున్నాయి. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యల ప్రణాళికలను అమలు చేయాల్సి వస్తోంది. భారతదేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య సమస్య ఒక్క రోజులో ప్రారంభమైంది కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ముఖ్యంగా 1970లు, 1980లు నుంచి వేగవంతమైన పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణ కారణంగా ఈ సమస్య క్రమంగా మొదలైంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా నగరంలో పరిశ్రమల స్థాపన, మరియు నిర్మాణ కార్యకలాపాలు పెరిగాయి. ఆ సమయంలో పర్యావరణ పరిరక్షణ చట్టాలు పటిష్టంగా లేకపోవడం, మరియు వాటి అమలులో లోపాల వల్ల పారిశ్రామిక వ్యర్థాలు, వాహన కాలుష్యం నగర గాలిని నెమ్మదిగా చేరడం ప్రారంభమైంది. అయితే, ఆ దశలో పరిస్థితి ఇంకా నియంత్రణలోనే ఉండేది. కాలుష్యం నిజంగా ప్రమాద స్థాయికి చేరుకోవడం 1990ల చివరి భాగంలో మరియు 2000ల సంవత్సరం ప్రారంభంలో మొదలైంది. ఈ కాలంలో ఢిల్లీ మరియు చుట్టుపక్కల ప్రాంతాలు ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందాయి. దాంతో, నగరంలో వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగింది. పాత డీజిల్ వాహనాలు మరియు నాణ్యతలేని ఇంధనం వాడకం వలన గాలిలో హానికరమైన రేణువులు, వాయువుల శాతం పెరిగింది. దీనికి తోడు, పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలో పంట కోతల తర్వాత వరిగడ్డి దహనం అలవాటుగా మారడం వల్ల, శీతాకాలం వచ్చేసరికి ఆ పొగ ఢిల్లీ వైపు మళ్లడం ప్రారంభమైంది. అప్పటినుంచే పొగమంచు సమస్య ఏటా మొదలై, వాయు నాణ్యత సూచీ పడిపోవడం మనం గమనించడం మొదలుపెట్టాం. గడిచిన దశాబ్దంలో ఈ సమస్య మరింత జటిలమైంది. పారిశ్రామిక, వాహన కాలుష్యం, నిరంతర నిర్మాణ కార్యకలాపాల నుండి వచ్చే దుమ్ము, మరియు వరిగడ్డి దహనంతో కాలుష్య కారకాలన్నీ కలగలిసి ఢిల్లీని ప్రమాదకరమైన గ్యాస్ చాంబర్‌గా మార్చాయి. ముఖ్యంగా శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలి వీయకపోవడం (వాతావరణ స్తబ్ధత) వలన ఈ కాలుష్యం అంతా నగరం చుట్టూ ఒక పొరలా బంధించి బడుతోంది. దీని ఫలితంగా గాలి నాణ్యత సూచీ తరచూ 400 దాటి, సాధారణ ప్రజలకు కూడా ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతోంది. ఈ తీవ్రత కారణంగానే, ఇప్పుడైతే ఏకంగా గాలిలోని విషాన్ని తొలగించేందుకు కృత్రిమ వర్షం వంటి అత్యంత అసాధారణమైన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య కేవలం వాతా వరణ సంబంధమైనది కాక, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఒక సామాజిక, జాతీయ ఆరోగ్య సంక్షోభంగా పరిణమించింది. ఢిల్లీ కాలుష్యానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా శీతాకాలంలో పంజాబ్ మరియు హర్యానా వంటి పొరుగు రాష్ట్రాల రైతులు పంట కోతల తర్వాత పొలాల్లో వరిగడ్డిని కాల్చివేయడం ఒక ప్రధాన సమస్య గా పరిణమించింది. వరి కోసిన తర్వాత వచ్చే ఈ ఎండుగడ్డిని తొలగించడానికి, త్వరగా తరువాతి పంటకు పొలాన్ని సిద్ధం చేసుకోవడానికి రైతులు దీనిని తగులబె డతారు. ఈ పొగ, చల్లని వాతావరణం మరియు తక్కువ వేగంతో కూడిన గాలుల కారణంగా ఢిల్లీ వైపు మళ్లి, నగరంలో దట్టమైన పొగమంచును సృష్టిస్తుంది. దీనివల్ల గాలి నాణ్యత సూచీ ప్రమాదకరంగా పెరగడానికి ప్రధాన కారణమవుతోంది. ఈ వరిగడ్డిని కాల్చకుండా, దానిని పునర్వినియోగం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ వ్యర్థాలను సేంద్రీయ ఎరువుగా, పశుగ్రాసంగా, లేదా జీవ ద్రవ్య ఇంధనంగా ఉప యోగించవచ్చు. దీని కోసం రైతులకు రాయితీపై యంత్రాలను అందించడం, ఇటు వంటి వ్యర్థాలను కొనుగో లు చేసే కేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వాల తక్షణ బాధ్యత. పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట వ్యర్థాల దహనాన్ని పూర్తిగా అరికట్టడానికి అవగాహన కల్పన మరియు ప్రోత్సాహకాలను అందించాలి. రైతులపై జరిమానాలు విధించడం కంటే, వరిగడ్డిని కాల్చకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడం ముఖ్యం. పొరుగు రాష్ట్రాలు, ఢిల్లీ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కలిసికట్టుగా, సమన్వయంతో దీర్ఘకాలిక పరిష్కార ప్రణాళికను అమలు చేయాలి. ఢిల్లీలోని స్థానిక కాలుష్య వనరులను నియంత్రించడం కూడా అంతే ముఖ్యం. వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యానికి మరో ప్రధాన కారణం. దీనిని నియం త్రించడానికి, ఢిల్లీ ప్రభుత్వం విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలి. ప్రభుత్వ రవాణా వ్యవస్థలో విద్యుత్ బస్సుల సంఖ్యను పెంచడం, ప్రైవే ట్ వాహనాలకు రాయితీలు ఇవ్వడం, ఛార్జింగ్ కేంద్రాలను విస్తరించడం ద్వారా డీజిల్, పెట్రోల్ వాహనాల వాడకాన్ని తగ్గించాలి. అలాగే, కాలుష్యం కారణంగా ఢిల్లీలోకి వచ్చే సరుకు రవాణా వాహనాలపై ఆంక్షలు విధించాల్సిన అవసరం ఉంది. చుట్టూ నిర్మించిన వేగ మార్గాలను పూర్తిగా ఉపయోగంలోకి తీసుకురావడం ద్వారా, ఢిల్లీ మీదుగా వెళ్లే అనవసరమైన రవాణాను నగరం వెలుపలి నుండేదారి మళ్ళించాలి. ఢిల్లీలో వాయు కాలు ష్యాన్ని నియంత్రించ డానికి కృత్రిమ వర్షం ఒక తాత్కాలిక ఉపశమనం మాత్రమే. గాలి లోని విషాన్ని కడిగేయడానికి ఇది కొంత ఉపయోగపడవచ్చు, కానీ ఇది శాశ్వత పరి ష్కారం కాదు. పంట వ్యర్థాల దహనాన్ని శాశ్వతంగా ఆపడం, విద్యుత్ వాహనాలను ప్రోత్సహించడం, మరియు రవాణా సదుపాయాలను మెరుగుపరచడం వంటి దీర్ఘకాలిక, స్థిరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ఢిల్లీ ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకో గలుగుతారు. కేవలం ఢిల్లీకే కాదు, యావత్తు దేశానికే ప్రధాన నగరంగా నిలవాల్సిన రాజధాని, కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి కావడం మనందరికీ ఒక హెచ్చరిక. ప్రభుత్వాలు, రైతులు, పౌరులు అందరూ తమ బాధ్యతను గుర్తించి, 'స్వచ్ఛమైన గాలి' కోసం కలిసి పనిచేయాల్సిన సమయం ఇది. ఢిల్లీలో వాయు కాలుష్య సమస్య కేవలం వాతావరణానికి సంబంధించిన ఇబ్బంది కాదు, ఇది దేశ రాజధాని ప్రజల జీవన హక్కుకు మరియు ఆరోగ్యానికి సంబంధించిన జాతీయ సంక్షోభం. దశాబ్దాలుగా పెరిగిన పట్టణీకరణ, పారిశ్రామిక మరియు వాహన కాలుష్యం, ముఖ్యంగా శీతాకాలంలో పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వరిగడ్డి పొగ కలగలిసి ఢిల్లీ గాలిని విషతుల్యం చేశాయి. కాలుష్యాన్ని కడిగేయడానికి కృత్రిమ వర్షం వంటి తాత్కాలిక ఉపశమనాలు ఎంతమాత్రం సరిపోవు. పంట వ్యర్థాలను కాల్చకుండా శాశ్వత పరిష్కారాలు చూపడం, విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడం, కఠిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం వంటి సుస్థిరమైన చర్యలు తీసుకోవడం తక్షణ కర్తవ్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పౌరులు తమ బాధ్యతను గుర్తించి, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. లేదంటే, కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ ఊపిరి పీల్చుకోలేని విషాద చరిత్రగా మిగిలిపోతుంది.

# ప్రపంచాన్ని ఏలుతున్న మహిళలు

■ అత్యున్నత నాయకులుగా, మార్గదర్శకులుగా తమదైన చెరగని ముద్రలు ■ అసాధారణ మేధస్సుతో రాజ్యాధికార పీఠాలను అధిరోహించిన నేతలు ■ క్లిష్ట సమయాల్లో వారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు ■ సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొంటూ సంస్కరణల అమలు ■ వారి రాజనీతిజ్ఞతకు నిదర్శనాలు అపారమైన నాయకత్వ లక్షణాలు

తేజస్వి
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

### గత నేతలు:

**ఇందిరా గాంధీ**


ఇందిరాగాంధీ (భారతదేశం)

భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా రెండు విభిన్న కాలాల లో (1966-77, 1980-84) నాయక త్వం వహించిన ఇందిరా గాంధీ, తన పాలనలో సోషలిస్ట్ విధానాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఆమె అత్యంత ముఖ్య మైన చర్యలలో 1969లో 14 పెద్ద ప్రైవేట్ బ్యాంకు లను జాతీయం చేయడం ఒకటి. ఈ నిర్ణయం ద్వారా, బ్యాంకు సేవలు కేవలం ధనికులకే పరిమితం కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవ సాయం మరియు చిన్న తరహా పరిశ్రమల వంటి ప్రాధాన్య రంగాలకు కూడా చేరేలా లక్ష్యాన్ని పెట్టుకున్నారు. 1971 ఎన్నికలలో ఆమె ప్రవేశపెట్టిన శక్తివం తమైన 'గరీబీ హటావో' (పేదరికాన్ని తొలగించండి) అనే నినాదం దేశంలోని పేద వర్గాలలో ఆశలను రేకెత్తించి, ఆమెకు అపారమైన ప్రజాదరణను తెచ్చిపెట్టింది. అంతే కాకుండా, ఆమె పూర్వపు రాజకుటుంబా లకు చెల్లించే ప్రత్యేక పింఛన్లను రద్దు చేయడం ద్వారా సమానత్వాన్ని తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆమె విదేశాంగ మరియు రక్షణ విధానాలలో చూపిన పటిమ అసాధారణమై నది. 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భారతదేశం సాధించిన నిర్ణ యాత్మక విజయం, తూర్పు పాకిస్తాన్‌లో ప్రజల హక్కుల పరిరక్షణకు దారితీసి, బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడానికి కారణమైంది. ఇది ఆమెను ప్రపంచ వేదికపై ఒక శక్తిమంతమైన నాయకురాలిగా నిలబెట్టింది. ఆమె పాలనలో దేశం శాస్త్రీయంగానూ బలం పుంజుకుందిబీ 1974లో రాజస్థాన్ లోని పోఖ్రాన్‌లో భారతదేశం మొట్టమొదటి అణు పరీక్షను విజయవంతంగా నిర్వ హించడం ద్వారా, ప్రపంచంలో అణు శక్తి కలిగిన దేశాల జాబితాలో చేరింది. అయితే, 1975లో ఆమె ప్రభుత్వం దేశంలో అత్య వసర పరిస్థితి విధించడం ఆమె పాలనా కాలంలో అత్యంత వివాదాస్పదమైన మరియు చీకటి ఘట్టంగా మిగిలిపోయింది. ఈ కాలంలో పౌరుల ప్రాథమిక హక్కులను సస్పెం డ్ చేయడం, పత్రికా స్వేచ్ఛను అణచివేయడం వంటి చర్యల వల్ల ఆమె తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ, అత్యవసర పరిస్థితి తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయినా, 1980లో ఆమె తిరిగి అధికారంలోకి రావడం ఆమె కున్న ప్రజల మద్దతుకు నిదర్శనం. చివరికి, 1984లో సిక్కు తీవ్రవాదాన్ని అణచి వేయ డానికి చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ పర్యవసానంగా ఆమె హత్యకు గురికావడం భారత రాజకీయాలపై పెను ప్రభావం చూపింది.

**మార్గరెట్ థాచర్**


మార్గరెట్ థాచర్ (యుకె)

యునైటెడ్ కింగ్‌డమ్ చరిత్రలో మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా (1979-1990) పనిచేసిన మార్గరెట్ థాచర్ తన కఠినమైన, సంప్రదాయవాద ఆర్థిక విధానాల కారణంగా ''ఐరన్ లేడీ'గా ప్రసిద్ధి చెందారు. 1970లలో బ్రిటన్‌ను పట్టి పీడించిన అధిక ద్రవ్యోల్బణం మరియు పారిశ్రామిక అనిశ్చితిని ఎదుర్కోవడానికి, ఆమె ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ ప్రభావాన్ని తగ్గించాలని నిశ్చయించుకున్నారు. ఆమె పాలన యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం (ప్రైవేటీకరణ), ముఖ్యంగా బ్రిటిష్ టెలికాం, బ్రిటిష్ గ్యాస్ వంటి సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో పోటీని పెంచడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు యూనియన్ల అధికారాన్ని తగ్గించడం. ఆమె దేశీయంగా తీసుకొచ్చిన మార్పులలో అత్యంత వివాదాస్పదమైనది ట్రేడ్ యూనియన్ల శక్తిని అణచివేయడం. అధిక వేతన డిమాండ్లు మరియు నిరంతర సమ్మెల కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఆమె ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలను పరిమితం చేసే కఠిన చట్టాలను తీసుకువచ్చారు. దీని ఫలితంగా, 1984-85లో గని కార్మికుల సమ్మె వంటి ముఖ్యమైన పారిశ్రామిక వివాదాలను ఆమె ప్రభుత్వం దృఢంగా ఎదుర్కొని విజయం సాధించింది, ఇది బ్రిటీష్ కార్మిక శక్తిపై యూనియన్ల ప్రభావాన్ని సమూలంగా తగ్గించింది. అంతేకాకుండా, ఆమె ఆదాయపు పన్నులను తగ్గించడం ద్వారా పెట్టుబడిని మరియు వ్యక్తిగత వ్యాపారాలను ప్రోత్సహించారు.

థాచర్ యొక్క నాయకత్వ పటిమ 1982లో ఫాక్‌ల్యాండ్స్ యుద్ధం సమయంలో స్పష్టమైంది. అర్జెంటీనా ఫాక్‌ల్యాండ్ దీవులపై దాడి చేసినప్పుడు, ఆమె సైనిక చర్యకు ఆదేశించడంలో ఎటువంటి సంకోచం చూపలేదు. ఈ యుద్ధంలో బ్రిటన్ సాధించిన విజయం, బ్రిటీష్ జాతీయ గర్వాన్ని పెంచింది మరియు అంతర్జాతీయ వేదికపై ఆమె యొక్క దృఢమైన నాయకత్వాన్ని బలపరిచింది. అయినప్పటికీ, ఆమె ఆర్థిక సంస్కరణలు కార్మిక వర్గాలలో, ముఖ్యంగా దేశ ఉత్తర ప్రాంతాలలో, తీవ్ర వ్యతిరేకతకు దారితీసి, సామాజిక విభేదాలను సృష్టించాయి, చివరికి ఇదే ఆమె పదవిని కోల్పోవడానికి కారణమైంది.

**సిరిమావో బండారునాయకే**


సిరిమావో బండారునాయకే (శ్రీలంక)

సిరిమావో బండారునాయకే ప్రధాన మంత్రి పదవిని అధిరోహించిన మొట్ట మొదటి మహిళగా (1960-65, 1970-77, 1994-2000) ఒక అసాధారణమైన ఘనతను సాధిం చారు. తన భర్త హత్య తర్వాత రాజకీ యాల్లోకి వచ్చిన ఆమె, శ్రీలంక రాజకీ యాలను సోషలిస్ట్ మరియు జాతీయ వాద భావజాలంతో ప్రభావితం చేశారు. ఆమె తొలి పాలనా కాలంలో విదేశీ పెట్టుబడుల కంటే దేశీయ నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూ, విదేశీ సంస్థల యాజమాన్యంలో ఉన్న చమురు కంపెనీలు, పాఠశాలలు మరియు ఇతర ప్రైవేట్ సంస్థలతో సహా అనేక రంగాలను జాతీయం చేశారు.

> ప్రపంచ రాజకీయ వేదికపై మహిళలు కేవలం భాగస్వాములుగా కాకుండా, అత్యున్నత నాయకులుగా, మార్గదర్శకులుగా తమదైన చెరగని ముద్ర వేశారు, ఇప్పటికీ వేస్తూనే ఉన్నారు. పురుషాధిక్య సమాజంలో అనేక సవాళ్లను ఎదుర్కొ ని, తమ సంకల్పం, ధైర్యం, అసాధారణమైన మేధస్సుతో రాజ్యాధికార పీఠాలను అధిరోహించిన ఈ మహిళా నేతల ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదా యకం. వారి జీవితాలు కేవలం విజయాల పరంపర మాత్రమే కాదు, సమాన త్వం కోసం, అభివృద్ధి కోసం వారు చేసిన నిరంతర పోరాటానికి, అవిశ్రాంత కృషికి నిదర్శనాలు.సంప్రదాయ హద్దులను చెరిపివేసి, నిరంకుశత్వాన్ని ధిక్కరించి, దేశాల గతిని మార్చిన ఈ మహిళా మూర్తులు - ప్రజల హృదయాల్లో, చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. క్లిష్ట సమయాల్లో వారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్న తీరు, సంస్కరణ లను అమలు చేసిన పద్ధతి...వారి రాజనీతిజ్ఞతకు, అపారమైన నాయకత్వ లక్షణాల కు అద్దం పడతాయి.

ఆమె పాలనలో శ్రీలంక ముఖ్యంగా అంతర్జాతీయంగా తనదైన ముద్ర వేసింది. ఆమె అలీన ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి, మధ్యస్థ దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని పెంపొందించడానికి కృషి చేశారు. 1976లో కొలంబోలో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సమావేశానికి అధ్యక్షత వహించడం ద్వారా, అంతర్జాతీయ వేదికపై శ్రీలంక యొక్క పాత్రను బలోపేతం చేయగలిగారు. దేశీయంగా, ఆమె నాయకత్వంలోనే 1972లో సిలోన్‌ను బ్రిటిష్ పాలన నుండి పూర్తిగా విముక్తి చేసి, పూర్తి సార్వభౌమాధికారం కలిగిన 'శ్రీలంక రిపబ్లిక్'గా ప్రకటించి, కొత్త రాజ్యాంగాన్ని అమలు చేశారు.

అయితే, ఆమె ప్రభుత్వం అనుసరించిన సంస్కరణలు దేశీయంగా అనేక సవాళ్లను సృష్టించాయి. ముఖ్యంగా సింహాళీయులకు ప్రాధాన్యతనిచ్చే సింహళ భాషా విధానాలను ఆమె ముందుకు తీసుకెళ్లడం వల్ల దేశంలోని తమిళ వర్గాల మధ్య తీవ్ర అసంతృప్తి పెరిగింది, ఇది తరువాతి దశాబ్దాలలో అంతర్యుద్ధానికి దారితీసిన ముఖ్య కారణాలలో ఒకటిగా మారింది. అయినప్పటికీ, ఆమె చివరి పాలనా కాలంలో, ఆమె కుమార్తె చంద్రికా కుమారతుంగ అధ్యక్షురాలిగా ఉ న్నప్పుడు, ఆమె తిరిగి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, శ్రీలంక రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు ఒక కేంద్ర బిందువుగా నిలిచారు.

**షేక్ హసీనా**


షేక్ హసీనా (బంగ్లాదేశ్)

బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె అయిన షేక్ హసీనా, బంగ్లాదేశ్‌కు అత్యధిక కాలం (1996-2001, 2009-2024) ప్రధానమంత్రి గా పనిచేసి, దేశ ఆర్థిక మరియు సామాజిక పురోగతికి మార్గ నిర్దేశం చేశారు. ఆమె పాలనలో బంగ్లా దేశ్ స్థిరమైన మరియు ఆకట్టుకునే ఆర్థిక వృద్ధిని సాధించింది. ఆమె ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన మరియు ముఖ్యంగా దుస్తుల తయారీ రంగం భారీగా విస్తరించడం ద్వారా బంగ్లాదేశ్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగింది. విద్య, ఆరోగ్యం మరియు గ్రామీణాభివృద్ధిలో మెరుగుదలలు, ముఖ్యంగా మహిళల విద్య మరియు సాధికారతకు ఆమె ప్రాధాన్యత ఇచ్చారు.

ఆర్థిక వృద్ధితో పాటు, ఆమె ప్రభుత్వం సామాజికాభివృద్ధిపై కూడా దృష్టి సారించింది. ఆమె బాలికల విద్యకు ప్రోత్సాహం, మహిళల సాధికారత మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేశారు. దేశీయ భద్రత విషయంలో, ఆమె ఉగ్రవాదం మరియు తీవ్రవాదంపై కఠినమైన పోరాటం చేసి, దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేయడానికి చారిత్రక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల కారణంగా, ముఖ్యంగా మునుపటి దశాబ్దాలతో పోలిస్తే, దేశంలో భద్రతా వాతావరణం మెరుగుపడింది.

ఆమె పాలనా కాలంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లలో ఒకటైన పద్మా వంతెన నిర్మాణం (స్వదేశీ నిధులతో) దక్షిణ బంగ్లాదేశ్‌ను రాజధాని ఢాకాతో అనుసంధానం చేసి, దేశ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసింది. అయితే, ఆమె సుదీర్ఘ పాలనలో ప్రతిపక్షాల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. ప్రతిపక్షాలను అణచివేశారనే మరియు దేశంలో ప్రజాస్వామ్య విలువలు మరియు ఎన్నికల పారదర్శకత క్షీణించాయనే ఆరోపణలు ఆమె పాలనపై మచ్చగా మిగిలాయి.

**కమలా హారిస్**


కమలా హారిస్ (అమెరికా)

భారతదేశ మూలాలు, ఆఫ్రికన్ అమెరికన్ నేపథ్యం ఉన్న ఒక ప్రముఖ అమెరికన్ రాజకీయ నాయకురాలు. ఆమె 2021 నుండి అమెరికా సంయుక్త రాష్ట్రాల ఉపాధ్యక్షురాలిగా పనిచేసి, ఆ పదవిని చేపట్టిన మొట్టమొదటి మహిళ, మొట్టమొదటి ఆఫ్రికన్ అమెరికన్ మరియు మొట్టమొదటి దక్షిణ ఆసియా అమెరికన్గా చరిత్ర సృష్టించారు. ఉపాధ్యక్ష పదవికి ముందు, ఆమె కాలిఫోర్నియా రాష్ట్రం నుండి సెనేటర్‌గా పనిచేశారు మరియు అంతకుముందు కాలిఫోర్నియా రాష్ట్రానికి అటార్నీ జనరల్‌గా (ప్రధాన న్యాయవాది) కూడా పనిచేసి, ఆ రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళ అయ్యారు. ఆమె న్యాయవాదిగా, ప్రాసిక్యూటర్‌గా తన వృత్తిని ప్రారంభించారు, ప్రజా సేవలో సుదీర్ఘ అనుభవాన్ని పొందారు.

ఉపాధ్యక్షురాలిగా, ఆమె పరిపాలన యొక్క ముఖ్య లక్ష్యాలలో ఆమె చురుకుగా పాల్గొన్నారు. అమెరికా దక్షిణ సరిహద్దులో వలసల సమస్యతో సహా కీలకమైన జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ఆమె నాయకత్వం వహించారు. పర్యావరణ మార్పు, ఓటింగ్ హక్కుల రక్షణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కార్యక్రమాలలో ఆమె క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆమె విధానాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం మరియు సంక్షేమాన్ని పెంచడంపై దృష్టి సారించాయి.

కమలా హారిస్ రాజకీయ జీవితం అమెరికన్ రాజకీయాలలో మహిళలకు మరియు మైనారిటీ వర్గాలకు ఒక స్ఫూర్తిదాయకం. ఆమె రాజకీయ ప్రయాణం, శక్తివంతమైన నాయకత్వ సామర్థ్యాన్ని మరియు దేశాభివృద్ధి పట్ల ఆమెకున్న నిబద్ధతను చాటుతుంది. అయినప్పటికీ, దేశంలో ఎదురవుతున్న తీవ్ర రాజకీయ విభజన మరియు ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడంలో ఆమె ఎప్పటికప్పుడు విమర్శలను కూడా ఎదుర్కొన్నారు.

**హిల్లరీ క్లింటన్**


హిల్లరీ క్లింటన్ (అమెరికా)

హిల్లరీ క్లింటన్ అమెరికన్ రాజకీయాలలో అత్యంత ప్రభావవంతమైన మరియు అనుభవజ్ఞులైన మహిళా నాయకులలో ఒకరు. ఆమె ఒకప్పుడు అమెరికా యొక్క ప్రథమ మహిళగా (మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భార్య) పనిచేశారు, ఆ తరువాత న్యూయార్క్ రాష్ట్రం నుండి సెనేటర్‌గా ఎన్నికయ్యారు. ఆమె అమెరికా సెక్రటరీ ఆఫ్‌స్టేట్ (2009-2013)గా పని చేసారు. ఈ పాత్రలో, ఆమె దేశం యొక్క దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు ప్రపంచ స్థాయిలో అమెరికా ప్రయోజనాలను కాపాడటానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు.

ఆమె విదేశాంగ మంత్రిగా ఉన్నప్పుడు, ఆమె బహుళజాతి సహకారాన్ని ప్రోత్సహించడం, మహిళల హక్కులు మరియు సాధికారతకు మద్దతు ఇవ్వడంపై దృష్టి సారించారు. అంతేకాకుండా, ఆమె 2016లో అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ తరపున నామినేట్ అయిన మొట్టమొదటి మహిళగా చరిత్ర సృష్టించారు. అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించలేకపోయినప్పటికీ, ఆ ఎన్నికలలో ఆమె పోరాటం అమెరికన్ రాజకీయాలలో మహిళల పాత్రకు మరియు వారి ఆకాంక్షలకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

హిల్లరీ క్లింటన్ ప్రజా జీవితం సంక్లిష్టమైనది మరియు తరచుగా వివాదాస్పదమైనది. ఆమె తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో అనేక విమర్శలు మరియు పరిశీలనలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ, ఆమె నిస్సందేహంగా అమెరికన్ రాజకీయాలు మరియు ప్రజా సేవపై చెరగని ముద్ర వేశారు. రాజకీయాలలో, అంతర్జాతీయ దౌత్యంలో మరియు మహిళల హక్కుల కోసం ఆమె చేసిన కృషి, ఆమెను ఆధునిక అమెరికన్ రాజకీయాలలో ఒక శక్తివంతమైన వ్యక్తిగా నిలబెట్టింది.

రాజకీయాలలో మహిళా నాయకత్వం అనేది దేశాల యొక్క ప్రగతికి, భద్రతకు మరియు ఆర్థిక సంస్కరణలకు ఎంత ముఖ్యమో వీరి నాయకత్వం స్పష్టం చేస్తోంది. అధికారం లింగ భేదాలతో సంబంధం లేకుండా, మహిళలు అత్యున్నత పదవుల్లో ఉన్నప్పుడు, వారు తమ దేశాల విధానాలను, అంతర్జాతీయ సంబంధాలను మరియు ఆర్థిక దిశను ప్రభావితం చేయగలరని నిరూపించారు. ప్రపంచంలోని మహిళా నాయకురాండ్రు తమ సొంత దేశాలలో కఠినమైన నిర్ణయాలు తీసుకుని, దృఢమైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు.

వారు తమ పాలనలో సోషలిస్ట్ విధానాల నుండి సంప్రదాయవాద విధానాల వరకు వైవిధ్యభరితమైన మార్గాలను అనుసరించినప్పటికీ, వారి ప్రయత్నాలన్నీ దేశాభివృద్ధికి మరియు జాతీయ ప్రయోజనాలకు దోహదపడ్డాయి. ఈ నాయకురాండ్రందరూ తమ దేశాలలోనే కాకుండా, ప్రపంచ స్థాయిలో కూడా చరిత్ర సృష్టించారు. పురుషాధిక్య సమాజంలో అనేక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమ స్థానాలను సుస్థిరం చేసుకోవడం ద్వారా, వారు ఇతర మహిళలకు మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచారు.కాబట్టి, రాజకీయాలలో మహిళల చురుకైన భాగస్వామ్యం అనేది కేవలం సమానత్వం కోసం మాత్రమే కాదని, మరింత సమగ్రమైన, సమతుల్యమైన మరియు స్థిరమైన పరిపాలనను అందించడానికి ఇది కీలకం అని చెప్పవచ్చు. ఈ నాయకత్వం ప్రపంచ రాజకీయాలపై చెరగని ముద్ర వేసింది.

# గతి తప్పుతున్న ప్రాంతీయ పార్టీలు !




కైలసాని శివప్రసాద్
9440203999

దేశంలో 8 జాతీయ పార్టీలు, 58 ప్రాంతీయ పార్టీలు, 2763 నమోదు కాబడి గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉన్నాయి. గతకొద్ది సంవత్సరాలుగా జాతీయ పార్టీ లపై దేశ ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుంది అనేది నిర్వివాదఅంశం. దీంతో దేశ వ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల ప్రభావం అధికమైపోయింది. జాతీయ రాజకీయా లను శాసించే స్థాయికి ప్రాంతీయ పార్టీలు అభివృద్ధి చెందడం గమనార్హం. గత కొద్దికాలంగా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సంకీర్ణ ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీలు చాలా కీలకంగా మారాయి. ప్రాంతీయ పార్టీలు కొత్తగా పుట్టుకొచ్చినవి కావు. శిరోమణి అకాలీదళ్, ఎఐఎంఐఎం, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, జమ్ము- కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ లాంటి అనేక ప్రాంతీయ పార్టీలు దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే ఆవిర్భవించాయి. స్థానిక రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు ప్రతినిధు లుగా వ్యవహరిస్తూ స్థానిక సమస్యలు, సంస్కృతులకు ప్రాంతీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఉంటాయి. ఈ పరిణామాలతో దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రాంతీయ పార్టీల ఆధిక్యంతో తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ లాంటి అనేక రాష్ట్రాలలో జాతీయ పార్టీలు ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు స్థానిక రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుండడమే వాటికి ప్రజలలో ఆదరణ ఎక్కువగా లభిస్తూ ఉ ందనడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ప్రాంతీయ పార్టీల ప్రభావాన్ని తట్టుకుని రాష్ట్రాలలో మనుగడ సాగించేందుకు జాతీయ పార్టీలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆయా రాష్ట్రాలలో ఉన్న స్థానిక సమస్యలపై దృష్టి కేంద్రీకరించవలసిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది ప్రాంతీయ పార్టీలే అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1983 లో తెలుగుదేశం పార్టీ మొట్ట మొదటి పర్యాయం అధికారం చేపట్టినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు అమలు చేసిన రెండు రూపాయలకే కిలో బియ్యం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అప్పట్లో దేశవ్యాప్తం గా సంచలనం సృష్టించాయి. రామారావు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అనేక రాష్ట్రాలలోని అనేక ప్రాంతీయ పార్టీలతో పాటూ జాతీయ పార్టీలకు కూడా మార్గదర్శకంగా మారడం గొప్ప పరిణామం. శిరోమణి అకాలీదళ్, ఎఐఎంఐఎం, జమ్ము- కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్,మిజో నేషనల్ ఫ్రంట్, మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ, జెఎంఎం, డిఎంకె, అన్నా డిఎంకె లాంటి ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ కంటే మునుపే ఆవిర్భవిం చాయి. అయినా దేశంలో సంక్షేమ కార్యక్రమాలను ఆచరణలోకి తెచ్చింది మాత్రం తెలుగుదేశం పార్టీనే అని కచ్చితంగా చెప్పవచ్చు. 1971 ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరా గాంధీ గరీబీ హఠావో-దేశ్ బచావో (పేదరికాన్ని నిర్మూలించండి- దేశాన్ని కాపాడండి) అనే నినాధంతో దేశవ్యాప్తంగా హడావిడి చేసి ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్స రాల తరువాత 1975 లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల కార్యక్రమం ప్రారంభించారు. దాని వలన నామమాత్రా సత్ఫలితాలు కూడా వెలువడిన దాఖలాలు లేవు. 20 సూత్రాల కార్యక్రమం దేశంలో ప్రారంభంఅయి 50 సంవత్సరాలు దాటినా ప్రజల పేదరికం కేంద్రంగా రాజకీయాలు చేస్తూ దేశంలోని ప్రాంతీయ, జాతీయ పార్టీలన్నీ ఇప్పటికీ మనుగడ సాగిస్తూ ఉం డడం చూస్తే దేశంలో ఇంకా పేదరికం ఎంత బలంగా ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా పాలనా సంస్కరణలకు పెద్దపీట వేయడం కూడా ప్రాం తీయ పార్టీలు ఆయా రాష్ట్రాలలోని స్థానిక ప్రజల మన్ననలు పొందడానికి ఒక కార ణంగా భావింపవచ్చు. వాస్తవంగా సంక్షేమ కార్యక్రమాలు, పాలనా సంస్కరణలకు బీజం వేయడమే కాదు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకూ ప్రాంతీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యమిస్తాయి. కానీ ఇదంతా ఒకప్పటి మాట. ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థను ఎటు తీసుకుపోతున్నాయో అంతు చిక్కడంలేదు. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యంకాని అసాధారణ హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీలన్నీ ప్రయత్నిస్తున్నాయి. హామీలు ఇచ్చేముందు రాష్ట్ర ఆదాయాన్ని, ఖర్చులను ఈ ప్రాంతీయ పార్టీలు ఏమాత్రం పట్టిం చుకోవడం లేదు. అదేవిధంగా తాము ఇచ్చే హామీలు ప్రజలకు నిజంగా అవసరమా? లేదా? అని ఏమాత్రం పరిగణి లోకి తీసుకోవడంలేదు. ప్రాంతీయ పార్టీలు అధికారమే ప్రమావధిగా విచ్చలవిడిగా ప్రజలకు తాయిలాలు హామీలుగా ఇస్తూ ఉన్నాయి. అడ్డూ అదుపులేకుండా ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు ప్రజలకు తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అష్ట కష్టాలు అనుభవిస్తూ అప్రజాస్వామిక పద్ధతులకు తెరదీస్తున్నాయి. ఆడంబరాలకు, ప్రచార ఆర్భాటాలకు, నిరూపయోగమైన హామీలకు విచ్చల విడిగా ఖర్చు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మారుస్తున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు సకాలంలో చెల్లించలేకున్నాయి. ఆఖరికి ఉద్యోగులు పొదుపు చేసుకునే సిపియస్ మొత్తాన్ని కూడా ఇతర కార్యక్రమాలకు మళ్లించే స్థాయికి ప్రభుత్వాలు దిగజారిపోతున్నాయి. బడ్జెట్ ను నిర్దిష్ట ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకోకుండా అడ్డదిడ్డంగా ఉపయో గించు కుంటున్నాయి. పాతఅప్పులతో ఎఫ్.ఆర్.బి.ఎం పరిమితి మించుతూ ఉండడం తో కొత్త అప్పులు పొందేందుకు ప్రభుత్వాలు అనేక అడ్డదారులు వెతుకుంటున్నాయి. కార్పొరేషన్ల ద్వారా అప్పులు చేయడమే కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ఆదాయాన్ని, రాష్ట్ర ఆస్తులను ఇష్టానుసారం కుదువ పెడుతున్నాయి. ఈ పరిణామాలతో రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. సుదీర్ఘ కాలంగా ప్రాం తీయ పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధి ఎరుతో అధిక మొత్తంలో అప్పులు చేసినా అక్కడి ప్రజల జీవితాలలో ఏమైనా మార్పులు వచ్చాయా అంటే అదీ జరగడంలేదు. ఆ రాష్ట్రాలలో పేదరికం, నిరుద్యోగం నామ మాత్రంగా నైనా తగ్గిన దాఖలాలు లేవు. అదేవిధంగా విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాలకు ప్రజలు పడే కష్టాలు కూడా ఏమాత్రం తగ్గినట్లు కనిపించడంలేదు. గ్రామాలు కూడా ఏమాత్రం అభివృద్ధి లేకుండా నిర్మానుష్యంగానే ఉన్నాయి. దీని ప్రకారం ఈ ప్రభుత్వాలు చేసే సంక్షేమ కార్యక్రమాలు, నగదు బదిలీలు, ఉచితాలు కేవలం ప్రజలకు ఉపశమనం మాత్రమే కలిగిస్తాయని స్పష్టంగా తెలుస్తుంది. ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉ ద్యోగం, వ్యవసాయ అవసరాలతో పాటూ పేదలకు గృహ సౌకర్యం కల్పించినప్పుడే కదా పేదరికం తగ్గి ప్రజల జీవితాలు, గ్రామాలు కళకళ లాడేది. గతంలో సంక్షేమం పేరుతో ఉచితాలు పంచేందుకు జాతీయ పార్టీలు పూర్తిగా వ్యతిరేకంగా ఉండేవి. కానీ ప్రాంతీయపార్టీల ప్రాభవాన్ని తట్టుకుని రాష్ట్రాలలో పాగా వేసేందుకు ప్రాంతీయ పార్టీ లను మించి కాంగ్రెస్, బిజెపి లాంటి జాతీయపార్టీలు కూడా ఉచిత హామీలు ఇస్తూ ఉండడం గమనార్హం. ఇటీవలకర్ణాటక,తెలంగాణా రాష్ట్రాలలో జరిగిన సాధారణ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్, బిజెపి జాతీయ నాయకకత్వం పోటీలు పడీ ఉచిత హామీ లు ఇచ్చిన వైనం ఇంకా ప్రజలకు కళ్ళలో మెదులుతూనే ఉంది. రాష్ట్ర, జాతీయ రాజ కీయాలలో మరియు పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగి విజనరీ నాయకులుగా పేరు తెచ్చుకున్న నరేంద్ర మోదీ, నారా చంద్రబాబు నాయుడులు మొదట్లో ఉచితాల పై అయిష్టంగా ఉండేవారు. కానీ ఇటీవలి కాలంలో వారు కూడా పోటీలు పడీ మరీ అలివికాని ఉచిత హామీలు స్వయంగా ఇస్తూ ఉండడం ఆశ్చర్యకరం. కేవలం సంక్షేమ పథకాలు, ఉచితాలతోనే సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ అధినేత పవన్ కుమార్ చాంలింగ్ అయిదు పర్యాయాలు, ఒరిస్సాలో బిజూజనతాదల్ అధినేత నవీన్ పట్నాయక్ అయిదు పర్యాయాలు, పశ్చిమబెంగాల్‌లో సిపిఐ(ఎం)కు చెందిన జ్యోతీబసు వరుసగా అయిదు పర్యాయాలు ముఖ్యమంత్రులుగా, ఇటీవల పశ్చిమబెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వరుసగా మూడవ పర్యాయం ముఖ్యమంత్రిగా ఎన్నిక కాలే దనేది నిర్వివాద అంశం. గతంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులుగా ప్రాంతీయ పార్టీలు వ్యవహరించేవి. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీలు అమలు చేసే అప్రజా స్వామిక పద్ధతులపై గతంలో ప్రాంతీయ పార్టీలు అలుపెరుగని పోరా టం చేసేవి. కానీ ఇటీవలి కాలంలో ప్రాంతీయ పార్టీలే అప్రజాస్వామిక పద్ధతులలో పెద్ద ఎత్తున పార్టీ పిరాయింపులకు ఎర్ర తివాచీ పరుస్తూ ఉన్నాయి. దీంతో ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వాలని నిలదీసే అవకాశాన్ని కోల్పోతూవున్నాయి. అదేవిధంగా గతంలో ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశ్యంతోనే నూరు శాతం రాజకీయాలలోకి వచ్చేవారు. రాజకీయ పార్టీలు కూడా యువకులు, చదువు, ప్రతిభ, సేవాతాత్పరత కలిగిన వారినే రాజకీయాలలో ప్రోత్సహిస్తూ అటువంటి వారికే ఎన్నికల సమయం లో టికెట్లు కేటాయించేవి. అందుకు పూర్తి విరుద్ధంగా గెలుపు,అధికారమే ధ్యేయంగా అర్థ బలమే ప్రామాణికంగా రాజకీయ పార్టీలు ప్రస్తుతం టికెట్లు కేటాయించే పరిస్తితి ఆవిర్భవించింది. రాజకీయ పార్టీలు గ్రామ స్థాయిలో వార్డు మెంబర్ మొదలుకొని పార్ల మెంటు సభ్యుని వరకు ధనవంతులకే టికెట్లు కేటాయిస్తూ ఉండడంతో సామాన్యులు, నిస్వార్థ పూరిత సేవాతత్పురత కలిగిన వారు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమే లేకుండా పోయింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రజాస్వామ్య విలువల రక్షణకు తీవ్ర విఘాతంగా పేర్కొనవచ్చు. అధికారం కొరకు ఈ విధంగా ధనవంతులను చట్టసభలకు పంపే సంస్కృతికి బీజం వేసింది కచ్చితంగా ప్రాంతీయ పార్టీలే. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా ప్రయోజనాల కొరకు ప్రాంతీయ పార్టీల అవసరం రాష్ట్రాలకే కాదు దేశానికి కూడా కచ్చితంగా ఉంది. కానీ అధికారం కొరకు రాష్ట్రాలను అప్పుల పాలు చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కనుక ప్రాంతీయ పార్టీలు స్వీయ నియంత్రణతో అపసవ్యదిశ గమనం నుంచి సవ్యదిశగా ప్రయాణిస్తూ అధికారమే పరమావధిగా కాకుండా, ప్రజల ధనానికి ట్రస్టీలుగా భావించి ప్రజా ధనం వృదా చేయకుండా, ప్రజా శ్రేయస్సు, ప్రజా ప్రయోజనాల కొరకు చిత్తశుద్ధితో పాటు పడినప్పుడే ప్రజలకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాష్ట్రాలకు, దేశానికి నిజంగా మంచి చేకూరుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

# ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'..



**వచ్చే నెల నుంచి రయ్‌రయ్!**

ఓలా, ఉబర్‌కు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ ని తీసుకొచ్చింది. ప్రైవేటు సంస్థలను సవాల్ చేసేలా ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాతిపదికన నవంబర్ నుంచి ఢిల్లీలో ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు దేశ రాజధాని నగరంలో ఈ సేవలు అందించనున్నారు.

పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సహకార్ ట్యాక్సీ గురించి గతంలో కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుంది. దీంతో ఇందులో సభ్యులుగా చేరే డ్రైవర్లకు మేలు చేకూరుతుంది. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని అమిత్ షా చెప్పారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా.. డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. యాప్ ఆధారిత క్యాబ్ సర్వీసులపై కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ సమాధానం ఇచ్చేలా కేంద్రం భారత్ ట్యాక్సీని తీసుకొస్తోంది. ఇందులో సభ్యులుగా చేరిన ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి లక్ష మంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని చూస్తోంది. సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ కింద ఈ ట్యాక్సీ సేవలు అందనున్నాయి. ఆ సంస్థను 2025 జూన్‌లో ఏర్పాటు చేశారు. భారత్ ట్యాక్సీ ప్రారంభంతో, వినియోగదారులు సౌకర్యవంతమైన, తక్కువ ధరైన, నేరుగా డ్రైవర్లకు లాభం వచ్చే రైడ్ సేవలను పొందగలరు.

## జీఎస్‌టీ మినహాయింపుతో చౌకైన టర్మ్ బీమా పథకాలు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల బీమా ప్రీమియంపై జీఎస్‌టీని మినహాయించడం ద్వారా జీవిత బీమా పథకాలను మరింత అందుబాటులోకి తెచ్చింది. ఈ నిర్ణయంతో పాలసీదారులు ఇకపై అదనంగా 18 శాతం జీఎస్‌టీ చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రీమియం మొత్తం తగ్గింది. దీని ఫలితంగా టర్మ్ ఇన్సూరెన్స్ సహా వివిధ జీవిత బీమా పథకాలు చౌకగా మారి, మరింత మంది ప్రజలు వాటిని సులభంగా పొందగలుగుతున్నారు. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఈ జీఎస్‌టీ మినహాయింపు ప్రయోజనాలన్నిటినీ తమ కస్టమర్లకు పూర్తిగా బదిలాయించి, బీమా ప్రీమియంలను తగ్గించింది. ఈ చర్యతో కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే బీమా పథకాలు మరింత చేరువయ్యాయి. కంపెనీ ప్రతినిధి ప్రకారం, కస్టమర్ల ఆదాయభారం తగ్గించడం, విశ్వాసాన్ని పెంపొందించడం మరియు ప్రతి భారతీయుడు నాణ్యమైన బీమా పొందేలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ మార్పులతో బీమా రంగంలో కొత్త ఉత్సాహం నెలకొంది. తక్కువ ప్రీమియంల కారణంగా యువతకూ పాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా ఇప్పుడు టర్మ్ ఇన్సూరెన్స్‌ను తమ ఆర్థిక ప్రణాళికలో భాగం చేసుకోవడానికి ముందుకొస్తున్నారు. దీని వలన దేశంలో బీమా విస్తృతి పెరిగి, ప్రతి కుటుంబం భవిష్యత్తు సురక్షితమయ్యే దిశగా ఒక సానుకూల మార్పు చోటుచేసుకుంటోంది.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ జ్ఞాన సహస్రాబ్ది సదస్సు 2025

ఐకేపీ నాలెడ్జ్ పార్క్ ఆధ్వర్యంలో జరిగే 19వ అంతర్జాతీయ జ్ఞాన సహస్రాబ్ది సదస్సు (ఐకెఎంసీ) 2025 అక్టోబర్ 26 నుండి 28 వరకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ మరియు జీనోమ్ వ్యాలీలోని ఐకేపీ సైన్స్ పార్క్‌లో జరుగనుంది. ఈ సదస్సు ప్రధాన థీమ్ "బియాండ్ ది బ్రేక్‌త్రూ: రీకాన్ఫిగరింగ్ ఇన్నోవేషన్ ఫర్ ఎ డిస్రప్టెడ్ వరల్డ్"గా నిర్ణయించారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు పాల్గొని సాంకేతిక సాధ్యాలను, భూభౌతిక స్వతంత్రత మరియు అంతర్జాతీయ సహకారంపై చర్చించనున్నారు. సదస్సు మొదటి రెండు రోజులు హైదరాబాదులోని హైటెక్స్‌లో రౌండ్ టేబుల్ చర్చలు, నిపుణుల వర్క్‌షాపులు మరియు "టెక్‌ఎక్స్" స్టార్టప్ ఇన్నోవేషన్ ప్రదర్శనతో కొనసాగుతుంది. జయేష్ రంజన్ మరియు ప్రొఫెసర్ విజయ్ చంద్రు ఈ ప్రదర్శనను ప్రారంభించనున్నారు. 150కి పైగా స్టార్టప్‌లు తమ కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణలను ప్రదర్శించనున్నాయి. చివరి రోజు జీనోమ్ వ్యాలీలోని ఐకేపీ క్యాంపస్‌లో "ఇండియా ఎ2030" అనే చర్చా వేదికలో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ కంపెనీల సీఈఓలు పాల్గొననున్నారు. సదస్సు ముగింపు సందర్భంగా డాక్టర్ సోమదాసు వాలెడిక్టరీ సెషన్‌లో ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో ఐకేపీ "ఫ్యూచర్ ఫార్వర్డ్ ఫండ్" ద్వారా ఒక స్టార్టప్‌లో రూ. 1 కోటి వరకు పెట్టుబడి పెట్టనుంది. అలాగే "ఫ్యూచర్ స్టార్స్" అవార్డులుగా 25 ఏళ్లలోపు ఐదుగురు యువ ఆవిష్కర్తలకు రూ. 5 లక్షల గ్రాంట్ ఇవ్వనున్నారు. ఐకేపీ చైర్మన్ దీపాంకర్ చట్టోపాధ్యాయ తెలిపారు, ఈ సదస్సు భవిష్యత్తు ఆవిష్కరణల దిశగా కొత్త ఆలోచనలను, అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలపరచడమే లక్ష్యమని.

## యెస్ బ్యాంక్ లాభాలు 18 శాతం వృద్ధి - బలమైన ఆర్థిక ప్రగతి

యెస్ బ్యాంక్ తన ఆర్థిక సంవత్సరం 2025-26 రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు పన్నుల తర్వాత లాభం రూ. 654 కోట్లు నమోదు చేసింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 18.3 శాతం ఎక్కువ. ఆపరేటింగ్ లాభం రూ. 1,296 కోట్లకు పెరిగి, సంవత్సరానికి 32.9 శాతం మరియు త్రైమాసికానికి 31.8 శాతం వృద్ధి సాధించింది. నెట్ ఇంటరెస్ట్ ఇన్కమ్ రూ. 2,301 కోట్లు కాగా, నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ 2.5 శాతంగా నిలిచింది. డిపాజిట్లలో కూడా గణనీయమైన వృద్ధి నమోదైంది. మొత్తం డిపాజిట్లు రూ. 2,96,276 కోట్లకు చేరి, ఏడాదికి 6.9 శాతం మరియు త్రైమాసికానికి 7.4 శాతం పెరిగాయి. ముఖ్యంగా కాసా డిపాజిట్లు 12.5 శాతం పెరగడంతో కాసా నిష్పత్తి 33.7 శాతానికి మెరుగుపడింది. నెట్ అడ్వాన్సులు రూ. 2,50,212 కోట్లకు పెరిగి, ఏడాదికి 6.4 శాతం వృద్ధి చూపించాయి. బ్యాంకు క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 67.1 శాతానికి తగ్గింది. బ్యాంక్ సీఈఓ ప్రశాంత్ కుమార్ తెలిపారు, "ఈ త్రైమాసికంలో డిపాజిట్ వృద్ధి, రిటైల్ రంగంలో రుణాల విస్తరణ, ఆస్తుల నాణ్యత మెరుగుదల మరియు కోర్ లాభదాయకతలో గణనీయమైన పురోగతి సాధించాం. రాబోయే ఆర్థిక సంవత్సరాల్లో 1 శాతం ఆస్తులపై లాభదాయకత (ఆర్ఓఏ) సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని అన్నారు. ఈ కాలంలో ఎస్ఎంబిసి సంస్థ యెస్ బ్యాంక్‌లో 24.2 శాతం వాటాతో అతిపెద్ద షేర్‌హోల్డర్‌గా మారింది. బ్యాంక్ యొక్క క్రెడిట్ రేటింగ్ దేశీయ సంస్థలచే 'ఎఎ-'కు పెంచబడింది మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో 80 కొత్త శాఖల్లో 43 ఇప్పటికే ప్రారంభించబడినట్లు వెల్లడించింది.

## ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ అద్భుత ఆరంభం



పాంటోమత్ గ్రూప్‌కు చెందిన ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ తన మొదటి చురుకైన నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)లతో అద్భుత ఆరంభం చేసింది. దేశవ్యాప్తంగా 9000 పిన్‌కోడ్‌ల నుండి సుమారు ₹1951 కోట్లు సమీకరించింది. 2025లో ఒకేసారి నాలుగు యాక్టివ్ ఫండ్‌లు ఫ్లెక్సీ క్యాప్, ఎథికల్, ఆర్బిట్రేజ్ మరియు లిక్విడ్ ఫండ్‌లు ప్రారంభించిన మొదటి నూతన ఏఎంసీ మ్యూచువల్ ఫండ్ సంస్థగా ఇది గుర్తింపు పొందింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ %c% సీఈఓ మధు లునావత్ నాయకత్వంలో, ద వెల్త్ కంపెనీ భారతదేశంలో మొదటి మహిళా స్థాపించిన ఆస్తి నిర్వహణ సంస్థగా నిలిచింది. ఓఎస్‌టీసీ వేదిక ద్వారా ఎన్ఎఫ్ఓలను ప్రారంభించిన తొలి ఏఎంసీగా కూడా గుర్తింపు పొందింది. సంస్థ ప్రధానంగా టియర్-2 మరియు టియర్-3 నగరాల పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోంది. వాల్యూ రీసెర్చ్ డేటా ప్రకారం, 2021 తర్వాత దాదాపు ₹2000 కోట్లకు పైగా చురుకైన నిధుల ద్వారా తమ ప్రారంభ సంవత్సరంలో సొమ్ము సమీకరించిన నాలుగు ఏఎంసీగా ద వెల్త్ కంపెనీ నిలిచింది. మధు లునావత్ మాట్లాడుతూ, "నిజమైన భారత్ మనపై నమ్మకం ఉంచింది అనేది గర్వకారణం. మా ఫ్లెక్సీక్యాప్ ఫండ్‌లో 50 శాతం వరకు పెట్టుబడులు బి-30 నగరాల నుండి రావడం ఈ నమ్మకానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ దేబాశిష్ మోహంతి మాట్లాడుతూ, "మా ఆరంభం పరిమాణం కంటే విశ్వాసం, అర్థవంతమైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంది. ఇది భారత ఆర్థిక విశ్వాసానికి ప్రతీక" అని అన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో సెప్టెంబర్ 2025లో 9 శాతం ఈక్విటీ ఇన్‌ఫ్లోలు తగ్గినప్పటికీ, ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ బలమైన పెట్టుబడి ప్రవాహాలను నమోదు చేసింది, ఇది పెట్టుబడిదారుల విశ్వాసానికి మరో నిదర్శనంగా నిలిచింది. దీనికి తోడు, ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీ దేబాశిష్ మోహంతి మాట్లాడుతూ, "మా అరంగేట్రం కేవలం స్కేల్ గురించి కాదు, ఇది కంటెంట్ మరియు నమ్మకం గురించి. మొదటి రోజు నుండి, మేము ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్‌ను 'డిస్ట్రిబ్యూటర్-ఫస్ట్' మరియు 'భారత్-సెంట్రిక్' గా ఉంచాము, మార్కెటింగ్ శబ్దం కంటే అర్థవంతమైన చేరికపై దృష్టి పెట్టాము. మేము ఈ మైలురాయిని ఒక పరాకాష్ఠగా కాకుండా భారత్ యొక్క పెరుగుతున్న ఆర్థిక విశ్వాసం ద్వారా శక్తినిచ్చే స్థిరమైన సంపద-సృష్టి పర్యావరణ వ్యవస్థకు పునాదిగా చూస్తాము."

# వరుసాగా ఆరు రోజుల లాభాలకు బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టాలతో ముగిశాయి. ఆరు రోజుల లాభాలను కొనసాగించిన తరువాత, విదేశీ పెట్టుబడిదారుల విక్రయాలు, అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల, అలాగే ఇతర ఆర్థిక భయాందోళనల కారణంగా సూచీలు తగ్గాయి. సెన్సెక్స్ 340 పాయింట్లు కోల్పోయి 84,211.88 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 96.25 పాయింట్ల నష్టంతో 25,795.15 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితులు కూడా దేశీయ షేర్లపై ప్రభావం చూపాయి. బ్రెంట్ క్రూడ్ 65.92 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం 4066 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి-డాలర్ మారకం విలువ 87.83 వద్ద ఉండటం కూడా పెట్టుబడిదారుల ఆందోళనలను పెంచింది. ప్రారంభంలో 84,667.23 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, తరువాత నష్టాల బాట పట్టింది. సెన్సెక్స్ 30లో హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, ట్రెంట్, కొటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోయాయి. ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బీఈఎల్, సన్ ఫార్మా, ఐటీసీ వంటి షేర్లు లాభంలో ముగిశాయి. మొత్తంగా, దేశీయ మార్కెట్లలో సంకుచిత వాతావరణం కొనసాగుతూ, పెట్టుబడిదారులకు జాగ్రత్త అవసరమని సూచిస్తోంది.

# పాత దుబాయిలో సాంస్కృతిక ఆహార పర్యటనలు 2026లో అగ్ర అనుభవాలు



పాత దుబాయ్ ప్రాంతంలో సాంస్కృతిక ఆహార పర్యటనలు 2026లో ప్రపంచంలో అత్యుత్తమ అనుభవాలలో ఒకటిగా లోన్లీ ప్లానెట్ గుర్తించింది. ఈ గుర్తింపు దుబాయ్ బహుళ సాంస్కృతిక వారసత్వం, విభిన్న వంటకాలతో కూడిన ప్రత్యేకతను ప్రపంచానికి చూపుతుంది. బుర్ దుబాయ్, డైరా వంటి పాత ప్రాంతాల్లో స్థానిక పదార్థాలు, ప్రామాణిక వంటకాలను ప్రాధాన్యం ఇచ్చే రెస్టారెంట్లు ఉన్నాయి, ఇవి సాయంత్రం నుండి రాత్రివరకు పర్యాటకులను ఆకర్షిస్తాయి. లోన్లీ ప్లానెట్ నిపుణుల బృందం ఈ అనుభవాన్ని 2026లో 50 అత్యుత్తమ అనుభవాలలో ఒకటిగా ఎంపిక చేసింది. ఇది దుబాయ్ నగరానికి మాత్రమే కాకుండా, పాత ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చిన మొదటి సందర్భం. దుబాయ్ టూరిజం శాఖ సీఎఈఓ ఇస్సాం కాజిమ్ ప్రకారం, ఈ గుర్తింపు దుబాయ్ సాంస్కృతిక, వంటక రంగంలో ఉన్న విశేషమును హైలైట్ చేస్తుంది. పాత దుబాయ్ పర్యటనలు వంటకాలను మాత్రమే కాకుండా, సాంస్కృతిక వారసత్వాన్ని అన్వేషించే అవకాశాన్ని ఇస్తాయి. బుర్ దుబాయ్, డైరా ప్రాంతాల్లో చరిత్రాత్మక సౌక్‌లు, మ్యూజియంలు, సంప్రదాయ రెస్టారెంట్లు ఉన్నాయి. పర్యాటకులు గైడ్‌తో ఆర్గనైజ్ చేసిన టూర్ తీసుకోవచ్చు లేదా స్వంతంగా రూట్ ప్లాన్ చేసుకోవచ్చు. బుర్ దుబాయ్‌లోని ప్రసిద్ధ రెస్టారెంట్లలో అల ఖయ్యా హెరిటేజ్, అల ఉస్తాద్ స్పెషల్ కబాబ్, అరేబియన్ టీ హౌస్, బైట్ అల్ వకీల్, భవన వెజిటేరియన్ డిలక్స్ వంటి స్థలాలు ఉన్నాయి. ఈ రెస్టారెంట్లలో స్థానిక, పారసీ, సౌత్ ఇండియన్ వంటకాలు, చాయ్, లస్సీ వంటి ప్రత్యేక పానీయాలు లభిస్తాయి. ప్రత్యేక వంటకాలు స్థానిక సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. డైరా ప్రాంతంలో పాత దుబాయి వంటకాలను అన్వేషించడం మరింత రుచికరంగా ఉంటుంది. స్థానిక కేఫ్‌లు, సౌక్‌లు, దుకాణాల వీధులు పూర్వపు వంటకాలను అందిస్తూ, పర్యాటకులకు ఆహార అనుభవాన్ని, చారిత్రక అనుభూతిని ఇస్తాయి. ఈ ప్రాంతంలోని రెస్టారెంట్లు బిర్యానీ, కర్రీ, తందూరి వంటకాలు, స్వీట్లు మిఠాయిలను ప్రసిద్ధం చేశాయి. పాత దుబాయ్ సాంస్కృతిక ఆహార పర్యటనలు నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చాయి. పర్యాటకులు స్థానిక వంటకాలను రుచి చూడటం మాత్రమే కాకుండా, దుబాయ్ చరిత్ర, సంప్రదాయాలను అన్వేషించగలరు. ఈ అనుభవం వాస్తవిక దుబాయ్ వాతావరణాన్ని, విభిన్న వంటకాల రుచి, సాంస్కృతిక సౌందర్యాన్ని అందిస్తుంది.

# అల్ట్రా సొగసైన, సాంకేతిక రవాణా వెన్యూ




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన అతి కొత్త కాంపాక్ట్ ఎస్‌యూవీ, "ఆల్-న్యూ హ్యుందాయ్ వెన్యూ" ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఎస్‌యూవీ మోడర్న్ సాంకేతికత, ఆధునిక డిజైన్ మరియు ఆకర్షణను కలిపి నగర రవాణాకు కొత్త ప్రామాణికతను సృష్టిస్తుంది. దీని బుకింగ్‌లు దేశవ్యాప్తంగా అన్ని డీలర్‌షిప్‌లలో ₹25,000 ప్రారంభ బుకింగ్‌తో ప్రారంభమయ్యాయి. దీపికా పదుకొనే ఈ ఎస్‌యూవీ పరిచయం చేసిన ఫిల్మ్‌లో ప్రధాన పాత్రధారిగా పాల్గొని దీని డైనమిక్ మరియు ఆధునిక ప్రత్యేకతను ప్రతిబింబిస్తుంది. హ్యుందాయ్ వెన్యూ బలమైన మరియు విశిష్ట ఎక్స్‌టీరియర్ డిజైన్‌తో రోడ్డు మీద ఆకర్షణీయంగా నిలుస్తుంది. 48 మిమీ పొడవైన మరియు 30 మిమీ వెడల్పైన కొత్త శరీరం, క్వాడ్ బీమ్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంపులు, టవిన్ హార్న్ ఎల్ఈడీ డీఆర్ఎల్లు, డార్క్ క్రోమ్ రేడియేటర్ గ్రిల్, బ్రిడ్జ్ రూఫ్ రైల్‌లు, స్ట్రెప్డ్ క్యారెక్టర్ లైన్లు మరియు ఇన్-గ్లాస్ వెన్యూ ఎంబ్లెమ్ వంటి ప్రత్యేకతలు ఎస్‌యూవీకి స్థాయి మరియు ఆకర్షణను పెంచుతాయి. ఇంటీరియర్లో డ్యూయల్ టోన్ డార్క్ నేవీ %c% డవ్ గ్రే, కాఫీ-టేబుల్ సెంటర్ కన్సోల్ మరియు యాంబియంట్ లైటింగ్, 12.3" ఐ 12.3" వలయ ఆకారమైన పనోరామిక్ డిస్ప్లేలు కస్టమర్లకు సాంకేతికత మరియు సౌకర్యం కలిగిస్తాయి. 2-స్టెప్ రిక్లైనింగ్ సీట్లు, రియర్ ఏసి వెంట్స్ మరియు విశాలమైన కేబిన్ రూమ్ దీన్ని సౌకర్యవంతమైన మరియు ప్రీమియం అనుభవం చేసే విధంగా రూపొందించాయి. హ్యుందాయ్ వెన్యూ మూడు ఇంజిన్ ఎంపికలు (కప్పా 1.2 %శ్రీ% ఎంపీఐ, కప్పా 1.0 %శ్రీ% టర్బో జీడిఐ, యు2 1.5 %శ్రీ% సిఆర్డిఐ డీజిల్) మరియు మూడు ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో (మాన్యువల్, ఆటోమాటిక్, డ్యుయల్-క్లచ్) అందుబాటులో ఉంటుంది. కొత్త హేజల్ బ్లూ, మిస్టిక్ సఫైర్ వెరియంట్ నామకరణం మరియు ఆరు మోనోటోన్, రెండు డ్యుయల్-టోన్ రంగుల ఎంపికలతో, ఎస్‌యూవీ యొక్క ఆధునికత, సాంకేతికత మరియు ప్రీమియం అనుభవాన్ని ప్రతిబింబిస్తుంది. ఆల్-న్యూ వెన్యూ ను 2025 నవంబర్ 4న లాంచ్ చేయనున్నారు.

# హైదరాబాద్ ఆర్ఎన్ఐటి ఏఐ చరిత్రాత్మక స్టాక్ లిస్టింగ్



హైదరాబాద్ ఆధారిత ఆర్ఎన్ఐటి ఏఐ సొల్యూషన్స్ లిమిటెడ్ భారతదేశంలో స్టాక్ మార్కెట్‌లో విజయవంతంగా లిస్టింగ్ అయ్యింది. భారత్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లలో ఆర్ఎన్ఐటిఏఐ సింబల్ క్రింద లిస్టింగ్ పొందిన ఈ ఘట్టం, సంస్థకు ఆర్థిక మైలురాయి మాత్రమే కాకుండా, "రెస్పాన్సిబుల్ ఏఐ" దృష్టిని విస్తరించే అవకాశం కూడా కలిగించింది. 2019లో స్థాపించబడిన ఆర్ఎన్ఐటి ఏఐ, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఎంటర్‌ప్రైజ్‌లకు నమ్మదగిన భాగస్వామిగా ఎదిగి, 'ఫేసియల్ రికగ్నిషన్ మరియు బెనిఫిషియరీ ట్రాకింగ్ వంటి సిస్టమ్ ద్వారా 3 బిలియన్‌కి పైగా ఐడెంటిటీ వెరిఫికేషన్‌లను విజయవంతంగా నిర్వహించింది. దీని ద్వారా ఇది భారతదేశంలో అతి పెద్ద ఏఐ-ఆధారిత SaaS ప్రొవైడర్‌గా గుర్తింపు పొందింది. ఆర్ఎన్ఐటి ఏఐ యొక్క స్మార్ట్ పరిష్కారాలు వీడియో అనలిటిక్స్, రియల్ టైమ్ డిటెక్షన్, సిట్యువేషనల్ అవేర్‌నెస్, ఆటోమేటెడ్ కంప్లయెన్స్ వంటి లక్షణాలను అందిస్తాయి, స్మార్ట్ సిటీస్, హెల్త్‌కేర్, ట్రాన్స్‌పోర్ట్ మరియు ఇండస్ట్రీ 4.0లో వినియోగదారులకు ఆధునిక పరిష్కారాలను అందిస్తున్నాయి. షాప్ ఫ్లోర్ డిజిటైజేషన్, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్, క్వాలిటీ ఇన్స్పెక్షన్ మరియు ఎనర్జీ ఆప్టిమైజేషన్ వంటి పరిష్కారాలు ఆర్ఎన్ఐటి ఏఐ యొక్క సామర్థ్యాన్ని చూపుతున్నాయి. ఆర్ఎన్ఐటి ఏఐ, 2023లో ఆటోపాల్ ఇండస్ట్రీస్‌తో వ్యూహాత్మక విలీనం తర్వాత, అంతర్జాతీయ విస్తరణ, మల్టీమోడల్ ఏఐ పెట్టుబడులు, గవర్నెన్స్ మరియు ఎంటర్‌ప్రైజ్ రంగాల్లో ప్రెడిక్టివ్ డెసిషన్ సొల్యూషన్స్ అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది. "ఇన్నోవేషన్ విత్ ఇంటిగ్రిటీ" తత్వంతో, న్యాయం, పారదర్శకత మరియు గోప్యత కాపాడే బాధ్యతాయుత ఏఐ పరిష్కారాలను ఆర్ఎన్ఐటి ప్రపంచ స్థాయిలో ప్రవేశపెట్టడం లక్ష్యం.

# అతిత్వరలో భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం

**ఆచితూచి కేంద్రం అడుగులు!-మేము దీర్ఘకాలిక దృక్పథంతో వాణిజ్య ఒప్పందాలు-వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ ప్రకటన**

భారత్, అమెరికాల ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ముగింపుదశకు 'చాలా దగ్గరగా' ఉన్నాయని శుక్రవారం ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని, ఇవి ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నాయని సదరు అధికారి వెల్లడించారు. ఇండియా, అమెరికాల మధ్య మొదటి దశ వాణిజ్య ఒప్పందం కోసం ఇప్పటి 5 రౌండ్ల చర్చలు పూర్తయిన విషయం తెలిసిందే. మరోవైపు యూఎస్-ఇండియా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం తొందరపడి ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోదని స్పష్టం చేశారు. 'మా తలపై తుపాకీ పెట్టి బెదిరించినా ట్రేడ్ డీల్ చేసుకోమని' తేల్చి చెప్పారు. జర్మనీలో బెర్లిన్ గ్లోబల్ డైలాగ్‌లో మాట్లాడిన పీయూష్ గోయెల్, ప్రస్తుతం భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ), యూఎస్ తో సహ పలుదేశాలు, ప్రాంతాలతో చాలా చురుకుగా వాణిజ్య చర్చలు చేస్తోందని తెలిపారు. "మేము ఈయూతో వాణిజ్య చర్చలు జరుపుతున్నాం. మరోవైపు అమెరికాతోనూ చర్చిస్తున్నాం. కానీ మేము తొందరపడి ఎలాంటి ఒప్పందాలు చేసుకోము. గడువులోగా డీల్ చేసుకోవాలనే ఒత్తిళ్లకు లొంగబోం. మా తలపై తుపాకీ పెట్టి బెదిరించినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోము. దీర్ఘకాలిక దృక్పథంతో మాత్రమే మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటాం." అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ అన్నారు.



భారత్ కొత్త మార్కెట్ల వైపు చూస్తోందని పీయూష్ గోయెల్ తెలిపారు. భారతదేశం దీర్ఘకాలిక, శతకులతో కూడిన న్యాయమైన వాణిజ్య ఒప్పందాన్ని కోరుకుంటుందా? అని అడిగినప్పుడు, పీయూష్ గోయెల్ తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు. "భారతదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం. దాని ఆధారంగానే మా స్నేహితులు ఎవరు అనేది నిర్ణయిస్తాం. అయితే భారత్- ఈయూతో స్నేహం చేయదలని ఎవరో చెబితే మేము ఏమాత్రం ఒప్పుకోమని" అన్నారు. నేను ఆ వాదనను అంగీకరించను. రేపు ఎంకెవరో చెబుతారు. మీరు కెన్యాతో పనిచేయలేరు అని. అది కూడా సరైంది కాదు. ఒక దేశం నుండి ఒక నిర్దిష్ట ఉత్పత్తిని కొనుగోలు చేయాలా, వద్దా అనేది మొత్తం ప్రపంచం సమిష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశం." అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తరువాత నుంచి అమెరికా దానిని ఆపడానికి విఫలయత్నం చేస్తోంది. అందులో భాగంగా రష్యా నుంచి చమురు కొంటున్న చైనా, భారత్ దేశాలపై వాణిజ్య పన్నులు పెంచడం, పెనాల్టీ వేయడం చేస్తోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌కు అధికంగా చేసుకుని భారీగా (50 శాతం మేర) టారిఫ్‌లు పెంచారు. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు ఆపేయాలని భారత్‌పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారు. అయినప్పటికీ భారత్ ఈ బెదిరింపులకు లొంగలేదు. భారత వ్యవసాయదారు, కార్మికులకు నష్టం కలిగించే ఎలాంటి ఒప్పందాలను తాము చేసుకోమని ప్రధాని మోదీ ఇప్పటికే తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**కొత్త మార్కెట్ల వైపు చూస్తున్నాం!**

అధిక సుంకాల భారాన్ని ఎదుర్కోవడం కోసం

> **టోల్‌ప్లాజాల వద్ద మంత్లీ, యాన్యువల్ పాస్ వివరాలతో బోర్డు**
>
> ఢిల్లీ: టోల్ ప్లాజాల వద్ద నెలవారీ, వార్షిక పాస్‌లకు సంబంధించిన వివరాలను ప్రదర్శించనున్నట్లు నేషనల్ హైవే అథారిటీ ప్రకటించింది. వాహనదారుల్లో అవగాహన పెంచడమే, పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద ఈ పాసులకు సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలను ఫీల్డ్ ఆఫీసులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. దీని ద్వారా వినియోగదారులు లోకల్ నెలవారీ, వార్షిక పాసుకు సంబంధించి ఫార్మ్‌లు, దరఖాస్తు విధానం వంటి వివరాలను సులభంగా తెలుసుకునే వీలుంటుంది. ఈ సమాచారాన్ని టోల్ ప్లాజా ప్రవేశ ద్వారాలు, కస్టమర్ సర్వీస్ ప్రాంతాలు, ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లు వంటి స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో సైన్ బోర్డులపై ప్రదర్శించనున్నారు. సైన్ బోర్డులు ఇంగ్లీష్, హిందీతో పాటు స్థానిక భాషలోనూ ఉండనున్నాయి. అన్ని టోల్ ప్లాజాల్లో ఈ బోర్డులను 30 రోజుల్లోపు, పగలు, రాత్రి స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటుచేయాలని ఎన్‌హెచ్ఏఐ ఫీల్డ్ కార్యాలయాలకు ఆదేశించింది.

## ఎన్ఎస్ఈ నాలుగు కొత్త యాప్‌లు పెట్టుబడి సౌకర్యాలు ప్రవేశపెట్టింది

భారత జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఈ దీపావళి సందర్భంగా పెట్టుబడిదారులు, ట్రేడింగ్ సభ్యులు మరియు కంపెనీలకు సులభతరం చేయడానికి నాలుగు కొత్త డిజిటల్ పరిష్కారాలు మరియు ఎన్ఎస్ఈ ఎమ్ఎఫ్ ఇన్వెస్ట్ మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫామ్‌లో పలు మెరుగుదలలను ప్రకటించింది. ఈ చర్యలు ఆర్థిక మార్కెట్లలో పారదర్శకత, అందుబాటు మరియు సమగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టబడ్డాయి. కొత్త పరిష్కారాల్లో పెట్టుబడిదారుల యాప్, వాట్సాప్ చాట్‌బాట్, సభ్యుల యాప్, మరియు కంపెనీల కోసం ఎన్ఎస్ఈ యాప్ ఉన్నాయి. పెట్టుబడిదారుల యాప్ ద్వారా వ్యక్తులు తమ పోర్ట్‌ఫోలియోను సులభంగా ట్రాక్ చేయవచ్చు మరియు ఇది 13 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా మార్కెట్ అప్‌డేట్లు, ధర వివరాలు తక్షణమే పొందవచ్చు. సభ్యుల యాప్ అనుసరణా ప్రక్రియను సులభతరం చేస్తూ, రియల్ టైమ్ సమాచారం, సర్క్యులర్లు, మరియు గణాంకాలను అందిస్తుంది. కంపెనీల యాప్ ద్వారా లిస్టెడ్ సంస్థలు తమ ఫైలింగ్‌లు, కంప్లయన్స్ క్యాలెండర్ మరియు స్థితి పనితీరును పరిశీలించవచ్చు. ఎన్ఎస్ఈ ఎమ్ఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫామ్‌లో ఆర్డరింగ్ సౌకర్యం, ఫోలియో ఆటో సింకరణ, మరియు మద్యవర్తి కోడ్ మ్యాపింగ్ వంటి సదుపాయాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఒకే సెషన్‌లో 10 వరకు ఆర్డర్లు ఇవ్వగలగడం, డేటా తప్పిదాలను తగ్గించడం వంటి సౌకర్యాలతో పెట్టుబడిదారుల అనుభవం మెరుగుపడుతుంది. వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా ఇప్పటివరకు 16 ముఖ్యమైన మెరుగుదలలు చేసిన ఎన్ఎస్ఈ, సాంకేతిక ఆవిష్కరణల దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

## భారత ఇంజనీర్లకు కొత్త దిశ తెలిపిన స్వయంప్రతిపత్తి భారత్ నిర్మాణం



సేల్స్‌ఫోర్స్ సౌత్ ఆసియా అధ్యక్షురాలు మరియు సీఈఓ, అరుంధతి భట్టాచార్య భారత ఇంజనీర్లకు కొత్త పిలుపునిచ్చారు. ఆమె అభిప్రాయం ప్రకారం, ప్రపంచ సాంకేతిక రంగంలో వెన్నెముకలుగా నిలిచిన భారత ఇంజనీర్లు ఇప్పుడు "కోడ్ రాసే వారు" నుండి "ఏ కోడ్ రాయాలో నిర్ణయించే" ఆలోచనాత్మక నాయకులుగా మారాలి. ఏజెంట్ ఏఐ %-% స్వయంప్రతిపత్తి వ్యవస్థల %-% ఆవిర్భావంతో అమలు స్థాయి పనులు ఆటోమేషన్ ద్వారా సాధ్యమవుతున్నాయి. ఇది బెదిరింపు కాదు, ఒక ప్రమోషన్ అని ఆమె పేర్కొన్నారు. అరుంధతి గారు వివరించినట్లు, ఏజెంటిక్ ఏఐ తయారీ, ఆర్థిక సేవలు, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. తయారీ రంగంలో స్వయంచాలక పర్యవేక్షణ, రియల్ టైమ్ రీషెడ్యూలింగ్ ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చు. గ్రామీణ రైతులకు ఆర్థిక ఏఐ ఏజెంట్లు పంట, రుణం, బీమా, మార్కెట్ చర్యల వరకు సహాయం చేస్తాయి. ఆరోగ్యరంగంలో ఆశా వర్కర్లు ఏఐ ఆధారిత డయాగ్నొస్టిక్ పరికరాలతో గ్రామీణ ప్రాంతాలకు నిపుణుల వైద్య సేవలను తీసుకువెళ్లగలరు. భారతదేశం ముందుకు సాగాలంటే, ఆమె మూడు దిశల్లో కృషి అవసరమని సూచించారు ౹ ఇండియా స్టాక్ వంటి డిజిటల్ మౌలిక వసతులపై నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి మరియు నైతిక పాలనా వ్యవస్థల బలోపేతం. ఏజెంట్ ఏఐ పెరుగుదల భారతకు బుద్ధిమంతమైన, సమానమైన, సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించే అవకాశమని ఆమె పేర్కొన్నారు. "మన తరం ఇంజనీర్ల పిలుపు ౹ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే స్వయంప్రతిపత్తి వ్యవస్థలతో తెలివైన భారతను నిర్మించడం" అని ఆమె సందేశం ఇచ్చారు.

## ఎంఐసీ ఎలక్ట్రానిక్స్‌కు రైల్వే శాఖ ఆమోదం -బలమైన వృద్ధి సంకేతాలు

ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఎస్ఈ: 532850, ఎన్ఎస్ఈ: మైసెల్) రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డిఎస్‌ఓ) నుండి "ఎల్‌హెచ్‌బీ నాసం డబుల్‌డెక్కర్ కోచ్‌ల కోసం రూఫ్ మౌంటెడ్ ఏసీ ప్యాకేజీ యూనిట్‌కు మైక్రోప్రాసెసర్ కంట్రోలర్"కు ఆమోదం పొందింది. ఇది సంస్థకు రైల్వే సాంకేతిక పరికరాల తయారీలో మరో కీలక విజయంగా నిలిచింది. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన రెండవ త్రైమాసికంలో సంస్థ మొత్తం ఆదాయం రూ. 3,841.89 లక్షలుగా నమోదైంది, ఏడాదికాలంలో 38.77 శాతం వృద్ధి సాధించింది. ఈ కాలానికి పన్నుల అనంతర లాభం రూ. 216.80 లక్షలు. అర్ధ సంవత్సర ఫలితాల ప్రకారం (హెచ్ 1ఎఫ్‌వై 26), సంస్థ మొత్తం ఆదాయం రూ. 5,016.97 లక్షలు కాగా, లాభం రూ. 383.50 లక్షలకు చేరింది. ఈ ఫలితాలు సంస్థ ఆర్థిక పరిణతి మరియు కార్యసామర్థ్యాన్ని సూచిస్తున్నాయి. ఇంతేకాకుండా సంస్థ సింగపూర్ కేంద్రంగా ఉన్న టాప్2 పిటి ఇ లిమిటెడ్‌తో అనుగామి ఒప్పందం కుదుర్చుకుంది. దీని లక్ష్యం తైవాన్ నుండి సెమీకండక్టర్ తయారీ భాగస్వామిని గుర్తించడం మరియు నెలకు 25,000%-%30,000 వేఫర్ ఉత్పత్తి సామర్థ్యంతో తయారీని ప్రారంభించడం. అదేవిధంగా, సంస్థ నోవా సెమీ ఎనిజ పిటి లిమిటెడ్‌లో వాటాలు కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. 1988లో స్థాపించబడిన ఎం ఐ సి, ఎల్ఈడీ వీడియో డిస్ప్లేలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, టెలికాం సాఫ్ట్‌వేర్ రంగాలలో అగ్రగామిగా నిలిచి, దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ రంగంలోనూ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది.

## ఎంటర్‌ప్రైజెస్‌లకు ఎఐ-నేటివ్ పరిష్కారాల విస్తరణ



భారతదేశంలోని గురుగ్రామ్‌లో స్థితి యూనిఫైయాప్స్, ఎంటర్‌ప్రైజెస్‌కు ఎఐ-నేటివ్ ఆపరేటింగ్ సిస్టమ్ అందించేందుకు %ఒ%50 మిలియన్ల సిరీస్ బి ఫండింగ్ పొందింది. కొత్త నిధులు కంపెనీని గ్లోబల్ విస్తరణకు, యూరోప్‌లో ఉనికి పెంచడానికి మరియు ప్లాట్‌ఫామ్ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉపయోగించబడతాయి. రాగ్ థామస్ ను చైర్మన్ మరియు సీఈఓగా నియమించింది. ప్రస్తుతానికి, 'పెద్ద ఎంటర్‌ప్రైజెస్‌లు జెనాఐ పై ఎన్నో లక్షల డాలర్లను ఖర్చు చేసినప్పటికీ, ఎక్కువ భాగం విఫలమవుతోంది. యూనిఫైయాప్స్ ఎల్ఎల్ఎమ్-ఆగ్నోస్టిక్ మరియు ఎఐ-నేటివ్ పై, విభిన్న వ్యవస్థలను కలిపి, డేటా, జ్ఞానం మరియు కార్యకలాపాలను సమగ్రంగా అనుసంధానం చేస్తుంది. యూనిఫైయాప్స్ ప్లాట్‌ఫామ్, సేల్స్‌ఫోర్స్, వర్క్‌డే, కార్పొరేట్ ఇంట్రానెట్‌ల నుండి డేటాను ఏకీకృతం చేసి, సరైన ఎఐ మోడల్స్ ఉపయోగించి, ఉద్యోగులు ఇప్పటికే ఉపయోగిస్తున్న టూల్‌లలోకి ఏజెంట్ ను అమలు చేస్తుంది. దీని ద్వారా విభిన్న జెనాఐ పైలట్లు 'పెద్ద వ్యాపార ఫలితాలుగా' మారుతాయి. కంపెనీ ఇప్పటికే హెచ్ఎస్‌బీసీ బ్యాంక్, డ్యుయిష్ టెలికామ్, అబుదాబి %c% దుబాయ్ ప్రభుత్వాలు వంటి సంస్థలతో పనిచేస్తోంది. ఏఐ-నేటివ్ దశలో ఎంటర్‌ప్రైజెస్‌ల ప్రతీ వర్క్‌ఫ్లో, బిజినెస్ ప్రాసెస్‌లను మళ్లీ రూపొందించుకోవచ్చు. యూనిఫైయాప్స్ భారతదేశంలోని టెక్నాలజీ నైపుణ్యాన్ని, నియంత్రణలను, స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ఉపయోగించి, ఏఐ ఆధారిత భవిష్యత్తు నిర్మించడంలో నాయకత్వం వహిస్తోంది.

## సుస్థిర, అగ్రగామి బ్యూటీ ట్యూబ్ పరిష్కారాలు ప్రదర్శన



యూఫ్లెక్స్ సంస్థ సబ్సిడియరీ ఫ్లెక్స్‌ట్యూబ్స్ బ్యూటీ మరియు వ్యక్తిగత సంరక్షణ పరిశ్రమ కోసం ఆధునిక ట్యూబ్ ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రదర్శించనుంది. దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో 2025 అక్టోబర్ 27 నుండి 29 వరకు జరిగే 29వ బ్యూటీవరల్డ్ మిడ్లీఈస్టా ప్రదర్శనలో సంస్థ గ్లోస్ ట్యూబ్, మెటాలికా, మ్యాట్రిక, మ్యాట్ మెటాలికా, డి-మెటలైజ్డ్, ఆక్సికా వంటి ప్రత్యేక ట్యూబ్ శ్రేణులను పరిచయం చేస్తుంది. ఈ ట్యూబులు అందమైన రూపం, పనితీరు మరియు పర్యావరణ అనుకూలతతో సంతులనం కలిగివుంటాయి. సుస్థిర ప్యాకేజింగ్ కోసం క్లాస్టికా (కాగితం ఆధారిత), రెమికా (పునరుపయోగ అనుకూల), గ్రీనికా (చెరుకు ఆధారిత), ఎర్తికా (జీవనమూలిక) వంటి విభిన్న పరిష్కారాలు అందుబాటులో ఉంటాయి. ఫ్లెక్స్‌ట్యూబ్స్ ప్రత్యేక బేర్‌లర్ లామినేట్ (బిబిఎల్) మరియు అల్యూమినియం బేరియర్ లామినేట్ (ఎబిఎల్) ట్యూబ్‌లలో కూడా వస్తుంది. ఇవి ప్లాస్టిక్ ఆధారిత పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి, రీసైక్లింగ్ సౌకర్యాన్ని పెంచడానికి మరియు సస్యులర్ ప్యాకేజీనిను ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి. అంతేగాక, సంస్థ సేమ్ లేని మరియు బలమైన ట్యూబులను చూపిస్తుంది, ఇవి ప్రీమియం రూపం మరియు నమ్మకమైన పనితీరు కల్పిస్తాయి. 360 డిగ్రీ ప్రింటింగ్ సౌకర్యంతో, ట్యూబ్‌పై పూర్తి స్థాయి కస్టమైజేషన్, హై-డెఫినిషన్ గ్రాఫిక్స్ మరియు విభిన్న ఫినిషింగులు పొందవచ్చు. అలాగే, మైక్రో టెక్స్ట్, హిడెన్ టెక్స్ట్, యువి ముద్రణ, హోలోగ్రాఫిక్ అంశాలు వంటి పర్యవేక్షణ విధానాలతో కౌంటర్‌ఫీట్ నిరోధక ప్యాకేజింగ్ పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి. పర్యావరణ హిత, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్యూబ్ డిజైన్ ద్వారా, యూఫ్లెక్స్ ఫ్లెక్స్‌ట్యూబ్స్ బ్యూటీ మరియు కాస్మెటిక్స్ బ్రాండ్లను విభిన్నంగా నిలిపే విలువ కల్పించే పరిష్కారాలను అందిస్తుంది. హాల్ 8, బూత్ B1260ని ప్రదర్శనలో, ఈ ట్యూబ్‌ల పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ, ఉత్పత్తి పనితీరును పెంచుతూ, బ్రాండ్ ఆకర్షణను పెంచుతూ సుస్థిర భవిష్యత్తుకు మద్దతు ఇస్తాయి. ప్రపంచవ్యాప్త సౌందర్య మరియు సౌందర్య సాధనాల బ్రాండ్‌లు పోటీ మార్కెట్‌లో తమను తాము విభిన్నంగా ఉంచుకోవడానికి సహాయపడే విలువ ఆధారిత పరిష్కారాలను అందిస్తున్నాం" అని ఉంది.



"కళ అనేది క్రమశిక్షణ నుండి స్వేచ్ఛ కాదు, క్రమశిక్షణతో కూడిన స్వేచ్ఛ."
జాన్ ఎఫ్. కెన్నెడీ



"మీరు ఊహను ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత ఎక్కువగా ఉంటారు."
మాయా ఏంజెలో



"ప్రతి కళాకారుడు మొదట ఒక ఔత్సాహికుడు."
రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

# అన్ని ఎన్నికల రికార్డులను తుడిచేస్తాం

- నీతీశ్ కుమార్ సారథ్యంలో మరోమారు ఎన్డీఏ సర్కారు ఏర్పాటు ఖాయం
- బీహార్‌లో ఎన్‌డిఏ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్‌చేసి మద్దతు తెలపమన్నప్రధానమంత్రి
- ఆధునిక గాడ్జెట్లు వచ్చాయ్..., ఇక లాంతర్లు అక్కర్లేదంటూ ఆర్‌జేడీపై వ్యాఖ్యలు
- బెయిల్‌పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్న కూటమి మనకెందుకు
- మావోల పీచమణిచేందుకు చేస్తున్న కృషి పలిస్తోంది
- సమస్తిపుర్‌లో కర్పూరీ ఠాకూర్‌కు ప్రధాని నివాళి



పట్నా: బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలోని అన్ని ఎన్నికల రికార్డు బ్రేక్ చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అదే సమయంలో ప్రతిపక్ష ఇండియా కూటమిని బెయిల్పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పట్టుకొని తిరుగుతున్న నేతలే దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వేల కోట్ల స్కాములు చేసి బెయిల్పై బయట తిరుగుతున్న ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు కూడా భారతరత్న కర్పూరీ ఠాకూర్ లాంటి మహనీయుడి బిరుదును పొందాలని తాపత్రయ పడుతున్నారని మోదీ విమర్శించారు. శుక్రవారం బిహార్లోని సమస్తీపూర్లోని జరిగిన ఎన్డీఏ కూటమి ప్రచార ర్యాలీలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేయమని ప్రధానమంత్రి కోరారు. దీంతో అందరూ ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేసి చూపించారు. ప్రజలందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అక్కర్లేదని మోదీ వ్యాఖ్యానించారు. తద్వారా ఆర్జేడీ పార్టీ లాంతరు గుర్తుపై సెటైర్స్ వేశారు.

**బిహారీలపై ఆర్జేడీప్రతీకారాన్ని తీర్చుకుంది**

'2005 అక్టోబరులో జంగిల్ రాజ్ నుంచి బిహార్కు విముక్తి లభించింది. నీతీశ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ సర్కారు ఏర్పాటైంది. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్ – ఆర్జేడీ కూటమి పాలన ఉండేది. నాటి కేంద్ర ప్రభుత్వం నీతీశ్ కుమార్ మార్గంలో చాలా అడ్డంకులను క్రియేట్ చేసింది. అయినప్పటికీ బలమైన సంకల్పంతో నీతీశ్ ముందుకు సాగారు. బిహారీలకు సుపరిపాలన అందించారు. నీతీశ్ కుమార్కు అనుకూలంగా ఓట్లు వేశారనే అక్కసుతో, నాటి కేంద్ర సర్కారులో ఉన్న ఆర్జేడీ పార్టీ బిహారీలపై ప్రతీకారాన్ని తీర్చుకుంది. బిహార్లోని నీతీశ్ కుమార్ సర్కారుకు ఏదైనా సాయం చేస్తే, కేంద్ర సర్కారుకు మద్దతును ఉపసంహరించుకుంటాం అని చెబుతూ కాంగ్రెస్ను కూడా ఆర్జేడీ బ్లాక్ మెయిల్ చేసింది' అని ప్రధాని మోదీ మండిపడ్డారు."2014లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చాక బిహార్లో అభివృద్ధి పనుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. విద్యుత్ సరఫరా చాలా మెరుగుపడింది. సరిపడా విద్యుత్ ఉంటే పరిశ్రమలు, వ్యాపారం పెరిగి నిరుద్యోగులకు అవకాశాలు వస్తాయి. బిహార్లోని ప్రతి రంగంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆస్పత్రులు, పాఠశాలలు నిర్మిస్తున్నారు. కొత్త రైల్వే మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటన్నింటికి ప్రధాన కారణం బిహార్లో సుస్థిర ప్రభుత్వం ఉండడం. స్థిరమైన ప్రభుత్వాలు ఉన్నప్పుడే అభివృద్ధి పుంజుకుంటుంది. బిహార్లో టెక్నాలజీ, స్టార్టప్ హబ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. బిహార్ యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం తగ్గుతుంది. అయోధ్యలో రామమందిరం నిర్మించాం. శత్రువులపై ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. నక్సలిజం అంతం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ఇదంతా మీరు వేసిన ఒక్క ఓటుతోనే సాధ్యం. ఆ ఓటుతోనే ఇవన్నీ చేయగలిగాం." అని నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి అన్నారు.

**త్వరలోనే మావోయిజం నుంచి భారత్కు విముక్తి**

'మేం గత 11 ఏళ్లలో బిహార్కు ఆర్థిక సహాయాన్ని, బడ్జెట్ కేటాయింపులను మూడు రెట్లు పెంచాం. ప్రస్తుతం రాష్ట్రంలో పండే మఖానా విదేశాలకు ఎగుమతి అవుతోంది. బిహార్కు భారీ పెట్టుబడులు వస్తున్నాయి. భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో స్టార్టప్లు ఏర్పాటవుతాయి. ప్రభుత్వం కేటాయించే ప్రతీ రూపాయిలో 15 పైసలే పేదలకు చేరుతున్నాయని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఒకసారి చెప్పారు. అప్పట్లో దారిమళ్లిన ప్రభుత్వ నిధులన్నీ రక్తపు పంజాలోకి వెళ్లేవి. కాంగ్రెస్, ఆర్జేడీ లాంటి పార్టీల పాలనలోనే అలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్జేడీ హయాంలోనే రాష్ట్రంలోని 18 జిల్లాల్లో మావోయిస్టులు బలపడ్డారు. ఫలితంగా వందలాది మంది హత్యలు జరిగాయి. అప్పట్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చేందుకు భయపడేవారు. మేం 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చాక మావోయిజం వెన్ను విరిచాం. త్వరలోనే మావోయిజం నుంచి భారత్కు విముక్తి లభిస్తుంది. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు."అనేక దశాబ్దాలుగా దేశంలో, బిహార్లోని ప్రజలను నక్సలిజం ఇబ్బందులకు గురి చేసింది. మావోయిస్టుల సాయంతో ఎన్నికల్లో గెలిచారు. బిహార్ అభివృద్ధిని అడ్డుకోవడ నక్సలిజం కీలక పాత్ర పోషించింది.





పాఠశాలలు, కాలేజీలు, ఆస్పత్రులు తెరిచేందుకు నక్సలైట్లు అనుమతించలేదు. అప్పటికే ఉన్న వాటిని సైతం కూల్చివేశారు. పరిశ్రమలు వచ్చేందుకు అనుమతించలేదు. ఇలాంటి పరిస్థితుల నుంచి బిహార్ను బయటకు తెచ్చేందుకు చాలా కష్టపడుతున్నాం. 2014 నుంచి తీవ్రంగా శ్రమిస్తున్నాం. బిహార్ను జంగిల్ రాజ్ అంధకారం నుంచి ఎన్డీఏ బయటకు తెచ్చి అభివృద్ధి చేసింది. నక్సలిజాన్ని అంతం చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. బిహార్ యువత భవిష్యత్తు కాపాడడం మా కర్తవ్యం. దాని కోసం మేము చాలా పట్టుదలతో పనిచేస్తున్నాం." అని నరేంద్ర మోదీ అన్నారు.

**వాటికే అత్యంత ప్రాధాన్యత** : 'పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, ఈబీసీలకు మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. జనరల్ కేటగిరీలోని పేదలకూ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే కీలకమైన నిర్ణయాన్ని మా ప్రభుత్వమే తీసుకుంది. మరో పదేళ్ల పాటు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పొడిగించింది కూడా మా ప్రభుత్వమే. పేదల కోసం దేశంలో మేం కొత్త ఉపాధి అవకాశాలను క్రియేట్ చేశాం' అని ప్రధాని మోదీ చెప్పారు. బిహార్లో మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే మహిళ సాధికారతలో కొత్త యుగం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జంగిల్ రాజ్లో మహిళలను నాలుగు గోడల మధ్యలో ఉంచారని ఆరోపించారు. అందుకే వారిని అధికారం నుంచి దూరంగా ఉంచడం చాలా ముఖ్యమని అన్నారు. తమ పాలనలో కోటి మందికి పైగా మహిళలు రూ. 10వేలు అందుకుని వ్యాపారాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇంకా అందుకోని మహిళల పేర్లు తీసుకుని వారితో చర్చించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నవంబర్ 14న ప్రభుత్వం వచ్చాక వారందరికీ ఇస్తామని హామీ ఇవ్వాలని తెలిపారు.

## ఫ్రాన్స్‌లోని మరో మ్యూజియంలో దోపిడీ..!



లావ్రే: ఫ్రాన్స్లో ప్రఖ్యాత లావ్రే మ్యూజియం లో చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్కు గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే ఫ్రాన్స్లో మరో మ్యూజియంలో దోపిడీ జరిగింది. ఈ ఘటనలో 2వేల బంగారు, వెండి నాణేలు అపహరణకు గురయ్యాయి.ది మైసన్ డెస్ లుమైరేస్ అనే మ్యూజియంలో దోపిడీ జరిగింది. లావ్రే మ్యూజియంలో చోరీ జరిగిన కొన్ని గంటల్లోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం మ్యూజియం సిబ్బంది తలుపులు తెరిచేసరికి.. అక్కడ ప్రదర్శన అద్దాలు పగిలిఉండటాన్ని గుర్తించారు. దీంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. అపహరణకు గురైన 2,000 వెండి, బంగారం నాణేలను 2011లో ప్రస్తుత మ్యూజియం ఉన్న భవనం పునరుద్ధరణ సమయంలో కనుగొన్నారు. అవి 1790, 1840 మధ్య నాటివని స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఇక, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మోనాలిసా ) అసలు చిత్రం ఉన్న లావ్రే మ్యూజియంలో ఆదివారం చోరీ జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడ దొంగిలించిన నగల విలువ దాదాపు రూ.895 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మ్యూజియంలో నిఘా కెమెరా పనితీరు సరిగ్గా లేదని డైరెక్టర్ లారెన్స్ డెస్ కార్స్ అంగీకరించారు. ఈ దోపిడీకి పాల్పడింది ఎవరనేది ఇప్పటివరకు తెలియలేదు. అయితే, కరుడుగట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ పని అయి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు.

# హెచ్-1బీ వీసాల వల్లే

**అమెరికన్ల వేతనాలు తగ్గుతున్నాయ్**

**వైట్ హౌస్ ప్రకటన**




వాషింగ్టన్ : హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.. కోర్టుల్లో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందించారు. ఈ హెచ్-1బీ వీసా వ్యవస్థల్లో మోసాలు జరుగుతున్నాయన్నారు.'ఈ వ్యాజ్యాలపై కోర్టులో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం. అమెరికన్ కార్మికులకు అవకాశాలు అందడంతో పాటు వీసా వ్యవస్థను బలోపేతం చేయడమే అధ్యక్షుడు ట్రంప్ తొలి ప్రాధాన్యం. చాలాకాలంగా హెచ్-1బీ వీసా వ్యవస్థ మోసాలతో నిండి ఉంది. అది అమెరికన్ల వేతనాలను తగ్గించింది. కాబట్టి ట్రంప్ ఈ వ్యవస్థను మెరుగుపరచాలనుకుంటున్నారు. ఈ చర్యలు చట్టబద్ధమైనవి. దీనిపై కోర్టులో పోరాడేందుకు సిద్ధం' అని ఆమె పేర్కొన్నారు. హెచ్-1బీపై ట్రంప్ నిర్ణయాన్ని అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం కాంగ్రెస్ తీసుకొచ్చిన సంక్లిష్టమైన వీసా వ్యవస్థను ఇది దెబ్బతీస్తోందని ఆ గ్రూప్ ఆందోళన వ్యక్తంచేసింది. హెచ్-1బీపై ఆధారపడిన వ్యాపారులపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోందని తన వ్యాజ్యంలో వాదించింది. ఇక పలు ఉద్యోగ సంఘాలు కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అధ్యక్షుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ఆయనకు లేఖ కూడా రాశారు. ట్రంప్ నిర్ణయం యూఎస్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నైపుణ్యం కలిగిన వలసదారులను కోల్పోవాల్సి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

# ఆర్థర్ రోడ్ జైలుకు ఆర్థిక మోసగాడు మెహుల్ చోక్సీ

- బ్యారక్ నంబర్ 12లో విచారణ- భారత్ సన్నాహాలు!
- ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులో మెహుల్ చోక్సీ విచారణ
- బ్యారక్ నంబర్ 12లో ప్రత్యేక ఏర్పాట్లు- భారీ భద్రత నడుమ దర్యాప్తు
- త్వరలోనే బెల్జియం నుంచి భారత్‌కు తీసుకువచ్చే అవకాశం



న్యూఢిల్లీ : పరారీలో ఉన్న ఆర్థిక మోసగాడు, రూ.13,850 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ నిందితుడు 66 ఏళ్ల మెహుల్ చోక్సీపై పెద్ద అప్డేట్ వచ్చింది. త్వరలో బెల్జియం నుంచి భారత్కు ఆయన్ను తీసుకురాగానే ఎక్కడ విచారిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది. ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులో ఆయన్ను ఉంచుతారని తెలిసింది. ఆ జైలులోని వసతులు, సౌకర్యాలకు సంబంధించిన ఫొటోలను ఇప్పటికే బెల్జియంలోని యాంట్వెర్ప్ నగర కోర్టుకు భారత్ సమర్పించినట్లు సమాచారం. పూర్తి భద్రత నడుమ, మానవ హక్కులకు భంగం కలగని రీతిలో చోక్సీని విచారిస్తామని కోర్టుకు భారత సర్కారు తెలిపింది. బెల్జియం కోర్టుకు భారత ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం మెహుల్ చోక్సీని ముంబయి ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నంబర్ 12లో ఉంచుతారు. ఈ జైలులోని ఏ జనరల్ బ్యారక్లోనూ ఆయన్ను ఉంచరు. బ్యారక్ నంబర్ 12లో మంచి వెంటిలేషన్ ఉంటుంది. ఆ బ్యారక్కు పూర్తి భద్రతను కల్పించి, నిత్యం మానిటరింగ్ చేస్తారు. ఈ బ్యారక్లో 2 సెల్స్, ఒక టాయిలెట్ ఉన్నాయి.

**గతవారమే భారత్కు లైన్‌క్లియర్** : మెహుల్ చోక్సీని భారత్కు అప్పగించే ప్రతిపాదనకు బెల్జియంలోని యాంట్వెర్ప్ నగర కోర్టు గత శుక్రవారమే(అక్టోబరు 17న) ఆమోదముద్ర వేసింది. భారత్పై మెహుల్ చోక్సీ చేసిన కిడ్నాప్ అభియోగాలను సైతం కోర్టు తోసిపుచ్చింది. యాంట్వెర్ప్ నగర కోర్టు ఆదేశాలపై బెల్జియం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు చోక్సీకి ఈనెల 31 వరకు అవకాశం ఉంది. అప్పటిలోగా ఏం జరుగుతుంది? చోక్సీ ఏం చేస్తాడు? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**భారత జైళ్లు అధ్వానం అంటూ పిటి** : భారత్ నుంచి పరారై విదేశాల్లో ఉంటున్న ఆర్థిక మోసగాడు మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలంటూ 2018లో ఇంటర్ పోల్కు సీబీఐ రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది. ఆ సమయంలో ఇంటర్ పోల్లో చోక్సీ ఓ పిటిషన్ దాఖలు చేశాడు. భారత జైళ్లు అధ్వానంగా ఉంటాయని, అక్కడ మానవ హక్కుల అమలు సరిగ్గా జరగదని అందులో ఆరోపించాడు. ఒకవేళ మెహుల్ చోక్సీని తమకు అప్పగిస్తే, జైలులో ఏకాంతంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్ల నడుమ అతడిని ఉంచుతామని ఇంటర్ పోల్కు భారత్ హామీ ఇచ్చింది. చోక్సీ హక్కులకు భంగం కలగకుండా దర్యాప్తు చేస్తామని భరోసా ఇచ్చింది.

**'భారత్ నుంచి ఆంటిగ్వాకు చోక్సీ పరార్'** : మెహుల్ చోక్సీ 2018 జనవరి 2న భారత్ నుంచి పారిపోయాడు. తొలుత అతడు ఆంటిగ్వా అండ్ బార్బుడా దేశంలో ఆశ్రయం పొందాడు. అక్కడ ఉండగా 2021 మే నెలలో హనీట్రాపింగ్ ద్వారా భారత ఏజెంట్లు తనను కిడ్నాప్ చేసి బలవంతంగా డొమినికా దేశానికి తరలించారని మెహుల్ చోక్సీ ఆరోపించారు. వాస్తవానికి ఆయనే ఆంటిగ్వా నుంచి డొమినికాకు పారిపోయినట్లు సమాచారం.

**'డొమినికాలో 51 రోజులు జైలులో'** : అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించారనే అభియోగాలతో డొమినికా పోలీసులు 2021 మే 23న చోక్సీని అరెస్టు చేశారు. 51 రోజుల పాటు డొమినికా దేశ జైలులో ఆయన ఉన్నాడు. అనంతరం వైద్య చికిత్సలు చేయించుకోవాల్సి ఉందంటూ ఆంటిగ్వాకు చోక్సీ తిరిగి వెళ్లారు. ఆ తర్వాత ఆయనపై ఉన్న కేసును డొమినికా దేశ కోర్టు కొట్టివేసింది. 2022 జూన్లో కిడ్నాప్ ఆరోపణలతో భారత ప్రభుత్వం, భారత ఏజెంట్లపై ఆంటిగ్వాలో మెహుల్ చోక్సీ కేసులు పెట్టారు. ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని భారత సర్కారు అప్పట్లోనే అక్కడి కోర్టుకు వివరణ ఇచ్చింది.

**బెల్జియం మీదుగా స్విట్జర్లాండ్కు పారిపోయే యత్నం** : ఆంటిగ్వా నుంచి చోక్సీని స్వదేశానికి తీసుకొచ్చే యత్నాలను భారత సర్కారు వేగవంతం చేసింది. ఈ విషయం తెలియడంతో బెల్జియం మీదుగా స్విట్జర్లాండ్కు పారిపోవాలని ఆయన భావించారు. దీనిపై భారత నిఘా వర్గాలకు పక్కా సమాచారం అందింది. ఈ వివరాలను బెల్జియం పోలీసులకు భారత్ చేరవేసింది. చోక్సీ ఉంటున్నాడని తెలిపింది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 14న బెల్జియం పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.

## ఉగ్ర నిరోధక చట్టాలను పాక్‌దుర్వినియోగం

**ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్**



బలోచ్: ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్లిస్టో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని.. ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ.. ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. పాక్ తన వాచ్లిస్టో పలువురు మహిళా బలోచ్ కార్యకర్తల పేర్లను కూడా చేర్చి.. తన హద్దులను దాటిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల వారు కఠినమైన పర్యవేక్షణ, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి బ్యాంకు ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతాయని పేర్కొంది. బలోచ్ ఉద్యమకారులకు వ్యతిరేకంగా పాక్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం కూడా వారికి లేకుండా ఉండేందుకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉపయోగిస్తోందని తెలిపింది. పాక్ చేస్తున్న ఇటువంటి కుట్రలను అడ్డుకోవాలంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా ఆ దేశం ఉగ్రవాద నిరోధక చట్టాలను సవరించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది.బలోచిస్థాన్ ప్రాంతాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం కోసం బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడింది. పాక్లోని అత్యధిక ఖనిజ నిల్వలున్న ప్రావిన్సా బలోచిస్థాన్ను పేర్కొంటారు. ఇక్కడ చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక దేశం కోసం బలోచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

## ఆర్జేడీతో చేతులు కలపడంనా పొరపాటే

- ప్రధాని ర్యాలీలో నీతీశ్ కీలక వ్యాఖ్యలు
- సమస్తిపుర్ జిల్లాలో విపక్ష పార్టీపై ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ విమర్శలు



పట్నా: ఇండియా కూటమితో పొత్తు పెట్టుకోవడం తాను చేసిన అతి పెద్ద పొరపాటని, ఆలస్యంగా ఆ తప్పును గ్రహించానని బిహార్ సీఎం నీతీశ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సమస్తపుర్లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోదీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీపై తీవ్రమైనన విమర్శలు గుప్పించారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న ఉదార సహాయంతో బిహార్ పురోగతి సాధిస్తోందని నీతీశ్ ఉద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎన్డీఏకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. 1997లో దాణా కుంభకోణం కేసుల్లో సీబీఐ ఛార్జిషీట్ తర్వాత సీఎం పదవికి ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ రాజీనామా చేయడం, ఆయన భార్య రబ్రీ దేవి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం గురించి నీతీశ్ ప్రస్తావించారు. రాష్ట్రాన్ని సరియైన దిశలో పాలించక "పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చినప్పుడు, ఆయన భార్యకు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారని" ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ పేరు ఎత్తకుండానే ఆయన్ను విమర్శించారు. "లాలూ ప్రసాద్ తీరును మార్చుకోలేదు. ఒకప్పుడు భార్యను ఆసరాగా చేసుకున్న ఆయన, ఇప్పుడు పిల్లలకు మద్దతు ఇవ్వడంలో బిజీగా ఉన్నాడు" అని నీతీశ్ వ్యాఖ్యానించారు.

**G.PULLA REDDY COLLEGE OF PHARMACY**
(Affiliated to Osmania University& Approved by PCI)
Mehdipatnam, Hyderabad. Ph: 8297511177
**SPOT ADMISSIONS for B.Pharm & Pharm D on 27-10-2025**
Few vacancies are available in B.Pharm & Pharm D for spot admission to be conducted on 27-10-2025 from 10.30 am onwards as per the guidelines of Convener, TGEAPCET (B) - 2025. Interested candidates shall attend along with all original certificates and ready to pay the fee. Tuition & Other fee for B.Pharm Rs.1,03,600/- & for Pharm.D Rs. 86,600/-.
Note: Fee reimbursement is not applicable for spot admissions
- Principal

## రష్యాలో భారీగా పెరిగిన సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు



మాస్కో : రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరగడం గమనార్హం. మధ్య ప్రాచ్యం–చైనా మార్గంలో ఈ ట్యాంకర్ల ఛార్జీలు ఒక్కరోజే 16 శాతం పెరిగినట్లు తెలుస్తోంది.పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతి పెద్ద చమురు కంపెనీలు రాస్నెఫ్ట్, లుకాయిల్లపై ఆంక్షలను విధిస్తున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ బుధవారం ప్రకటించారు. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని ఈ కంపెనీలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో డిమాండ్కు అనుగుణంగా చమురు దిగుమతి కోసం మధ్యప్రాచ్యం వైపు చూస్తున్నట్లు సమాచారం.రష్యాపై ఆంక్షల కొరడా.. 2 అతి పెద్ద చమురు సంస్థలపై అమెరికా నిషేధంఈ పరిణామాలతో మధ్యప్రాచ్యం–చైనా మార్గంలో త్వరలో ముగియనున్న ఫ్రీట్ అగ్రిమెంట్లకు సంబంధించి సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు గురువారం 16శాతం పెరిగినట్లు బాల్టిక్ ఎక్స్ఛేంజ్ డేటా వెల్లడించింది. ట్యాంకర్ల ఛార్జీలు ఈ స్థాయిలోకి రావడం 2023 తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. డిసెంబరు కాంట్రాక్టులకు సంబంధించిన ఛార్జీలు కూడా దాదాపు 13శాతం పెరిగినట్లు తెలుస్తోంది.రష్యా కంపెనీలు, వాటికి అనుబంధంగా పని చేసే డజన్ల కొద్దీ కంపెనీలపైనా ఆంక్షలు అమలవుతాయని అమెరికా స్పష్టం చేసింది. అటు ఈయూ కూడా ఆర్థిక ఆంక్షలు విధించింది. ఇవన్నీ నవంబరు 21వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ డేటా ప్రకారం.. రష్యా ఆగస్టులో ప్రతి రోజు 7.3 మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని ఎగుమతి చేసింది. ప్రపంచ ముడిచమురు, రిఫైన్డ్ ఇంధన వినియోగంలో ఇది దాదాపు 7శాతానికి సమానం కావడం గమనార్హం.

## మైనార్టీ యువతకు " జర్మనీ"లో ఉద్యోగ అవకాశాలు

- ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం
- నవంబర్ 2వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం
- నెలకు రూ.2.60 లక్షలుపైబడి జీతం
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలోని మైనారిటీ యువతకు జర్మనీ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం నేతృత్వంలో కల్పిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి ), ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( ఓ ఎం సి ఏ పి ), ఐ ఈ ఎస్ ల సహకారంతో, జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.రెండు సంవత్సరాల ఐటిఐ లేదా మూడు సంవత్సరాల ఎలక్ట్రిషియన్ ట్రేడ్ విద్యార్హతతో ఉత్తీర్ణత సాధించిన వారు జర్మనీ ఉద్యోగాలకు అర్హులన్నారు.వయో పరిమితి గరిష్టంగా 30 సంవత్సరాలు లోపు ఉన్నవారు,కనీసం రెండేళ్ల సంబంధిత ఎలక్ట్రిషియన్ పనులలో అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**నెలకు 2.60 లక్షలు పైబడిన జీతంతో ఉద్యోగాలు**

జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి భారీగా జీతం ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు.నెలకు 2,600 నుండి 2,700 యూరోలు ( భారత కరెన్సీలో రూ. 2.60 లక్షల నుండి రూ.2.70 లక్షలు) జీతం పొందవచ్చునని అన్నారు.రెండేళ్ల ఒప్పందం మేరకు జర్మనీలో ఉద్యోగాలు చేసుకోవడానికి వీలు ఉందని తెలిపారు.ఒప్పందం ప్రకారం అదనపు పనికి అదనపు జీతం, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు.జర్మనీలో అవసరమయ్యే అక్కడి స్థానిక గుర్తింపు, అనువాద ఖర్చులను యజమాని భరిస్తారని, వసతి,రాక (అరైవల్) సహాయంను అక్కడ యజమాని అందిస్తారని తెలిపారు.జర్మనీలో 6 నెలల ప్రొబేషన్ కాలం పూర్తయిన తర్వాత 1000 యూరోలు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు.

**నవంబర్ నుండిజర్మనీ భాష పై శిక్షణ**

జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అర్హులకు జర్మనీ భాషపై పట్టు సాధించేందుకు వీలుగా ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు మంత్రి ఫరూక్ తెలిపారు. దాదాపు 12 లేదా 14 వారాల పాటు జర్మన్ భాష లోని ఏ-1,ఏ-2 స్థాయిల వరకు క్లాస్ రూమ్ శిక్షణ ను తాత్కాలికంగా రాజమండ్రి లో ఏర్పాటు చేసి రోజుకి 8 గంటలపాటు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు ఖర్చును అభ్యర్థులే భరాయించాల్సి ఉంటుందని వెల్లడించారు.దరఖాస్తు, శిక్షణ కోసం ఫీజు రూ.1.15 లక్షలు ను మూడు వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందన్నారు.విమాన,వీసా తదితర ఛార్జీలు కూడా అభ్యర్థు లు స్వయంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. జర్మనీలో ఉద్యోగాల కోసం నవంబర్ 2వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. చెల్లుబాటు అయ్యే పాస్ పోర్టు, గతంలో పనిచేసిన కంపెనీల నుండి రిలీవింగ్ లెటర్,సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మైనారిటీ అభ్యర్థులందరూ వారి యొక్క బయోడేటా స్కిల్ ఇంటర్నేషనల్ ఏపీ ఎస్ ఎస్ డి సి. ఇన్ కు ఆన్లైన్ ద్వారా పంపించాలని .

## శబరిమల బంగారం వివాదం- అసలు దొంగలు వీరే



తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు తాపడాల కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తాజాగా ఈ కేసులో గణనీయమైన పురోగతిని సాధించింది. బంగారు తాపడాల నుంచి వేరు చేసిన స్వర్ణాన్ని బళ్లారిలోని నగల వ్యాపారి గోవర్ధన్కు విక్రయించినట్లు, ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి తన వాంగ్మూలంలో వెల్లడించాడు.అయితే ఈ విషయంపై విచారణ జరిపించడం కోసం నగల వ్యాపారి గోవర్ధన్ను సిట్ తిరువనంతపురంలోని క్రైమ్ బ్రాంచ్ కార్యాలయానికి పిలిపించింది. ఆ విచారణలో ఉన్నికృష్ణన్ పొట్టి దేవస్థానానికి చెందిన బంగారాన్ని తనకు విక్రయించాడని గోవర్ధన్ అంగీకరించాడు. దీంతో కనిపించకుండా పోయిన దాదాపు 476 గ్రాముల బంగారాన్ని తిరిగి రికవరీ చేయాలని దర్యాప్తు బృందం నిర్ణయించింది. అమ్మిన బంగారాన్ని తిరిగి పొందడానికి సిట్ బృందం, ఉన్నికృష్ణన్ పొట్టిని బెంగళూరుకు తీసుకెళ్లింది.

**బంగారానికి బదులు రాగి అని నమోదు చేసిన అధికారి!**

ఇదిలా ఉండగా ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న దేవస్వం మాజీ పరిపాలన అధికారి బి.మురారి బాబు, 2019లో దేవస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా ఉన్న సమయంలో బంగారానికి బదులు రాగి అని నమోదు చేసినట్లు సిట్ గుర్తించింది. తిరువనంతపురంలోని క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలో సిట్ బృందం .



"మనం నిరంతరం కొండల నుండి దూకి, క్రిందికి వెళ్ళేటప్పుడు మన రెక్కలను అభివృద్ధి చేసుకోవాలి."
- కర్ట్ వోన్నెగట్



"ఆవిష్కరణ, దానిని వినయంగా అంగీకరించాలి, శూన్యం నుండి సృష్టించడంలో కాదు, గందరగోళం నుండి సృష్టిస్తుంది."
- మేరీ షెల్లీ



"సృష్టించాలనే కోరిక మానవ ఆత్మ యొక్క లోతైన కోరిక."
- డైట్రిచ్ బోన్‌హెూఫర్

# దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్‌కు రా

- సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్
- గ్రూప్స్ నోటిఫికేషన్లపై ప్రభుత్వం నిద్ర వీడాలి ఎంపీ, ఆర్ కృష్ణయ్య
- జాబ్ క్యాలెండర్‌పై నిగ్గు తేల్చడానికే... ఏనుగుల రాకేష్ రెడ్డి..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని జలవిహార్ లో నిర్వహించి కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ ఆర్. కృష్ణయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఏనుగుల రాకేష్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ...

ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు. నీకు దమ్ముంటే రేవంత్ రెడ్డి.. పోలీసులు లేకుండా ఒక్కసారికి అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రా బట్టలూడదీసి ఊడగొడుతారు. నీ అసలు రంగు బయటపడ్డది. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు.జాబ్ క్యాలెండర్ లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి 2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్ రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు మాటలు బోగస్ హామీలు బోగస్, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. ఆనాడు కాంగ్రెస్ ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్ కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ను ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె నిరుద్యోగ యువకులే కాంగ్రెస్ ను ఓడించారనే విషయం రాహుల్ కు అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్ ను ఓడించాలె జీవో 29, జీవో 55 పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్యా శాఖ మంత్రి, మున్సిపల్ మంత్రిగా, హెూం మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఫెయిల్ కలెక్షన్ల మంత్రిగా వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హెూం మంత్రి మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్ తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 95శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్ నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. రేవంత్ రెడ్డి 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు. అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్ లో 7వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే. నీ నిజ స్వరూపం బయటపడింది రేవంత్ రెడ్డి వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అని హరీష్ రావు అన్నారు.

**జాబ్ క్యాలెండర్ పై నిగ్గు తేల్చడానికే... ఏనుగుల రాకేష్ రెడ్డి**

బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ లో ఎవరైనా బాకీ ఎగ్గొట్టితే నలుగుట్లకు గుంజుతాం, ఊరిలో బొడ్రాయి దగ్గరికి పిలిచి మాట్లాడతామని, అందుకే ఈ రోజు కాంగ్రెస్ పార్టీని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టి 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ పై నిగ్గు తేల్చడానికి ఈ నిరుద్యోగ బాకీ కార్డ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డును గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని, ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల దగ్గరికి కూడా ఈ బాకీ కార్డు చేర్చడం కోసం కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా కాకితో కబురు పంపినా వాలిపోతుందని, యువతే తెలంగాణ భవిష్యత్ ఆస్తి కాబట్టి వాళ్ళను కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ ముందుతుందని భరోసా ఇచ్చారు. జీవో 46, గ్రూప్ -1, డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో, జీవో 29 ఇలా అంశంలో అయినా నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ పార్టీ అన్ని రకాలుగా అండగా నిలిచిందని అన్నారు.

**గ్రూప్స్ నోటిఫికేషన్ల పై ప్రభుత్వం నిద్ర వీడాలి ఎంపీ,-ఆర్ కృష్ణయ్య**

జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం నిద్రమొద్దు వైఖరి అవలంభిస్తోందని ఎంపీ, ఆర్ కృష్ణయ్య విమర్శించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేయాలని, ఈ నిరుద్యోగ జేఏసీ ఇక్కడితో ఆగిపోవద్దని సూచించారు.

మీ ప్రత్యక్ష పోరాటం నేను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజా ఉద్యమాలతోనే, పోరాటాలతోనే ప్రభుత్వం మెడలు వంచడం సాధ్యం అవుతుందన్నారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ...ఎక్కడ పోరాటాలు జరిగినా ఎర్రజెండా అండగా ఉంటుందని, ఈ నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో విడుదలైన తెలంగామ నిరుద్యోగ బాకీ కార్డ్ ఆవిష్కరణ కేవలం ఆరంభం మాత్రమే, రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి యువత తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని, అందుకే గ్యారంటీ కార్డులు కాస్తా బాకీ కార్డులు అవుతున్నాయని ఎద్దేవా చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 11వేల కోట్లతో హ్యామ్ రోడ్లు

- మొత్తం 32 ప్యాకేజీల్లో 400 రోడ్లు నిర్మిస్తాం
- హ్యామ్ రోడ్ల టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనవచ్చు
- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా 11వేల కోట్లతో హ్యామ్ రోడ్లు నిర్మాస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 32 ప్యాకేజీల్లో 400 రోడ్లు నిర్మిస్తాం.హ్యామ్ రోడ్ల టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనవచ్చునన్నారు. 2026 నూతన సంవత్సరంలో హ్యామ్ రోడ్ల పనులు ప్రారంభం అవుతాయి.బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదు. వచ్చే రెండేళ్లలో దేశానికే రోల్ మోడల్ రోడ్లు తెలంగాణలో నిర్మిస్తాం. అద్దం లాంటి రోడ్లకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలవబోతుంది. మీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిగా మాటిస్తున్న. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో,బిల్లుల చెల్లింపులో ఆర్ అండ్ బి శాఖకు పూర్తి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు. రోడ్ల నిర్మాణం జరిగేటప్పుడు వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేసిన మంత్రి ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించాలి,డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ లాంటివి చేయొద్దని కోరిన మంత్రి నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో ప్రమాదం బారిన పడి.. కన్న తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చవద్దు అని కోరిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట

# రూ.74.43 కోట్ల నిధుల మంజూరు

**కొత్త రహదారులతో పల్లెల ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది : మంత్రి సీతక్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లా సహా పలు జిల్లాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ దఫా మొత్తం రూ.74.43 కోట్ల నిధులతో 32 కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ రహదారులు పల్లె ప్రజల జీవితాల్లో కీలకమైన పాత్ర పోషిస్తాయని, కొత్త రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని పేర్కొన్నారు. పల్లెల మధ్య అనుసంధానం పెరిగి, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించగలరని, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఆమె తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి పల్లె అభివృద్ధి చెందేలా, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రహదారులు, తాగునీరు, విద్యుత్, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలు.. ప్రతి రంగంలో ప్రభుత్వం ప్రజల అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటోంది," అని తెలిపారు.ములుగు జిల్లాలోని గిరిజన ఆదివాసి ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పల్లెలు కూడా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కొత్త రహదారుల నిర్మాణం ద్వారా పల్లెల మధ్య రవాణా సౌకర్యం మాత్రమే కాకుండా పర్యాటక అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. "ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రూ.74.43 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దశకు చేరుతుంది. రహదారులు మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలే మారిపోతాయి. మరింత అభివృద్ధి పల్లెల తలుపు తడుతుంది" అని సీతక్క స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు యుద్ధం

- బీసీల మహా ధర్నా సక్సెస్
- కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు వీ హెచ్. బుర్ర నర్సయ్య, మధూ యాష్కీ
- తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు పోరాటం
- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు శుక్రవారం ప్రకటించారు. బీసీల 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రకటించారు .శుక్రవారం నాడు 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాజీఐఎఎస్ అధికారి టి చిరంజీవులు ,బీసిపిఫ్ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విషారదన్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించారు సభకు మాజీ ఐఎఎస్ చిరంజీవులు అధ్యక్షత వహించగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు వి హనుమంతరావు బుర్ర నర్సయ్య,మధుయాష్కి గౌడ్, మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,బిపి మండల్ మనవడు సూరజ్ మండల్ మరో జాతీయ నేత హరిచంద్ర మండల్ మాజీ ఐపిఎస్ అధికారి పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాజకీయాలలో బడుగులు ప్రవేశించకుండా ప్రజలకు రాజకీయాలను అత్యంత ఖరీదైన ప్రక్రియలుగా మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు అగ్రకులాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంపాదన కేంద్రకృతం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో చిత్తశుద్ధితోటి వ్యవహరించడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని బడ్జెట్లో బీసీల వాటా ఇచ్చే ఒదుకు ముఖ్యమంత్రిని కోరుతాన వీహెచ్ హామీ ఇచ్చారు మాజీ ఎంపీ బుర్ర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు శత్రువులు ఎవరో స్పష్టంగా తెలుసుకొని శత్రువులపై యుద్ధం చేయాలని, బీసీలు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని అని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాలని ఆయన సూచించారు .మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ వ్యతిరేకంగా కోర్ట్ లు బీసీలకు తీర్పులు వ్యతిరేకంగా ఇవ్వడం బాధాకరమని అన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ 9వ షెడ్యూల్ విషయంలో మొదటి నుంచి కట్టుబడి ఉందని ప్రకటించారు. జాతీయ బిసి నేత హరిచంద్ర మండల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడ లేదని దానికి అగ్రకులాల పాలననే ముఖ్య కారణం అని అన్నారు. పోరాటాలు చేసి బీసీలు తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు .సూరజ్ మండల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం మాట్లాడుతూ తెలంగాణలో పోరాటాలు సర్వ సాధారణమని బీసీలు పోరాటాలు చేసి బీసీ సమాజాన్ని మేల్కొలిపి రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ బీసీల పోరాటానికి పూర్తిగా మద్దతు ఇస్తుందని ప్రకటించారు సిపిఐ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని చెప్పారు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడం లేదని విమర్శించారు జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు తమిళనాడులో పెరియార్ ఆదర్శంగా తెలంగాణలో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మధుయాష్ కి మాట్లాడుతూ ఒక నెత్తురు చుక్క రాలకుండా బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ మహారాజ్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు బీసీ రిజర్వేషన్లు నెరవేర్చేందుకు వ్యూహంతో కూడిన రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేస్తామని, విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో నల్పరెడ్డి శాతం రిజర్వేషన్లు సాధిస్తామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నేతలు ఐలి వెంకన్న గౌడ్ దుర్గయ్య గౌడ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూర రాజు కె.వి గౌడ్ చెన్నా శ్రీకాంత్, వేణు, కొండల గౌడ్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కార్యవర్గ సభ్యులు మంగలి పల్లి శంకర్ లతోపాటు పలువురు ఏఐఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం దేవరాజ్ గౌడ్ బీసీ సంఘాల నేతలు బొమ్మ రఘురామ్ నేత రాపోలు జ్ఞానేశ్వర్ ఎర్ర మాద వెంకన్న లింగేష్ యాదవ్ పెద్ది జగదీష్ సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో విద్యార్థుల సమతుల్య జీవనశైలి అభివృద్ధి

- డీఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్, అంతర్జాతీయ స్కేటర్ గర్వ్ అగర్వాల్
- ఘనంగా ప్రారంభమైన డీఆర్ఎస్ ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్రీడలు విద్యార్థుల సమతుల్య జీవనశైలిని అభివృద్ధి చేసుకోవడానికి క్రమశిక్షణ, దృష్టి మరియు వ్యక్తిగత వృద్ధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయని, అవి శారీరక దృఢత్వాన్ని పొందడంలో సహాయపడతాయని, డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్, అంతర్జాతీయ స్కేటర్ గర్వ్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు సీసన్ 4 ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని 69 పాఠశాల విద్యార్థులతోపాటు ప్రభుత్వ జెడ్పి స్కూల్ విద్యార్థులు మొత్తం 1248 పాల్గొన్న ఈ క్రీడా పోటీలను గర్వ్ అగర్వాల్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యత మూలస్తంభంగా ఉన్న నేటి మారుతున్న ప్రపంచంలో క్రీడలు ఒక విద్యార్థికి తిరుగులేని ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు మరియు ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల ఆత్మగౌరవం, సామాజిక నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని, అంతర్జాతీయంగా రాష్ట్ర విద్యార్థులు ప్రాతినిధ్యం వహించడానికి స్కేటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, కరాటే వంటి క్రీడలలో ఆటగాళ్లను నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగంగానే ఇతర ప్రైవేట్ స్కూళ్ల తోపాటు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను కూడా ఈ పోటీలలో పాల్గొనడానికి ఆహ్వానించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, స్పోర్ట్స్ కో- ఆర్డినేటర్ డా. ఎంవి. భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో విదేశీ విద్యార్థులతో దీపావళి సంబరాల్లో కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విదేశీ విద్యార్థులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టూడెంట్స్ అండ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీపావళి పండుగను మీరందరితో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. మానవాళి ఏకతాటిపై నిలిస్తే చీకటిపై వెలుతురు, చెడుపై మంచి విజయం సాధిస్తుందనే అద్భుతమైన సందేశాన్ని దీపావళి ఇస్తుంది. అయోధ్య నుంచి అడిస్ అబాబా వరకు, హైదరాబాద్ నుంచి హనోయ్ వరకు కూడా దీపావళి ఇచ్చే సందేశం ఇదే. శ్రీరాముడు అరణ్యవాసం చేస్తున్న సమయంలో సొంత సైన్యంపై మాత్రమే కాకుండా సుగ్రీవుడి నేతృత్వంలోని వానర సైన్యం, జాంబవంతుడి ఆధ్వర్యంలోని భల్లూక సైన్యం, జటాయువు ఇలా అందరి సహకారం తీసుకుని, స్నేహానికి, రాజనీతిజ్ఞతకు అర్థం చాటారు.



## బీసీ రిజర్వేషన్లపై
# బీజేపీ ఎందుకు మాట్లాడదు?

- సూటిగా ప్రశ్నించిన ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణ చంద్రరావు
- ధర్నాచౌక్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల గురించి బీజేపీ ఎందుకు మాట్లాడదని అఖిలభారత బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీఎస్పీ) జాతీయ సమన్వయకర్త, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు ప్రశ్నించారు. ధర్నాచౌక్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న డిమాండుతో శుక్రవారం ఉదయం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. "బీసీ రిజర్వేషన్లు మీద ఇప్పటివరకు నోరు మెదపని కేసీఆర్ , జూబ్లీ హిల్స్ బీసీ %మీరూ% అభ్యర్థి ని రౌడీషీటర్ గా పేరుపడిన ఎన్నుకోవద్దని చెప్పడానికి టైం దొరికింది. కానీ బీసీ రిజర్వేషన్లపై మాట్లాడడానికి నోరు రాలేదు. 60 సంవత్సరాలు ఏలిన కాంగ్రెస్ కు బీసీలకు న్యాయం చేయలేదు. తర్వాత బీజేపీ వరుసగా మూడోసారి గెలిచేటప్పటికి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లు అయింది. అందుకే ఆ పార్టీకి ఇప్పుడు బీసీలు గుర్తుకొచ్చి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నించారు. మరి ఇప్పుడు బీజేపీ ఏం చేస్తోంది? ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్‌లో చాలా చిన్నచిన్న విషయాల గురించి కూడా మాట్లాడతారు. మరి ఇంత పెద్ద విషయం గురించి ఆయన ఎందుకు ప్రస్తావించరు? అసలు బీసీలకు ఈ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉందా లేదా ఆయనకు తెలుసా? ఆ విషయం తెలిసినా ఆయన ఎందుకు నిద్ర నటిస్తున్నారు? ప్రతి సమస్య మీద హుటాహుటిన పరుగెడతారు. మరి ఈ విషయం మీద ఎందుకు పరుగులు తీయట్లేదు? కావాలనే అలా చేస్తున్నారు. ఈ రోజు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే వాళ్ల ప్రాబల్యం పెరిగితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిస్తే ఈ దేశ సంపద అధికారం భూస్వామ్య కులాల చేతుల్లోంచి జారిపోతుందనే బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదు. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా బీసీలు 42 శాతానికి పైగానే ఉన్నారు. అయినా కూడా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం ఆ మేరకు ఉండడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆ మేరకు వారికి అవకాశాలు కల్పించడం లేదు. సమప్రాధాన్యం రావాలంటే మనకు సమాన అవకాశాలు దక్కాల్సిందే. అందుకోసం బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే. బీజేపీలో వెలమ కమ్మ రెడ్లకు రిజర్వేషన్లు ఇచ్చిన మాదిరిగా ఇవ్వాల్సిందే" అని ఆయన డిమాండ్ చేశారు.

# ఏసీబీలో అవినీతి జాడ్యం

- ఆదాయానికి మించి ఆస్తుల కేసులో చేతివాటం
- బినామీల పేరిట వేధింపులు.. బెదిరింపులు
- దండుకునేందుకు దండు కట్టిన అధికారులు
- అవినీతిలో ఏకమైన ఒకే బ్యాచ్
- వరంగల్ రేంజ్‌లో ఘటన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అవినీతిని అరికట్టే శాఖలోనూ అక్రమార్కులు పాగా వేశారు. ఒకవైపు అవినీతిని అడ్డుకుంటున్నామంటూ మరోవైపు అడ్డంగా దండుకుంటున్నారు. ముఖ్యంగా ఆదాయానికి మించిన కేసులలో సదరు అధికారులు వారి ఆదాయాలను పెంచుకుంటున్నారు. అసెట్స్ కేసులలో బినామీలంటూ వందలాది మందిని విచారణ పేరుతో పిలిపించి వేధింపులకు గురిచేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. బీమామీల ఆస్తులను సీజ్ చేస్తామని సదరు అవినీతి అధికారులు బెంబేలెత్తించి అందిన కాడికి దోచుకుంటున్నారు. ఒక కేసులో ఓ ఏసీబీ అధికారి భారీ అవినీతికి అదే బ్యాచ్‌కు చెందిన మరో ఇద్దరు అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటన వరంగల్ రేంజ్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..వరంగల్ రేంజ్‌లో ఆగస్టు 29 ఓ రెవెన్యూ అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టాడని ఏసీబీ దాడులు నిర్వహించింది. ఈక్రమంలో సదరు అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన అధికారులకు ఆశించినంత ఆస్తులు లభించలేదు. దీంతో ఆ కేసులో బినామీల సునామీ సృష్టించేందుకు అధికారులు పథకం వేశారు. ఇందులో భాగంగా ఆ రెవెన్యూ అధికారి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని వాట్సప్ డేటాను సేకరించారు. అంతటితో ఆగకుండా ఈ కేసులో 50మంది పైచిలుకు వ్యక్తులకు ఏలాంటి నోటీసులు ఇవ్వకుండానే విచారించారు. అయినప్పటికీ అక్రమాస్తుల కేసులో వారికి ఆశించిన ఆస్తులు కనిపించకపోవడంతో అధికారులు బినామీలను బెదిరించి దండుకునే యత్నం చేశారు.

**పథకం ప్రకారం**

వరంగల్ రేంజ్‌లో ఏసీబీకి పట్టుబడిన అధికారి వాట్సప్‌లో హసన్‌పర్తికి చెందిన ఓ 36 గుంటల భూమికి సంబంధించి పత్రాలను అధికారులు గుర్తించారు. అయితే ఆ భూమి క్రయ విక్రయాలతో సదరు నిందితునికి ఏలాంటి సంబంధం లేదని విచారణలో తేలింది. అయితే ఆ భూమికి సంబంధించి హైదరాబాద్ కు చెందిన ఓ యువకుడిని ఏసీబీ అధికారులు విచారణకు పిలిపించారు. ఈ కేసులో నిందితునితో సంబంధాల ఉన్నాయని అతనికి చెందిన 36 గుంటల భూమి సీజ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయాందోళనలకు గురైన యువకుడు తన సమీప బంధువుకు విషయం చేరవేశాడు. ఈ వ్యవహారం నుంచి ఆ యువకుడిని తప్పించేందుకు ఓ డీఎస్పీ స్థాయి అధికారి రంగ ప్రవేశం చేశాడు. అయితే ఈ కేసులో బినామీలను ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు రూ.1 కోటి రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే తొలివిడతగా సెప్టెంబర్ 11న రా త్రి వరంగల్ లో ఓ అధికారికి రూ.20 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ మొత్తాలను అందుకునేందుకు ఏసీబీకి చెందిన అధికారి తన మిత్రుడైన వ రో అధికారితో మంతనాలు జరిపి, ఇందులో భాగంగా తాను ఉంటున్న ప్రాంతాన్ని వాట్సప్ లోకేషన్ షేర్ చేశాడు. వెరసి గత నెల 12న హైదరాబాద్ నగరానికి చెందిన నార్కొటిక్ విభాగంలో పనిచేస్తున్న ఏసీపీ వరంగల్ లో ఉంటున్న ఏసీబీ అధికారికి రూ. 20లక్షలు ముట్టచెప్పాడు. అయితే ఈ కేసులో 15 రోజుల పాటు ఎవరిని ఇబ్బంది పెట్టకుండా వదిలేశారు. మిగిలిన రూ. 70 లక్షలు ముట్టకపోవడంతో తిరిగి ఆ కేసులో బినామీలకు వేధింపులు మొదలయ్యాయి. కాగా ఈకేసులో రూ. 20 లక్షలు చేతులు మారడం, వీరికి సహకరించిన అధికారులంతా ఒకే బ్యాచ్ కావడం కొసమెరుపు. ఒకే బ్యాచ్ వరంగల్ రేంజ్ పరిధిలో ఏసీబీలో పనిచేసే అధికారి, అతని పై అధికారి, లంచ మొత్తాలను చేరవేసిన అధికారి ముగ్గురూ ఒకే బ్యాచ్‌కు చెందిన వారిగా తేలింది. తనతో పాటు పోలీసు శాఖలో అడుగుపెట్టిన అధికారి రూ. 20 లక్షల లంచం ఇచ్చేందుకు మంతనాలు సాగించడంతో సదరు అవినీతి అధికారి అంగీకరించి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. అంతేకాకుండా లంచం మొత్తాలు పుచ్చుకున్న అధికారి సంబంధించి పై అధికారి సైతం అదే బ్యాచ్ కావడంతో ముగ్గురూ కలిసి కూడబలుక్కుని అక్రమానికి తెరతీసినట్లు చర్చసాగుతోంది.

**కేసులోనూ ట్విస్ట్**

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో పట్టుబడిన రెవెన్యూ అధికారి కేసులో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ కేసుకు ముందు ఓ రాజకీయ నాయకుడు అసైన్ ల్యాండ్‌ను తనకు అనుకూలంగా మార్చాలని రెవెన్యూ అధికారిని కోరినట్లు సమాచారం. అయితే అందుకు ఆ అధికారి అంగీకరించకపోవడంతో ఆగ్రహించిన నేత ఏసీబీని ఆయుధంగా చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా రెవెన్యూ అధికారి ఇంట్లో సోదాలు చేపట్టిన అధికారులకు ఒక్క రూపాయ కూడా నగదు లభించలేదు. అంతేకాకుండా తన సోదరుడు, తల్లి దండ్రులు కష్టపడి సంపాదించుకున్న మొత్తాలను సైతం నిందితుని ఖాతాలో వేసినట్లు తెలుస్తోంది. ఏసీబీ పట్టుకున్న అధికారి రూ. 1.15 కోట్లతో ఇంటిని బ్యాంక్ రుణం తీసుకుని కొనుగోలు చేశాడు. ఇందులో రూ. 83 లక్షలు ఇంకా బ్యాంక్‌కు బకాయి ఉన్నారు, అయినప్పటికీ విచారణాధికారులు వాటిని కేసులో పొందు పర్చకుండా రూ.1.15 కోట్ల ఇంటిని అక్రమంగా ఆర్జించినట్లు చూపించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. అయితే ఈ కేసులో బినామీల సంఖ్య పెంచి కేసుకు బలం చేకూర్చడంలో సదరు అధికారులు అవినీతి బాట పట్టడం విశేషం.

# హెచ్‌ఎండీఏ, తెలంగాణ రెరా దూకుడు

- హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త దశ
- "మైకాసా" విల్లా ప్రాజెక్టు జోష్
- ఒక్కో విల్లా 30 రోజుల్లో పూర్తి చేస్తాం
- చైర్మన్ బొల్లినేని శీనయ్య వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లో నూతన గృహ నిర్మాణాలకు తెర లేస్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), ప్రభుత్వ తెలంగాణ రెరా సంస్థలు అనుమతులను వేగవంతంగా ఇస్తున్నాయి. దీంతో రాజధాని హైదరాబాద్ వ్యాప్తంగా గృహ నిర్మాణం ఊపందుకుంటోంది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ సంస్థ షాంగ్రిలా ఇన్‌ఫ్రాకాన్ ఇండియా తాజాగా "బొల్లినేని'స్ మైకాసా ను ఇస్నాపూర్ పటాన్‌చెరువు సమీపంలో ముంబై హైవే పక్కన నిర్మించనున్నట్లు షాంగ్రిలా ఇన్‌ఫ్రాకాన్ వ్యవస్థాపకుడు చైర్మన్ బొల్లినేని శీనయ్య ప్రకటించారు. మైకాసా ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమం హైదరాబాద్‌లో శుక్రవారం జరగగా ప్రముఖ అతిథులుగా ఎన్.ఎం. వినయ్ (వెంచర్ క్యాపిటలిస్ట్), హేమలతా రెడ్డి (మిసెస్ యూనివర్స్ గ్లోబల్ క్వీన్ 2025), మేడమ్ సనా (కో-ఫౌండర్, బ్రూటిఫుల్ కాఫీ ఇండియా), స్రితేజ్ (సినీ నటుడు),లక్కీ వర్మ (నటి, ఇన్‌ఫ్లుయెన్సర్, యాంకర్) సుధా జైన్ (సోషలైట్) పాల్గొన్నారు. "మైకాసా" ప్రాజెక్ట్ ఒక హెచ్ఎండీఏ, రెరా ఆమోదిత ప్రాజెక్ట్ అని ఇందులో మొత్తం 391 విల్లాలు ఉండగా, ఇవన్నీ కేవలం 18 నెలల వ్యవధిలో నిర్మిస్తామని బొల్లినేని శీనయ్య అన్నారు. తద్వారా మైకాసా ప్రాజెక్ట్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తూ, నాణ్యత మరియు వేగం కలయికతో విల్లా నిర్మాణానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తోందని బొల్లినేని శీనయ్య తెలిపారు.

# కాళరాత్రిలో మృత్యు పయనం



20 మంది అగ్నికి ఆహుతి... 19 మంది క్షతగాత్రులు - బైక్ ఢీకొనటమే ఘటనకు కారణమంటున్న సాక్షులు

ఘటనా స్థలాన్ని సందర్శించిన ఏపీ మంత్రులు - దుర్ఘటనపై ఏపీ సిఎం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష - కర్నాటక, తెలంగాణ మంత్రులతో సమన్వయం చేసుకుంటున్నామన్న హెూంమంత్రి అనిత - బాధితులకు నష్టపరిహారం ప్రకటించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

**ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు (కావేరి ట్రావెల్స్)ను కర్నూలు శివారులోని చిన్నటేకూరులో హైవే 44పై బైక్ ఢీకొట్టింది. తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడంతో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తం వ్యాపించాయి. చూస్తుండగానే బస్సు అగ్నికి ఆహుతైంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 44 మంది ఉండగా, 19 మంది సజీవ దహనమయ్యారు. మృతిచెందిన వారిలో ఆరుగురు తెలంగాణ వాసులున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కర్నూలు శివారులోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఇప్పటి వరకు 20 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారి మృతదేహాల వెలికితీత ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో మొత్తం 23 మంది ప్రయాణికులు క్షేమంగా ప్రాణాలతో బయటపడ్డారు. అయితే, ఇంకా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

బస్సు ప్రమాదానికి గురైన సమయంలో.. స్థానికులు వెంటనే స్పందించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరగ్గానే అటుగా వెళ్తున్న ఓ మహిళ.. వీడియో తీసి, పోలీసులకు సమాచారం అందించినట్లు సమాచారం. వీడియో పోలీసులకు షేర్ చేయడంతో.. వారు ప్రమాద తీవ్రతను గుర్తించి.. వెంటనే అన్ని విభాగాలనూ అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే అదే మార్గంలో వెళ్తున్న ఓ వ్యక్తి.. గాయపడిన ఓ వ్యక్తిని తన కారులో ఎక్కించుకుని సమీప ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది

### ప్రమాద వివరాలు

బస్సు పటాన్ చెరులో రాత్రి 9.30 గంటల సమయంలో బయలుదేరి, హైదరాబాద్‌లోని వివిధ స్టాపుల్లో ప్రయాణికులను ఎక్కించుకుని బెంగళూరుకు బయలుదేరింది. చిన్నటేకూరు వద్ద బస్సు కింద ఒక ద్విచక్ర వాహనం చిక్కుకుపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా వ్యాపించిన మంటల ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం సమయంలో బస్సులో 42 మంది ప్రయాణిస్తున్నారని, కేవలం 12 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడగలిగారని స్థానికులు చెబుతున్నారు. బస్సులో చిక్కుకున్న ప్రయాణికులు మంటల్లో కాలిపోయినట్లు తెలుస్తోంది.

### సంచలన విషయాలు వెలుగులోకి

ఈ ఘోర ప్రమాదానికి కారణమైన 'వేమూరి కావేరీ' ట్రావెల్స్ బస్సుపై పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా బస్సును నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ఫిట్‌నెస్ వాలిడిటీ ఈ ఏడాది మార్చి 31వ తేదీతోనే ముగిసింది. అంతేకాక ఈ బస్సు ఇన్సూరెన్స్, పొల్యూషన్ వాలిడిటీ గత ఏడాది ఏప్రిల్ నెలలోనే ముగిశాయి. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ గడువు ముగిసిన బస్సును నడపడం, అతివేగం కారణంగానే ఈ ఘోరం జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారు.

### ప్రయాణీకుల ఫోన్లు స్విచ్ఛాఫ్

ఈ బస్సులో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు ఎక్కారు. కూకట్‌పల్లి నుంచి ఏడుగురు ఎక్కగా, వారిలో హర్ష, రామిరెడ్డి, సూర్య ప్రాణాలతో బయటపడ్డారు. ధాత్రి, చందన, మంగా, అమృత్ కుమార్ అనే ప్రయాణికుల ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయి. సూరారం నుంచి ఎక్కిన గుణ సాయి క్షేమంగా ఉన్నారు. బహదూర్‌పల్లిలో బస్సు ఎక్కిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా బయటపడగా, అదే ప్రాంతానికి చెందిన ప్రశాంత్ ఫోన్ కలవడం లేదు. గండిమైసమ్మ చౌరస్తా వద్ద ఎక్కిన సత్యనారాయణ, చింతల్‌లో ఎక్కిన వేణు గుండాల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ వారి ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు



### తెలంగాణ సర్కార్ 5 లక్షల పరిహారం

పాలెం' ప్రమాదం రిపీట్..ఈ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తెలంగాణ సర్కార్ రూ.5 లక్షలు, అదేవిధంగా క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించినట్లుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు

### చనిపోయిన వారు వీరే..

ఎం.సత్యనారాయణ – సత్తుపల్లి, ఖమ్మం జిల్లా
జయసూర్య – మియాపూర్, హైదరాబాద్
నవీన్ కుమార్ – హయత్‌నగర్, హైదరాబాద్
సరస్వతీ, నిహారిక – బెంగళూరు
నీలకుర్తి రమేశ్, ఆయన భార్య అనూష , కుమార్తె మన్విత , కుమారుడు యశ్వంత్ – కొత్తపేట, నెల్లూరు జిల్లా
కాపరి అశోక్, కాపరి శ్రీహర్ష – నెల్లూరు
వీరితో పాటు చనిపోయిన మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది.

### కార్యాలయాలు మూసేసిన బస్ యాజమాన్యం

ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని తమ కార్యాలయాలన్నింటినీ మూసివేసింది. ఘటన జరిగినప్పటి నుంచి యాజమాన్యం అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. అంతేకాకుండా, ప్రమాదానికి గురైన బస్సుపై గతంలో తెలంగాణలో రెండుసార్లు రాష్ డ్రైవింగ్ చలాన్లు విధించినట్లు సమాచారం.

### హైదరాబాద్‌కు చెందిన వారే ఎక్కువ

ఘటన సమయంలో పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమ రెడ్డి అనే మహిళ బస్సులో మంటలు చెలరేగడాన్ని గమనించారు. ఆమె వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కర్నూల్? సర్వజన ఆసుపత్రికి తరలించారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే వ్యక్తి గాయాలైన వారిలో ఆరు మందిని తన కారులో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఇద్దరు డ్రైవర్లు అక్కడి నుంచి పరారయ్యారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్?కు చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**స్టేట్ బ్యూరో ప్రత్యేక ప్రతినిధి, 70360 00444**

## రన్నింగ్ బస్సులో మంటలు చెలరేగితే ఏం చేయాలి?



బస్సులో మంటలు చెలరేగడం అనేది క్షణాల్లో జరుగుతుంది. కానీ, కాస్త ప్రశాంతంగా ఉండాలి. త్వరగా రియాక్ట్ కావడం వల్ల ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. రన్నింగ్ బస్సులో మంటలు చెలరేగితే ఎలా తప్పించుకోవాలో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

**ప్రశాంతంగా ఉండండి :** ముందుగా భయపడకుండా ఉండాలి. భయాందోళన అనేది ఎలా బయటపడాలో ఆలోచించే శక్తిని లేకుండా చేస్తుంది.

**డ్రైవర్‌ను హెచ్చరించండి :** ఒకవేళ బస్సులో పొగ, మంటలు చూసినా, కాలుతున్నట్లు వాసన వచ్చినా, వెంటనే డ్రైవర్ ను అలర్ట్ చేయాలి.

**ఎగ్జిట్ వైపు వెళ్లాలి:** ఒకవేళ బస్సులో మంటలు వస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఎమర్జెన్సీ ఎగ్జిట్ వైపు వెళ్లాలి. ఇతరులను నెట్టకుండా, పరిగెత్తకుండా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. ఒకవేళ మెయిన్ డోర్ క్లోజ్ అయితే, మరో ఎగ్జిట్ ను కనుగొనాలి.

**ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను ఉపయోగించండి:** రెడ్ కలర్ హ్యాండిల్స్ తో కూడిన ఎమర్జెన్సీ ఎగ్జిట్ ను ఓపెన్ చేయాలి. అక్కడ ఉన్న సూచనలు పాటించి తెరవాలి. మీరు ఒక్కరే తెరవకపోతే, ఇతరుల సాయం తీసుకోవాలి.

**పొగనుంచి తప్పించుకోండి :** పొగ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయండి. వంగి లేదంటే పాకుతూ వెళ్లండి. పొగ పీల్చకుండా ఉండేందుకు మీ ముక్కు, నోటికి గుడ్డను అడ్డంగా పెట్టుకోవాలి.

**వస్తువుల కోసం వెతకకండి:** బ్యాగులు, వ్యక్తిగత వస్తువులను కోసం ప్రయత్నించకూడదు. ప్రాణాలు ముఖ్యంఅని గుర్తుంచుకోవాలి. మీరు సుక్షితంగాఉంటే పిల్లలు, వృద్ధులు, మహిళలకు సాయం చేయండి.

**బస్సుకు దూరంగా ఉండండి :** బస్సులో మంటలు చెలరేగిన తర్వాత పేలుళ్లు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే, బస్సుకు దూరంగా ఉండాలి.

**ఎమర్జెన్సీ సిబ్బందికి కాల్ చేయండి :** మీరు సురక్షితంగా బటయపడితే వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాలి. ప్రమాద స్థలం గురించి చెప్పాలి. ఈ సూచనలు పాటించడం వల్ల బస్సులో మంటలు చెలరేగినప్పుడు సురక్షితంగా బయటపడే అవకాశం ఉంటుంది..

## ఒకే కుటుంబంలో నలుగురు మృతి



ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపల్లికి చెందిన గోళ్ల రమేశ్ (35), ఆయన భార్య అనూష (32), కుమారుడు యశ్వంత్ (8), కూతురు మన్విత (6) మృతి చెందారు. బెంగళూరులో స్థిరపడిన ఈ కుటుంబం హైదరాబాద్ వెళ్లి తిరిగి బెంగళూరు వస్తుండగా ప్రమాదంలో మరణించారు. వీరి మరణం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## సరిగ్గా 12 సంవత్సరాల క్రితం..

అక్టోబర్ 30, 2013లో బెంగళూరు నుంచి 51 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళ్తున్న జబ్బార్ ట్రావెల్స్కు చెందిన వోల్వో బస్సులో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. బస్సు ఓ కారును ఓవర్టేక్ చేస్తుండగా.. అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో డీజిల్ ట్యాంక్ లీక్ అయి పేలుడు సంభవించడంతో ఆ దుర్ఘటనలో మొత్తం 45 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. వారిలో అంతా సాఫ్ట్వేర్ ఇంజినీర్లే ఉన్నారు. ఈ ప్రమాదంలో కేవలం బస్సు డ్రైవరుతో పాటు క్లీనర్, ఐదుగురు ప్రయాణికులు మాత్రమే మృత్యుంజయులుగా బయటపడ్డారు.

**సీఐడీ ఎంక్వైరీ..** మహబూబ్నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన వోల్వో బస్సు దుర్ఘటనపై సీఐడీ పోలీసులు కేంద్రానికి 400 పేజీల నివేదికను సమర్పించారు. బస్సు ప్రమాదానికి గల పలు కారణాలను అందులో పొందుపరిచారు. ఛార్జ్‌షీటులో నాడు ఆర్ అండ్ బీ అధికారులు, జబ్బార్ ట్రావెల్స్, జేసీ ప్రభాకర్రెడ్డి సతీమణి పేర్లను కూడా చేర్చారు. వోల్వో బస్సుల తయారీలోనే లోపాలు ఉన్నాయని, ఆ నివేదికలో అధికారులు వెల్లడించారు. నిబంధనలను విరుద్ధంగా బస్సులో సీట్లను మార్చేశారని రిపోర్టులో తెలిపారు. టైర్లకు సమీపంలోనే ఇంధన ట్యాంకులు ఉండటం వల్లే బస్సుకు త్వరగా మంటలు వ్యాపించాయని నిర్ధారించారు. ఆ డీజిల్ ట్యాంక్ కూడా ఘోర ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ లోపం, సీట్లు పెంచడం, బస్సులో ఓవర్ లోడ్ లగేజీ, ప్రమాదకర వస్తువులు ప్రమాదానికి కారణమని సీఐడీ అధికారుల విచారణలో వెల్లడైంద



# ప్రతీకారావల్ మెరుపు ప్రదర్శన!



అందరూ ఎక్కువగా గురించే మాట్లాడతారు. ఎందుకంటే భారత మహిళా క్రికెట్లో ఆమె ఓ స్టార్. దూకుడుగా ఆడటంతోపాటు ఎన్నో కీలక మ్యాచులు గెలిపించింది. కానీ, ఈ ప్రపంచకప్లో ఆమెతోపాటు మరొకరి గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిందే. ఆమే ఓపెనర్ ప్రతీకా రావల్ (%లాతీఖ్అఝ =ఖుఝశ్రీ%). ఒక్కసారి మినహా ప్రతి మ్యాచ్లోనూ 30ం స్కోరు చేయడం విశేషం. ఒకవైపు స్మృతి మంధాన ఆరంభంలో కుదురుకోవడానికి ఇబ్బందిపడేది. ఆ సమయంలోనూ ప్రతీకా ఎదురుదాడికి దిగి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచేది. అందువల్లే స్మృతి తొలి మూడు మ్యాచుల్లో తన స్థాయి ఆటను ప్రదర్శించలేకపోయినా.. ప్రతీకా తోడ్పాటుతో ఒత్తిడి నుంచి బయటపడింది. బంతిని బౌండరీ వైపు అలవోకగా పంపించడం ప్రతీకా స్పెషల్. అందులోను మరీ గట్టిగా కొట్టినట్టూ ఉండదు. సరైన టైమింగ్తో స్టాండ్స్లోకి పంపిస్తుంది. ఇలాంటి మెగా టోర్నీల్లో మంచి ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో అనుభవం ఉండాలి. కానీ, 25 ఏళ్ల ప్రతీకా అరంగేట్రం చేసి సంవత్సరం కూడా కాలేదు. అయినా సరే ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆడేందుకు కారణం 'సైకాలజీ' చదవడమేనని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. 75 శాతం మార్కులు సాధించిన ఆమె.. ప్రత్యర్థి ప్లేయర్ మైండ్సెట్ ఎలా ఉంటుందో ముందే ఊహించేస్తుంది. అందుకు తగినట్టుగా తన ఆటతీరులో మార్పు చేసుకుంటుంది.

ప్రతీకా రావల్ తండ్రి ప్రదీప్ కూడా క్రికెటరే. జాతీయ జట్టుకు ఆడలేకపోయినప్పటికీ తన కుమార్తెను మాత్రం అంతర్జాతీయ మ్యాచుల్లో ఆడేలా తీర్చిదిద్దాడు. క్రికెట్ మ్యాచ్లకు అంపైరింగ్ కూడా చేసే ప్రదీప్.. తన కుమార్తెకు దగ్గరుండి కోచింగ్ ఇచ్చాడు. యూనివర్సిటీ స్థాయిలో మీడియం పేసర్ కమ్ హార్డ్ హిట్టర్ అయిన ప్రదీప్ తన కుమార్తెను కూడా అలాగే తీర్చిదిద్దారు. అయితే, ప్రతీకా కెరీర్ ఆరంభం గొప్పగా ఏమీలేదు. గతేడాది డిసెంబర్లో అరంగేట్రం చేసిన ఆమె.. మొదట్లో అనుకున్నంత మేర రాణించలేకపోయింది. కానీ, ఆమె మెరుగుపర్చుకున్న తీరు అద్భుతం. ఇప్పుడు భారత మహిళా క్రికెట్ జట్టులో నాణ్యమైన ఓపెనర్గా ఎదిగింది. స్వతహాగా సైకాలజిస్ట్ కావడంతో.. క్లిష్ట పరిస్థితుల నుంచి ఎలా బయటకు రావాలనే దానిపై తీవ్రంగానే కసరత్తు చేసింది. ప్రత్యర్థుల ఆలోచనలే కాకుండా.. ఆటను అర్థం చేసుకోవడం మొదలుపెట్టింది. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో బ్యాటింగ్తోనే కాకుండా.. బౌలింగ్లోనూ తన సత్తా ఏంటో చూపించింది. రానున్న రోజుల్లో తప్పకుండా 'ఆల్రౌండర్' పాత్ర పోషించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. నవీ ముంబయి మైదానంలో తన కుమార్తె పేరును అభిమానులు హోరెత్తించడంతో తండ్రి ప్రదీప్ ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. తనకు గూస్బంప్స్ వచ్చాయంటూ ఆనందం వ్యక్తంచేశారు. మూడేళ్ల వయసులో తన కుమార్తెకు బ్యాట్ను అందించిన ప్రదీప్.. తొమ్మిదేళ్లకే అకాడమీకి పంపించారు. ఆ వయసులోనే యూనివర్సిటీ స్థాయి మ్యాచ్లో ప్రతీకా హాఫ్ సెంచరీ కొట్టింది. అప్పుడు అక్కడి రంజీ స్థాయి ప్లేయర్లు తన కుమార్తె గురించి గొప్పగా చెప్పడం సంతోషం కలిగించిందని ప్రదీప్ తెలిపారు. తప్పకుండా ఈ స్థాయికి చేరుకుంటుందని అప్పుడే భావించినట్లు తాజాగా వెల్లడించారు. చివరిగా: తొలిసారి వరల్డ్ కప్ 'ట్రోఫీ'ని అందుకోవాలని భారత అభిమానులు కోరుతున్నారు. ఈ టోర్నీలో స్మృతి మంధానతో కలిసి ప్రతీకా రావల్ ఓపెనింగ్ బాగుంది. ఇక కివీస్తో మ్యాచ్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు స్మృతికి దక్కినా.. ప్రతీకా ఆట కూడా గుర్తుండిపోయింది. మున్ముందు ఇదే తీరుతో ఆడితే టీమ్ఇండియా కల నెరవేరడం పెద్ద కష్టమేం కాదు.

# అశ్విన్ విశ్లేషణ

# కోహ్లీ ఔట్ రోహిత్ స్టైల్ లోనే!



ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డకౌట్ కావడంపై సీనియర్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర విశ్లేషణ చేశారు. కోహ్లీ ఔటైన విధానం... రోహిత్ శర్మ తరచూ ఔటయ్యే తీరును పోలి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తన యూట్యూబ్ ఛానల్లో మాట్లాడుతూ అశ్విన్ ఈ విషయంపై స్పందించారు. ఆస్ట్రేలియా పేసర్ జేవియర్ బార్ట్లెట్ తెలివిగా కోహ్లీని బోల్తా కొట్టించాడని అశ్విన్ వివరించారు. "జేవియర్ బార్ట్లెట్ వరుసగా రెండు బంతులను ఔట్ స్వింగ్ చేసి, ఆ తర్వాత అనూహ్యంగా బంతిని లోపలికి తిప్పాడు. దీంతో కోహ్లీ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. నిజానికి ఇది రోహిత్ శర్మ సాధారణంగా ఔటయ్యే విధానం. దక్షిణాఫ్రికాలో రబాడా బౌలింగ్లో గానీ, ఆస్ట్రేలియాలో పాట్ కమిన్స్ బౌలింగ్లో గానీ రోహిత్ ఇలాగే ఔటవ్వడం మనం చూస్తుంటాం. లోపలికి వచ్చిన బంతి లైన్ను కోహ్లీ పూర్తిగా మిస్ అయ్యాడు" అని అశ్విన్ పేర్కొన్నారు. కోహ్లీ ఫుట్వర్క్ను గమనిస్తే, అతను ఇంకా పూర్తి లయను అందుకోలేదని స్పష్టమవుతోందని అశ్విన్ అభిప్రాయపడ్డారు. "విరాట్ తన పాదాన్ని బంతి లైన్లోనే పెట్టాడు. దీన్నిబట్టి చూస్తే, తన రిథమ్ తిరిగి పొందడానికి అతనికి క్రీజులో మరికొంత సమయం అవసరమని అనిపిస్తోంది" అని విశ్లేషించారు. అయితే, కోహ్లీ త్వరలోనే పుంజుకుంటాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "రోహిత్కు కొంత అదృష్టం కలిసొచ్చింది, దాన్ని సద్వినియోగం చేసుకుని పరుగులు చేశాడు. సిడ్నీలో జరిగే ఆఖరి వన్డేలో కోహ్లీ పరుగులు చేయకూడదనే కారణమే లేదు. గత రెండు మ్యాచ్లలో తాను ఎలా ఔటయ్యాననే దానిపై అతను తీవ్రంగా ఆలోచిస్తాడు. కచ్చితంగా పుంజుకుంటాడని ఆశిస్తున్నాను" అని అశ్విన్ అన్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, అడిలైడ్లో జరిగిన ఈ పోరులో ఆస్ట్రేలియా విజయం సాధించి, మూడు వన్డేల సిరీస్ను 2–0 తేడాతో కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ రాణించడంతో 264 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 4 వికెట్లతో చెలరేగాడు. అనంతరం, మాట్ షార్ట్ (74), కూపర్ కనోలీ (61బి) రాణించడంతో ఆస్ట్రేలియా సునాయాసంగా గెలిచింది. ఇరు జట్ల మధ్య చివరి వన్డే శనివారం సిడ్నీలో జరగనుంది.

# కుల్దీప్‌ను బెంచ్ చేయడం తప్పు అశ్విన్

ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిపై భారత స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ (%ఃజఙఝజుఅంఠల ాంఠ్షృఙజఅ%) స్పందించారు. అడిలైడ్ మ్యాచ్లో భారత జట్టు యాజమాన్యం అనుసరించిన వ్యూహాన్ని తప్పుబట్టిన అతడు.. తెలివి తక్కువ నిర్ణయం కారణంగా సిరీస్ కోల్పోయామంటూ ఘాటు విమర్శలు చేశాడు. కాగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు ఆస్ట్రేలియా వెళ్లింది టీమిండియా. తొలుత వన్డే సిరీస్ మొదలుకాగా పెర్త్లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన గిల్ సేన.. గురువారం నాటి రెండో వన్డేలో రెండు వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. తద్వారా 0–2తో సిరీస్ను ఆసీస్కు కోల్పోయింది.

**బెంచ్కే పరిమితం :** అయితే, ఈ రెండు వన్డేల్లోనూ చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (%ఖఱల్జీపవఝా ఞఖఱ%)ను బెంచ్కే పరిమితం చేసింది టీమిండియా మేనేజ్మెంట్. వికెట్ల తీయగల సత్తా ఉన్నా అతడిని తుదిజట్టుకు ఎంపిక చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

**జంపా అదుర్స్ :** ముఖ్యంగా రెండో వన్డేలో ఆసీస్ స్పిన్నర్ ఆడం జంపా (%ూఫఖు్ప్ఎఝజు%) నాలుగు వికెట్లతో రాణించిన.. భారత బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడం.. కుల్దీప్ లేనిలోటును మరింత ఎత్తి చూపింది. అతిథ్య జట్టు తమ స్పిన్నర్ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే.. టీమిండియా మాత్రం వ్యూహాత్మక తప్పిదం చేసిందనే విమర్శలు వచ్చాయి.

**వికెట్లు తీసే బౌలర్లు కావా? :** ఈ నేపథ్యంలో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "అడిలైడ్ వన్డేలో టీమిండియా బౌలింగ్ ఎటాక్ అత్యంత సాధారణంగా అనిపించింది. అసలు వికెట్ తీయగలవని ఎవరూ ప్రయత్నించినట్లుగా అనిపించలేదు. పరుగులు చేయడం కంటే కూడా వికెట్లు పడగొట్టగలిగే బౌలర్లను ఎంపిక చేసుకోవాలి. మంచి కెప్టెన్లు, నాయకులు ఎలా ఆలోచిస్తారంటేఆడం జంపా నాలుగు వికెట్లు ఎలా తీశాడో చూశారా?.. అతడు బంతిని తిప్పేశాడు. ప్రతిసారీ మన ఫ్రెండ్రాగ్‌మ్ దృష్టికోణం గురించే ఆలోచించవద్దు. మంచి కెప్టెన్లు, నాయకులు.. ఎల్లప్పుడూ ప్రత్యర్థి జట్టు ఎలాంటి ప్రణాళికలు రచిస్తుందో ముందే ఊహిస్తారు.. అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకుంటారు. ఈ మ్యాచ్లో ఆడిన కూపర్ కన్నోలీ ఇది వరకు అసలు కుల్దీప్ యాదవ్ ఎదుర్కొన్నాడా? లేదు కదా!.. మరి మాథ్యూ షార్ట్.. అలెక్స్ క్యారీ కుల్దీప్ యాదవ్ బౌలింగ్లో ఇబ్బందిపడ్డారు. మిచెల్ ఓవెన్ కూడా ఇంత వరకు కుల్దీప్ను ఎదుర్కోలేదు. తెలివి తక్కువ నిర్ణయంఆస్ట్రేలియా ప్రస్తుత బ్యాటింగ్ లైనప్ చాలా మందికి కుల్దీప్ బౌలింగ్లో ఆడిన అనుభవమే లేదు. కాబట్టి అతడిని ఆడిస్తే.. ప్రత్యర్థి జట్టులోని ప్రతి బ్యాటర్ ఇబ్బంది పడేవారు. కుల్దీప్ను బెంచ్కే పరిమితం చేయడం తెలివిగల నిర్ణయం అయితే కానేకాదు" అని అశ్విన్.. కెప్టెన్ శుబ్మన్ గిల్, హెడ్కోచ్ గౌతం గంభీర్లు విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాడు.



# ప్లే ఆఫ్స్‌లోకి పట్నా పైరేట్స్!



న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది. గురువారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్లో పట్నా 33–18 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్పై విజయం సాధించింది. దీంతో లీగ్ దశలో 18 మ్యాచ్లాడిన పట్నా పైరేట్స్ 8 విజయాలు, 10 పరాజయాలతో 16 పాయింట్లు ఖాతాలో వేసుకొని ప్లే ఆఫ్స్కు అర్హత సాధించింది. లీగ్ ఆరంభ దశలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన పైరేట్స్... వరుసగా ఐదో మ్యాచ్లో గెలిచి ముందంజ వేసింది. కీలకపోరులో పట్నా కెప్టెన్ అయాన్ 11 పాయింట్లతో సత్తా చాటాడు. మ్యాచ్ తొలి అర్ధభాగంలో హోరాహోరీ పోరాటం సాగడంతో ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి. ద్వితీయార్ధంలో విజృంభించిన పట్నా సమష్టిగా సత్తాచాటి ముందంజ వేసింది. గురువారంతో ఈ సీజన్ లీగ్ మ్యాచ్లు ముగిశాయి. చివరి రోజే జరిగిన ఇతర మ్యాచ్లో యూపీ యోధాస్ 35%–%32తో యు ముంబాపై, బెంగళూరు బుల్స్ 54%–%26తో గుజరాత్ జెయింట్స్పై గెలుపొందాయి. యూపీ యోధాస్ తరఫున సురేందర్ గిల్, శివమ్ చౌదరి 7 పాయింట్లు సాధించగా... యు ముంబా తరఫున అజిత్ చవాన్ 11 పాయింట్లతో పోరాడాడు. గుజరాత్ జెయింట్స్ పోరులో బెంగళూరు బుల్స్ రెయిడర్లు ఆకాశ్ 11, అలీ రెజా 10 పాయింట్లతో సత్తా చాటారు. గుజరాత్ జెయింట్స్ తరఫున శ్రీధర్ 8 పాయింట్లతో పోరాడాడు. ఈ సీజన్లో మొత్తం 12 జట్లు పోటీపడగా... వాటిలో 8 జట్లు (పుణేరి పల్టన్, దబంగ్ ఢిల్లీ, బెంగళూరు బుల్స్, తెలుగు టైటాన్స్, హర్యానా స్టీలర్స్, యు ముంబా, పట్నా పైరేట్స్, జైపూర్ పింక్ పాంథర్స్) ప్లే ఆఫ్స్కు చేరాయి. లీగ్లో నేడు విశ్రాంతి దినం కాగా... శనివారం నుంచి ప్లే ఆఫ్స్ ప్రారంభమవుతాయి.

# మెస్సీ 2028 వరకు ఇంటర్ మయామిలో!



లియోనెల్ మెస్సీ చివరకు ఇంటర్ మయామితో కొత్త ఒప్పందానికి అంగీకరించాడు, ఈ ఒప్పందం పూర్తి కావడానికి చాలా నెలలు పట్టింది మరియు క్రీడ యొక్క అతిపెద్ద ఐకాన్ మేజర్ లీగ్ సాకర్ క్లబ్లో వచ్చే ఏడాది కొత్త స్టేడియంలోకి మారడానికి ప్రణాళిక వేసిందని నిర్ధారిస్తుంది. నాష్విల్లేతో ఇంటర్ మయామి ప్లేఆఫ్ ఓపెనర్కు ఒక రోజు ముందు గురువారం ఈ ఒప్పందం ప్రకటించబడింది. ఈస్టర్న్ కాన్ఫరెన్స్లో 3వ స్థానంలో ఉన్న మెస్సీ జట్టు శుక్రవారం రాత్రి ఆ బెస్ట్–ఆఫ్–త్రీ సిరీస్లోని గేమ్ 1కి ఆతిథ్యం ఇవ్వనుంది. నిర్మాణంలో ఉన్న కొత్త స్టేడియం లోపల మెస్సీ ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు సోషల్ మీడియా పోస్ట్లో జట్టు ఈ చర్యను ప్రకటించింది. "అతను ఇక్కడే," అని జట్టు పోస్ట్లో పేర్కొంది. "ఇక్కడే ఉండి, ఈ ప్రాజెక్ట్ను కొనసాగించడం నాకు నిజంగా సంతోషంగా ఉంది, ఇది ఒక కలగా ఉండటమే కాకుండా, అందమైన వాస్తవంగా మారింది – మయామి ఫ్రీడమ్ పార్క్లోని ఈ స్టేడియంలో ఆడటం" అని క్లబ్ పంపిణీ చేసిన వ్యాఖ్యలలో మెస్సీ అన్నాడు. "నేను మయామికి వచ్చినప్పటి నుండి, నేను చాలా సంతోషంగా ఉన్నాను, కాబట్టి ఇక్కడ కొనసాగడం నాకు నిజంగా సంతోషంగా ఉంది." ఇంటర్ మయామి 2028 వరకు మూడు సంవత్సరాల ఒప్పందం అని తెలిపింది. మెస్సీ మరో రెండు లేదా మూడు సీజన్లు ఆడాలనే భావన ఖచ్చితంగా మయామి అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జట్టు నిర్మిస్తున్న స్టేడియంలో టిక్కెట్ల అమ్మకాలకు ఊతం ఇస్తుంది. మెస్సీ ఫ్రాంచైజీలో భాగంగా ఉంటారని ఊహిస్తే, జట్టు ఒక సంవత్సరానికి పైగా టికెట్ ప్యాకేజీలను విక్రయిస్తోంది మరియు కొత్త పార్క్లో సీట్లపై డిపాజిట్లు తీసుకుంటోంది. మయామిలో ఉండాలనే అతని నిర్ణయం క్లబ్ మరియు %మీగా% రెండింటికీ పెద్దది. గత సీజన్లో మెస్సీ లీగ్ యొక్క %వీఎ% మరియు ఈ సంవత్సరం మళ్ళీ అవార్డును గెలుచుకోవడానికి అతను అద్భుతమైన ఎంపిక, ఇది లీగ్ చరిత్రలో రెండవ రెండుసార్లు విజేతగా మరియు వరుస సంవత్సరాల్లో దానిని గెలుచుకున్న మొదటి వ్యక్తిగా మారింది. 1997 మరియు 2003లో ప్రెస్ %వీఎ% అవార్డును గెలుచుకున్నారు. "అతన్ని ఉస్సాడించడానికి, అతను చేస్తున్న పనులను ఆస్వాదించడాన్ని చూడటానికి, అతను చాలా, చాలా పోటీతత్వం కలిగి ఉంటాడు మరియు అతను దానిని జట్టుకు అనువదించడానికి ప్రయత్నిస్తాడు" అని ఇంటర్ మయామి కోచ్ జేవియర్ మస్చెరానో గురువారం అన్నారు. "అతనికి సహాయం చేయడానికి ఉత్తమ మార్గం సరైన పనులు చేయడానికి ప్రయత్నించడం ... అతను మైదానంలో సౌకర్యంగా ఉండాలి. విషయాలు సరైన మార్గంలో పనిచేస్తున్నప్పుడు అతను సౌకర్యంగా ఉంటాడు."అతనితో, మనం పనులు సరైన మార్గంలో చేసినప్పుడు, మనకు విజయం సాధించడానికి చాలా అవకాశాలు ఉంటాయి."ఈ సీజన్లో మెస్సీ 29 గోల్స్ సాధించి %మీగా% గోల్డెన్ బూట్ను గెలుచుకున్నాడు, ఇది %కాగాజేఆ%కి చెందిన డెనిస్ బౌంగా మరియు నాష్విల్లేకు చెందిన సామ్ సర్రిడ్జ్ కంటే ఐదు ఎక్కువ. అతను 19 అసిస్ట్లు కూడా చేశాడు మరియు అతని మొత్తం 48 గోల్స్ సహకారాలు 2019లో కార్లోస్ వెలా నెలకొల్పిన %మీగా% రికార్డు 49ని సమం చేయడంలో ఒక అడుగు దూరంలో ఉన్నాయి. ఈ సీజన్లో, మెస్సీ వరుసగా ఐదు ఆటలలో బహుళ గోల్స్ సాధించాడు – అటువంటి ఘనత సాధించిన మొదటి %మీగా% ఆటగాడిగా నిలిచాడు – మరియు 10 మల్టీగోల్ ఆటలు సాధించాడు, ఇది మరొక లీగ్ రికార్డు. మనుషులే మార్పు అటువంటి ఎనిమిది ఆటలు."ఒక ఐకానిక్ క్లబ్ను నిర్మించడానికి మేము పెద్దగా కలలు కంటామని మేము మా అభిమానులకు హామీ ఇచ్చాము. "కలలపై నిర్మించిన మయామిని సృష్టించడానికి మా ముందు వచ్చిన వారందరి అభిరుచి, కృషి మరియు అంకితభావాన్ని సూచించే క్లబ్ ఇది" అని ఇంటర్ మయామి మేనేజింగ్ యజమాని జార్జ్ మాస్ అన్నారు. "2028 వరకు లియో సంతకం చేయడం మా అద్భుతమైన నగరానికి ఒక గౌరవం."మెస్సీకి 38 సంవత్సరాలు, ఇది ప్రొఫెషనల్ ఆటగాడిగా ఈ ఒప్పందాన్ని అతని చివరి ఒప్పందంగా చేస్తుంది. అతను తన జీవితంలో సగానికి పైగా ప్రొఫెషనల్ స్థాయిలో ఆడుతూ గడిపాడు, 2004లో 17 ఏళ్ల వయసులో బార్సిలోనాతో అరంగేట్రం చేశాడు. ఎనిమిది సార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత మరియు సాధారణంగా క్రీడలో అతిపెద్ద స్టార్గా పరిగణించబడే మెస్సీ ఎంతకాలం ఆడాలని యోచిస్తున్నాడో స్పష్టంగా లేదు. అతను 2022లో అర్జెంటీనాను ప్రపంచ కప్ టైటిల్కు నడిపించాడు మరియు వచ్చే జూన్ మరియు జూలైలలో %ఖూ%, మెక్సికో మరియు కెనడాలో జరిగే టోర్నమెంట్ సమయంలో అతని దేశం ఆ ట్రోఫీని కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది. అతని ఇంటర్ మయామి జట్టు 2026లో ఖచ్చితంగా భిన్నంగా కనిపిస్తుంది. 2 1/2 సంవత్సరాల ఒప్పందంపై 2023 జూలైలో క్లబ్లో చేరడానికి మెస్సీ అంగీకరించాడు, మరియు చివరికి జోర్డి ఆల్బా, సెర్గియో బుస్కెట్స్ మరియు లూయిస్ సువారెజ్ అతనితో చేరినప్పుడు ఇది చాలా కాలంగా బార్సిలోనా సహచరుల పునఃకలయికగా మారింది. బుస్కెట్స్ మరియు ఆల్బా ఇద్దరూ ఈ సీజన్ తర్వాత పదవీ విరమణ చేస్తున్నారు. ఆల్బా మూడు సంవత్సరాలు ఒప్పందంలో అంగీకరించిన కొన్ని నెలల తర్వాత వైదొలగాలని నిర్ణయం తీసుకుంది. సువారెజ్ భవిష్యత్తు అస్పష్టంగా ఉంది మరియు పదవీ విరమణ కూడా అతనికి ఒక ఎంపిక కావచ్చని సూచిస్తారు. కానీ మెస్సీ ఏమైనప్పటికీ 2026 వరకు ఆడతాడు. అతను మరియు జట్టు గత నెలలో ఈ ద్రా అయిన కాంట్రాక్ట్ చర్చల ముగింపు రేఖ వైపు దగ్గరగా ఉన్నారు మరియు మెస్సీని చివరకు ఒప్పందంపై సంతకం చేయడానికి ఇంకా చాలా వారాలు ఎందుకు పట్టిందో స్పష్టంగా తెలియదు. ఆ సమయంలో ఇంటర్ మయామితో అతని మొదటి ఒప్పందం అతను మైదానంలో సౌకర్యంగా ఉండాలి. విషయాలు సరైన మార్గంలో పనిచేస్తున్నప్పుడు అతను సౌకర్యంగా ఉంటాడు."అతనితో, మనం పనులు సరైన మార్గంలో చేసినప్పుడు, మనకు విజయం సాధించడానికి చాలా అవకాశాలు ఉంటాయి."ఈ సీజన్లో మెస్సీ 29 గోల్స్ సాధించి %మీగా% గోల్డెన్ బూట్ను గెలుచుకున్నాడు, ఇది %కాగాజేఆ%కి చెందిన డెనిస్ బౌంగా మరియు నాష్విల్లేకు చెందిన సామ్ సర్రిడ్జ్ కంటే ఐదు ఎక్కువ. అతను 19 అసిస్ట్లు కూడా చేశాడు మరియు అతని మొత్తం 48 గోల్స్ సహకారాలు%వీ%150 మిలియన్ల అని అంచనా. అతను మయామి తరఫున కొత్తసీజన్లకే ఇంటర్ మయామి తన మొదటి ట్రోఫీని – 2023 లీగ్స్ కప్ను – గెలుచుకోవడంతో అది వెంటనే ఫలితాన్ని ఇచ్చింది



ప్రారంభించింది. గత సీజన్లో, అతను మొదటిసారి అవార్డును గెలుచుకున్నప్పుడు, గాయాలు లేదా అర్జెంటీనా జాతీయ జట్టు డ్యూటీ కారణంగా 22 ఆటలకు దూరమయ్యాడు. ఆ గైర్హాజరీలతో కూడా, ఇంటర్ మయామి యొక్క అత్యుత్తమ రెగ్యులర్–సీజన్ రికార్డును కలిగి ఉంటుందని ద్వారా దాని మొదటి సపోర్టర్స్ షీల్డ్ను గెలుచుకుంది – ఆపై ప్లేఆఫ్ మొదటి రౌండ్లోనే పరాజయం పాలైంది. మెస్సీ జాబితాలో ఉండటంతో క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణలో భారీ పెరుగుదలను చూసింది. అతను లీగ్లో చేరినప్పటి నుండి అతని పింక్ నంబర్ 10 జెర్సీ యొక్క అత్యధిక అమ్మకాల జాబితాలో ఉంది మరియు అతను తన భార్య ఆంటోనెలా రోకుజోతో "ఇంటర్ మయామికి మరియు ఈ నగరానికి ఉత్తమ ఆటగాళ్లను తీసుకురావడమే మా దృష్టి. మరియు మేము అదే చేసాము" అని ఇంటర్ మయామి సహ–యజమాని మరియు సాకర్ ఐకాన్ డేవిడ్ బెక్హాం అన్నారు. "మేము ఇప్పటివరకు ఆట ఆడిన అత్యుత్తమ ఆటగాడిని మా నగరానికి తీసుకువచ్చాము. అది మయామి పట్ల మా నిబద్ధతను చూపిస్తుంది, కానీ ఇది నగరం పట్ల, క్లబ్ పట్ల మరియు ఆట పట్ల లియో యొక్క నిబద్ధతను కూడా చూపిస్తుంది. అతను ఇప్పటికీ ఎప్పటిలాగే నిబద్ధతతో ఉన్నాడు మరియు అతను ఇప్పటికీ గెలవాలని కోరుకుంటున్నాడు."

# రజతంతో శివానికి బీఎస్ఎఫ్ పదోన్నతి!



న్యూఢిల్లీ: సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో కానిస్టేబుల్ అయిన ఐదు నెలల కాలానికే మహిళా వుషు ప్లేయర్ శివాని హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందింది. బీఎస్ఎఫ్లోని బలగాల్లో ఉన్న అవార్డుల ప్రమోషన్ అంత సులువు కాదు. కనీసం 15 ఏళ్ల నుంచి 18 ఏళ్ల సర్వీస్ కాలం పూర్తవ్వాలి. కాని 21 ఏళ్ల శివాని ప్రపంచ వుషు చాంపియన్షిప్ సాండా ఈవెంట్ 75 కేజీల విభాగంలో భారత్కు రజత పతకం తెచ్చిపెట్టడంతో అరుదైన ప్రమోషన్కు అర్హత సాధించింది. ఈ ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో బ్రెజిల్లో జరిగిన వుషు (స్టైనా మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో శివాని దన్నద్యా నిలవడంతో బీఎస్ఎఫ్కి పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ అయ్యింది. గురువారం బీఎస్ఎఫ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ (డీజీ) దల్జీత్ సింగ్ చౌదరి ప్రమోషన్కు సంబంధించిన బ్యాడ్జ్ను శివానికి అలంకరించారు. హెడ్ కానిస్టేబుల్గా ప్రమోషన్ అందుకోవడం ఇలా కష్టమైనప్పటికీ నిబంధనల సడలింపు, ప్రత్యేక అనుమతి తప్పనిసరి. దీనికోసం బీఎస్ఎఫ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ (డీఓపీటీ) వద్ద శాఖపరమైన అనుమతి తీసుకున్నట్లు బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. ఈ జూలైలో అసూజ్ అనే కానిస్టేబుల్కు ఇలాంటి పదోన్నతి కల్పించారు. అతను ఏప్రిల్లో చైనాలో జరిగిన ప్రపంచకప్ సాండా ఈవెంట్ 52 కేజీల విభాగంలో రజత పతకం సాధించాడు. 2.7 లక్షల మందితో కూడిన బీఎస్ఎఫ్ బలగాలు క్లిష్టమైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం పహారా కాస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు, క్లిష్టమైన లేదంటే ప్రత్యేక పరిస్థితుల్లో కూడా అంతర్గత భద్రతా ఏర్పాట్లలోనూ బీఎస్ఎఫ్ సిబ్బంది తలమునకలై శ్రమిస్తుంటుంది.

suryachitramagazine@gmail.com

హైదరాబాద్
శనివారం
25 అక్టోబర్ 2025



సూర్య సినిమా

# 'స్పిరిట్' వన్ బ్యాడ్ హ్యాబిట్ సౌండ్-స్టోరీ



వరుస పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్‌లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న రెబెల్ స్టార్ ప్రభాస్, ఇప్పుడు తన బిగ్గెస్ట్ వెంచర్ 'స్పిరిట్' కోసం సిద్ధమవుతున్నారు. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డివంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న సందీప్ రెడ్డి వంగా ఈసారి ప్రభాస్‌తో చేతులు కలిపి పాన్-వరల్డ్ లెవల్‌లో యాక్షన్ స్పెక్టకిల్‌ని రూపొందిస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా టీం ఒక యూనిక్ ఆడియో టీజర్ SOUND-STORYని విడుదల చేసింది. ఇందులో విజువల్స్ లేవు, కానీ ప్రభాస్, ప్రకాశ్ రాజ్ మధ్య జరిగే ఇంటెన్స్ డైలాగ్స్ కట్టిపడేశాయి. కథ ప్రకారం, ప్రభాస్ ఒక అకాడమీ టాపర్ ఐపీఎస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. కానీ ఓ కారణం చేత రిమాండ్‌లో జైలుకి వెళ్తాడు. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్ రాజ్ అతనికి సరైన పాఠం నేర్పించాలని నిర్ణయిస్తాడు. ఆ సందర్భంలో అతనికి జైలుజెర్సీ ధరించమని ఆదేశిస్తే, ప్రభాస్ కూల్‌గా "చిన్నప్పటి నుండి నాకు ఒక బ్యాడ్ హాబిట్ ఉంది' అని చెప్పడం అదిరిపోయింది. ఈ ఒక్క లైన్‌తోనే ప్రభాస్ పాత్ర ఎంత ఇన్‌టెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతుంది. అలాగే ప్రకాశ్ రాజ్ పాత్ర కూడా బలంగా ఉండనుంది. విజువల్స్ లేకుండానే ఉత్కంఠను రేపిన ఈ SOUND-STORY టీజర్ అభిమానులకు యూనిక్ బర్త్‌డే గిఫ్ట్‌గా నిలిచింది. 'యానిల్' సినిమాలో తన అద్భుత నటనతో ఆకట్టుకున్న త్రుప్తి దిమ్రి ఈసారి ప్రభాస్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ నటుడు వివేక్ ఓబెరాయ్,లి అర్జున్ రెడ్డి'లో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటి కాంచన ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో విడుదల కానున్న 'స్పిరిట్' ట్రూ గ్లోబల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌గా రూపొందనుంది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ బ్యానర్స్‌పై ప్రణయ్ రెడ్డివంగా, భూషణ్ కుమార్, కృష్ణన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్ళనుంది.




గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలా బరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ద్వారా లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేసిన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పు డు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేయడానికి మేకర్స్ అఖండ 2: బ్లాస్టింగ్ రోర్ టైటిల్ తో మరో ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియోలో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ తో అదరగొట్టారు. బోయపాటి శ్రీను తన సిగ్నేచర్ స్టైల్‌లో బాలయ్యని లార్జర్ దెన్ లైఫ్ మూమెంట్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలయ్య గర్జన సింహంలా వినిపించగా, ఆయన డైలాగ్ డెలివరీ, యాక్షన్ బ్లాక్స్ అదిరిపోయాయి. చివర్లో ఆయన కాలు మోపగానే గుర్రాలు భయంతో దూకడం పక్కా మాస్ ఎలివేషన్. "సౌండ్ కంట్రోల్ లో పెట్టుకో. ఏ సౌండ్ కి నవ్వుతానో, ఏ సౌండ్ కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు' అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్ బంప్స్ తెప్పించింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్‌ల యాక్షన్ కొరియోగ్రఫీ అద్భుతంగా ఉండగా, ఎస్. థమన్ అందించిన బిజిఎమ్ పవర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో వున్నాయి. ఈ కొత్త టీజర్‌తో, అఖండ 2: తాండవం కోసం అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు.



## శ్రీలంకలో రామ్‌చరణ్ జాన్వి

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకు మార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మ కంగా సమర్పిస్తున్నాయి. తాజాగా రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, యూనిట్ సభ్యులు నెక్స్‌ట్ షెడ్యూల్ కోసం శ్రీలంకకు బయలుదేరారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో అందమైన ప్రదే శాల్లో రామ్ చరణ్ జాన్వీ కపూర్‌లపై ఒక అద్భుత మైన పాటను చిత్రీకరిం చనున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్. రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. బుచ్చి బాబు సానా అత్యంత ప్రెస్టీజియస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్‌ను పూర్తి గా కొత్త లుక్‌లో, ఇప్పటివరకూ ఎన్నడూ చూడని గెటప్‌లతో ప్రజెంట్ చేస్తున్నారు. రామ్ చరణ్ ఈ పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్స్ అవుతూ హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతున్నారు.



## 'పోయేకాలం నీకు' లిరికల్ సాంగ్

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న "స్కై" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'పోయేకాలం నీకు..' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు పృథ్వీ పెరిచెర్ల లిరిక్స్ రాయగా, యదు కృష్ణన్ వల్లవన్ పాడారు. శివప్రసాద్ క్యాచీ ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'పోయేకాలం నీకు..' పాట ఎలా ఉందో చూస్తే - 'పోయేకాలం నీకు ముందుందని చెబుతుంటే, సచ్చి పోతున్నారు వినవే వినను అంటుంటే, రాంగే రైటై పోదని చెబుతూ నేను ఉంటున్నా, రైటే రైటంటు వేగంగా నువ్వు పోతున్నావ్, నీకోసం పోరి వస్తుంటే పో పో పొమ్మని తరిమే శావ్, చాల్లే నీకు నా గొడవే, ఎందుకు లే నన్ను వదిలేసెయ్..' అంటూ సాగుతుందీ పాట. "స్కై" చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'తపనే తెలుపగ..' సాంగ్ ప్రేక్షకాదరణ పొంది మిలియన్ వ్యూస్ రీచ్ అయింది, ఇప్పుడు ఈ 'పోయేకాలం నీకు..' సాంగ్ కు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని మేకర్స్ బావిస్తున్నారు.

## మోగ్లీ 2025లో 'సయ్యారే'

బబుల్గమ్‌తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సయ్యారేను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ



ప్రారంభించారు. కాల భైరవ అందమైన ఆర్కెస్ట్రేషన్ తో అద్భుతమైన ట్యూన్ ను కంపోజ్ చేశారు. ఆస్కార్ విన్నర్ చంద్ర బోస్ హార్ట్ టచ్చింగ్ లిరిక్స్ అందించారు. ఈ పాట చెవిటి, మూగ అమ్మాయి, సౌండ్ నిరోధించే డివైజ్ ని ధరించి తన వినికిడి సామర్థ్యాన్ని త్యాగం చేయడానికి నిర్ణయించుకున్న అబ్బాయి చుట్టూ తిరుగుతుంది. ఎమోషనల్ అతను ఆమెకు ఒక లేఖ రాస్తాడు, ఆమెను ప్రేమిస్తానని ప్రామిస్ చేస్తాడు. ఐశ్వర్య దారురితో కలసి కాల భైరవ స్వయంగా ఈ పాటకు సోల్ ఫుల్ వోకల్స్ అందించాడు. రోషన్ కనకాల మెచ్యూర్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్‌తో అతని ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ఎట్రాక్టివ్‌గా వుంది. అద్భుతమైన కంపోజిషన్, అర్థవంతమైన సాహిత్యం, సోల్ ఫుల్ వోకల్స్ తో సయ్యారే సాంగ్ సినిమా మ్యూజిక్ జర్నీకి పర్ఫెక్ట్ బిగినింగ్. ఈ సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటించగా, హర్ష చెముడు కీలక పాత్ర పోషిస్తున్నారు.



## శ్రీ విష్ణుతో నయన్



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంట ర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు యదు నాథ్ మారుతీరావు దర్శకత్వంలో క్రేజీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తుండగా హేమ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎం సహ నిర్మాతలు. ఈ చిత్రం సక్సెస్ ఫుల్ హీరో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్‌గా నటించనున్నారని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆమెకు బర్త్ డే విషెష్ అందిస్తూ ఒక స్పెషల్ వీడియోని రివిల్ చేశారు. ఈ వీడియో చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంది. ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగనుంది. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో శ్రీ విష్ణు హిలేరియస్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. తన సిగ్నేచర్ చార్మ్‌తో అలరించనున్నారు. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు.

## సి.వి. కుమార్ దర్శకత్వంలో 'ఎక్స్ వై'



శ్రీ క్రిష్ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్లపై రతిక ప్రధాన పాత్రలో సి.వి. కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ఎక్స్ వై'. డిఫరెంట్ కంటెంట్‌తో రాబోతోన్న ఈ మూవీకి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్ చూస్తుంటే ఇదొక ప్రయోగాత్మక చిత్ర మని అర్థం అవుతోంది. కథ ఏంటి? బ్యాక్ డ్రాప్ ఏంటి? అన్న విషయాల్ని రివీల్ చేయకుండా అందరిలోనూ ఆసక్తిని పెంచేలా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సి.వి. కుమార్ ఎప్పుడూ కూడా పిజ్జా, సూదు కవ్వుమ్, అట్టకత్తి, శరభం, ఇరుది సుట్రు, మాయావన్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూనే ఉంటారు. దర్శక, నిర్మాతగా సి.వి. కుమార్ మరోసారి 'ఎక్స్ వై' అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతో న్నారు. తాజాగా రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌లో కనిపించిన టీ పోసే బౌల్, కెమెరా, మెదడు, డీఎన్ఏ, ఆ తరువాత రాక్షసుడిలా ఓ రూపాన్ని చూపించడం, ఆపై హీరోయిన్ లుక్ చూపించడం, అక్కడ చుట్టూ గర్భంలో ఉన్న శిశువుల్ని చూస్తుంటే ఇదొక డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్ మూవీ అని అర్థం అవుతోంది. తెలుగు, తమిళ్, మలయాళం ఇలా అన్ని భాషల్లో ఈ మూవీని రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ కృష్ణ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాకి హరిహరణ్ ఆనందరాజ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు.

## టి వి డైరెక్టర్ ప్రియాంకని కలిసిన టెలివిజన్ ప్రముఖులు

తెలుగు టెలివిజన్ పరిశ్రమ కార్మికులు ఎదుర్కుంటున్న ప్రదాన సమస్యలకు, పరి ష్కార దిశగా టి వి పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, కార్మికులు తెలంగాణా రాష్ట్ర చలన చిత్ర టి వి నాటక రంగ సమాచార్ భవన్‌లో సంస్థ మనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఐఎఎస్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశం లో సంస్థ ఎక్సి క్యూటివ్ డైర క్టర్ కిషోర్ బాబు కూడా పాల్గొన్నారు. తెలుగు టెలివిజన్ వర్కర్స్, టెక్నీషియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక



అధ్యక్షులు శ్రీ నాగబాల సురేష్ కుమార్ సారధ్యంలో జరి గిన సమావేశానికి టి. వి. నటి నటులు, అశోక్‌కు మార్, జి.యల్ శ్రీనివాస్, లహరి, మధు ప్రియ, మాణిక్, నటి సూర్య కళ, దర్శకులు- రచయిత సంఘం అధ్యక్షులు శ్రీ ప్రేంరాజ్, నరేంద్ర, తెలుగు తెలంగాణా సినీ టివి నటి నటుల సంఘం అధ్యక్షులు రాజ్ శేఖర్, గోపాల కృష్ణ, యం.ఎస్. ప్రసాద్, చిత్తరం జన్ దాస్, సినీ.టి.వి గేయ రచయిత వెనిగళ్ళ రాంబాబు, సత్యం యాబి మాస్టారు, అక్కినేని శ్రీధర్ లక్ష్మి, డాక్టర్ శ్రీరాందత్తి, శ్రీరామోజు లక్ష్మి నారా యణ, భాస్కర్ల వాసు, నరేందర్ రెడ్డి, ఆర్ డి ఎస్ ప్రకాష్ తది తర షుమారు 60 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భారత దేశంలో ప్రస్తుతం తెలుగు టి. వి. రంగ పరిశ్రమ ఎంతో ఉన్నత స్తాయిలో వుంది దూరదర్శన్‌లో అరగంట చిత్రలహరి కార్యక్రమంతో మొదలైన ప్రస్థానం నేడు 148 శాటిలైట్ చానల్స్, 82 యు ట్యూబ్ చానల్స్, 9 ఓటిటి ప్లాట్ ఫాంతో ప్రతి రోజు 180 షూటింగ్‌లతో షుమారు ప్రత్యక్షంగా 20 వేల మంది పరోక్షంగా ఒక లక్షా 26 వేల మందికి ఉపాది కల్పిస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.